అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సోమవారం 13-2-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 43 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

ప్రజా పంపిణీపైనా ప్రయివేటు కత్తి

- 'నిటి ఆయోగ్' సిఫారసులతో బడ్జెట్‌లో కోతలు : ద రిపోర్టర్స్ కలెక్టివ్




న్యూఢిల్లీ : ఎన్నో కోట్ల కుటుంబాలకు ఆధారమైన 'ప్రజా పంపిణీ వ్యవస్థ' (పీడీఎస్)ను మోడీ సర్కార్ భారంగా భావిస్తోంది. కొత్త బడ్జెట్‌లో ఆహార సబ్సిడీలపై భారీ ఎత్తున కోతలు పెట్టింది. వ్యయ నియంత్రణలు, ఉచిత ఆహార పథకం పరిధిని కుదించటమే లక్ష్యంగా కేంద్రం అడుగులు వేస్తోంది. పీడీఎస్‌ను ప్రయివేటుకు అప్పగించాలని, పథకం పరిధిని వీలైనంతగా కుదించాలని 'నీతి ఆయోగ్' ఇచ్చిన నివేదికను అమలుజేయడానికి కేంద్రం సిద్ధమైంది. 'నిటి ఆయోగ్' కేంద్రానికి సమర్పించిన నివేదిక పత్రాల్ని సేకరించిన 'ద రిపోర్టర్స్ కలెక్టివ్' సంచలన విషయాలు బయటపెట్టింది. ఆహార భద్రత ...5లో

మోడీ విఫల ప్రధాని

నేను చెప్పేది అబద్ధమైతే రాజీనామా చేస్తా

- దేశం ఏటు పోతున్నది..
- అప్పుల్లో ఘనుడు మోడీ
- అదాని వ్యవహారంపై నోరు మెదపరేం ?
- జనగణన ఎందుకు చేయడం లేదు : కేంద్రంపై సీఎం కేసీఆర్ ఆగ్రహం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

దేశానికి అసలు లక్ష్యం ఉన్నదా..? ఎటు పోతున్నది..సమాఖ్య స్ఫూర్తి అంటే ఇదేనా..? అందుకే బీఆర్ఎస్ పెట్టానని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై సభ్యుల చర్చల అనంతరం సీఎం సమాధానం చెబుతూ 'చాలా చిత్ర విచిత్రమైన పోకడలు, వింత వింత ధోరణులు చూస్తున్నాం. ఎందుకు జరుగుతున్నయ్ అని ఆలోచించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉంటోంది. దేశంలో చెలరేగుతున్న ధోరణులు, ప్రజల ఆకాంక్షలు, ఆశలపై, ఆక్రోశాలపై ప్రజాజీవితంలో ఉన్నవారు చర్చ జరపాలి. అలాంటి వాటికే దేవాలయంలాంటి ఈ శాసనసభ వేదిక అని భావిస్తున్నా. దురదృష్టవశాత్తు జబ్బలు చరుచుకుంటూ సబ్జెక్ట్ వదిలి మరోకటి మాట్లాడటం, రకరకాల పెడధోరణులు శాసనసభలో, పార్లమెంట్‌లో కనిపించడం బాధాకరం. 75 ఏండ్ల స్వాతంత్ర్య దేశంలో విచిత్రమైన ధోరణులు, పక్షపాత వైఖరులు ఎందుకు కనిపిస్తున్నాయో ఆలోచించాలి' అని పిలుపునిచ్చారు.

తెలంగాణకు అన్యాయమే.

ఎప్పటిలాగే బడ్జెట్‌లో కేంద్రం తెలంగాణకు అన్యాయం చేసింది. దేశంలో 157 మెడికల్ కాలేజీలు ఇస్తే.. తెలంగాణకు ఒక్కటీ రాదు. 157 నర్సింగ్ కాలేజీలు మంజూరు చేస్తే, ఇందులోనూ ఒక్కటీ రాష్ట్రానికి రాదు? ఇది దేనికి సంకేతం? తెలంగాణనే కాదు ఈ వివక్ష ఎవరిపట్ల జరిగినా సరికాదు. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగింది. రూ.495 కోట్లు తెలంగాణకు రావాల్సింది ఇప్పించాలని కేంద్రాన్ని ఏడేండ్లుగా అడుగుతున్నం.. అడిగి అడిగి అరిగిపోయిన రికార్డులా మారింది.

గిరిజన యూనివర్సిటీ కూడా రాలేదు. ఈ నిమిషానికి మా చేతుల్లో అధికారం ఉంది.. మేమే కర్తలం, ఏదైనా చేయగలుగుతాం అనే పద్ధతి ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. దీన్ని ఎవరూ మెచ్చుకోరు' అని అభిప్రాయపడ్డారు.

పౌరసత్వం వదులుకుంటున్నారు..?

కేంద్రం మాటలు మాత్రమే కోటలు దాటుతున్నయి.. కానీ దేశంలో సాగునీటికి దిక్కులేదు, కరెంటుకూ దిక్కులేదు. రాజధాని ఢిల్లీలో మంచినీళ్లకు దిక్కులేదు. బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు 20లక్షల మంది భారతీయులు ఇండియన్ సిటిజన్ షిప్‌ను వదులుకున్నారు. ఎందుకు వెళ్తున్నరు దేశం నుంచి ? ఉన్న ఊరు.. కన్న వారిని ...2లో


నిజ వేతనాలు పతనం

గ్రామీణ కార్మికులు ఉక్కిరిబిక్కిరి

- దేశవ్యాప్తంగా రెండేండ్లుగా ఇదే పరిస్థితి
- పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం
- సమగ్రచట్టానికి వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్



భారత్‌లోని గ్రామీణ కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వ్యవసాయంలో ఆదాయం రాక.. భూములు లేక.. వారు వ్యవసాయ, వ్యవసాయేతర కూలీలుగా మారుతున్నారు. అయితే దేశంలో పెరుగుతున్న ధరలు గ్రామీణ కార్మికులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రోజువారీ వచ్చే కూలీ తక్కువే అయినా.. అందులో ఖర్చులు పోనూ మిగిలే నిజ వేతనం చాలా స్వల్పంగా ఉంటున్నది. 2022-23 ఆర్థిక సర్వేలో ఈ విషయం వెల్లడైంది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నది. దీంతో వ్యవసాయ కార్మిక సంఘాలు, నిపుణులు ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని సూచించారు.



న్యూఢిల్లీ : దేశంలోని మోడీ సర్కారు పాలనలో వ్యవసాయ కార్మికుల జీవితాలకు హామీ లేకుండా పోయింది. పెరుగుతున్న ఖర్చులు.. వారి జీతాల్లో కోతలకు కారణమవుతున్నాయి. ఖర్చులు పోగా మిగిలిన కొద్దిపాటి మొత్తంతో అతి కష్టం మీద గ్రామీణ కార్మికుడు తన కుటుంబాన్ని పోషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2022-23 ఆర్థిక సర్వేలో ఈ విషయం వెల్లడైంది.

ఈ సర్వే సమాచారం ప్రకారం.. గ్రామీణ కార్మికుల నిజ వేతనాలు (అంటే ద్రవ్యోల్బణానికి సర్దుబాటు చేయబడిన వేతనాలు) గత రెండేండ్లుగా పతనమవుతున్నాయి. గ్రామీణ భారతంలో మొత్తం 36.5 కోట్ల మంది కార్మికులు ఉన్నారు. వీరిలో 61.5 శాతం మంది వ్యవసాయంలో, 20 శాతం మంది పరిశ్రమలలో, 18.5 శాతం మంది సేవా రంగంలో పని చేస్తున్నారు.

కార్మికుల్లో అత్యధికం అణగారిన వర్గాల ప్రజలే

భారీ సంఖ్యలో ఉన్న ఈ గ్రామీణ కార్మికులు పడిపోతున్న వేతనాల దుస్థితిని ఎదుర్కొంటున్నారు. అయితే, ఈ పరిస్థితి శాశ్వత, హానికరమైన పేదరికానికి దారి తీస్తుందని నిపుణులు హెచ్చరించారు. వ్యవసాయ శ్రామిక శక్తిలో ...5లో

బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

మూడోసారీ కేసీఆరే సీఎం

- మెట్రో మూడోదశ పనులు చేపడతాం : మంత్రి కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని పురపాలక, ఐటీ శాఖ మంత్రి కెటి రామారావు ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆయన చెప్పారు. అప్పుడు మూడో దశ మెట్రో పనులను చేపడతామని హామీ ఇచ్చారు. ఆదివారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ సభ్యుడు యెగ్గె మల్లేశం ఈ అంశాన్ని లేవనెత్తారు. నాగోల్ నుంచి ఎల్బీ నగర్ వరకు మెట్రోరైలును విస్తరించే ప్రతిపాదన ఉందా?అని ఆయన ప్రశ్నించారు. ఎల్బీనగర్ నుంచి పెద్దఅంబర్‌పేట లేదా రామోజీ ఫిల్మ్‌సిటీ వరకు మెట్రో సర్వీసులను పొడిగించాలని కోరారు. మంత్రి కేటీఆర్ సమాధానమిస్తూ మొదటిదశలో 69 కిలోమీటర్ల వరకు మెట్రోరైలు సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రెండోదశలో 62 కిలోమీటర్ల మేర మెట్రోరైలును విస్తరిస్తామని ...6లో

బీజేపీ విధ్వంస విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి సూచన

- పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని విజ్ఞప్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీ విధ్వంస విధానాలను ప్రజలందరికీ విడమరిచి చెప్పడం ద్వారా, వారిని చైతన్య పరచాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఆదివారం శాసనమండలిలో ద్రవ్యవినిమయ బిల్లును ప్రవేశపెడుతూ ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు బీజేపీ విధానాలపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను చక్కగా వివరించారంటూ మంత్రిని అభినందించారు. బీజేపీ అనుసరిస్తున్న దివాళాకోరు, మతోన్మాద విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. సింగరేణి, ఆర్టీసీ తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ...5లో

ఏడ్రోజులే...

- ముగిసిన బడ్జెట్ సమావేశాలు
- ఉభయసభలు నిరవధిక వాయిదా
- శాసనసభలో అర్ధరాత్రి దాకా పద్దులపై చర్చలు

వివరాలు 2లో..

బీజేపీ, కాంగ్రెస్ విధానాల వల్లే దేశంలో ఈ దుస్థితి

- యూపీఏ కన్నా ఎన్డీఏ మరీ అధ్వాన్నం: మంత్రి హరీశ్ రావు
- ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం



వివరాలు 5లో..

మండలికే వన్నెతేవాలి

- అర్థవంతమైన చర్చలతో ఔన్నత్యాన్ని పెంచాలి
- ముదిరాజ్ సామాజిక వర్గ అభివృద్ధికి ఎంతోపాటుపడ్డారు : బండ ప్రకాశ్‌పై సీఎం కేసీఆర్ ప్రశంసలు
- మండలి డిప్యూటీ చైర్మెన్‌గా ఏకగ్రీవం



వివరాలు 2లో..

పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం

దయనీయ స్థితిలో జీపీ కార్మికులు

- పాలకుర్తి నుంచి పట్నం వరకు పాదయాత్ర ప్రారంభం
- జెండాలకు అతీతంగా కలిసి రావాలి : గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాలడుగు భాస్కర్




నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతనిధి

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల బతుకులు అత్యంత దమనీయ స్థితిలో ఉన్నాయని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా పాలకుర్తి నుంచి పట్నం వరకు చేపట్టిన పాదయాత్ర ఆదివారం పాలకుర్తి రాజీవ్‌గాంధీ చౌరస్తా నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అధ్యక్షతన నిర్వహించిన సభలో భాస్కర్ పాల్గొని మాట్లాడారు. పేద, దళిత, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే గ్రామ పంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. అలాంటి వారి శ్రమను రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటూ మోసం చేస్తుందని, అందుకే పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజక వర్గం నుంచే వారి సమస్యల పరిష్కారం కోసం ఈ పాదయాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికారం కోసం పాదయాత్రలు నిర్వహిస్తుంటే తాము మాత్రం కార్మికుల ఆకలి బాధలు తీర్చేందుకు చేపట్టినట్టు చెప్పారు. 500 జనాబాకు ఒకరి చొప్పున కార్మికులను నియమించి వారికి రూ 8500 వేతనం నిర్ణయించిందన్నారు. కాని ప్రభుత్వం జీఓ 51ని విడుదల చేసి అదనంగా ఉన్న కార్మికులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపించకుండా ఒకరికి ఇచ్చే వేతనాన్నే అందరూ పంచుకోవాలని చెప్పడం సిగ్గుచేటన్నారు. వివిధ కేటగిరీలను ...5లో

12 మంది గవర్నర్లు, ఒక ఎల్జీ నియామకం

రాష్ట్రపతి ద్రౌపది ఉత్తర్వులు



జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఏపీ గవర్నర్‌గా తోఫా

- అయోధ్య, నోట్ల రద్దు కేసుల్లో కేంద్రానికి అనుకూల తీర్పులు
- త్రిపుల్ తలాక్ కేసులో వ్యతిరేకం

వివరాలు 5లో..

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాలకు గవర్నర్లు, లడఖ్ కు లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) నియామకమయ్యారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. అందులో కొత్తగా ఆరుగురిని గవర్నర్లుగా నియమించగా, ఏడుగురు గవర్నర్లను బదిలీ చేశారు. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి అబ్దుల్ నజీర్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమించారు. తమిళనాడుకు చెందిన బీజేపీ సీనియర్ నేత సిపి రాధాక్రిష్ణన్‌ను జార్ఖండ్ గవర్నర్‌గా నియమించారు. అరుణాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ కైవల్యా త్రివిక్రమ్ పర్నాయక్, సిక్కిం గవర్నర్‌గా లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, అసోం గవర్నర్‌గా గులాబ్ చంద్ కఠారియా, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లాలు ...5లో

బీజేపీలో విశ్వాసం కరువు!

త్రిపురలో డబుల్ ఇంజన్, అభివృద్ధి ఊసేలేదు

త్రిపుర అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ఇక్కడ ఓటర్లు ఎలాంటి తీర్పు ఇస్తారా? అని దేశమంతా ఎదురుచూస్తోంది. ఐదేండ్ల బీజేపీ పాలనపై ప్రజల్లో అసంతృప్తి ఉన్నప్పటికీ, ఇది ఎన్నికల్లో ప్రతిఫలిస్తుందని విశ్లేషకులు చెప్పలేకపోతున్నారు. వామపక్ష కార్యకర్తలు, నాయకులపై బీజేపీ ఆగడాలు, దాడులు ఎన్నికల్లో ప్రభావం చూపనుందా? అన్నది చెప్పలేని పరిస్థితి. అర్థబలం, అంగబలాన్ని నమ్ముకున్న బీజేపీ, డబుల్ ఇంజన్ ప్రభుత్వం, అభివృద్ధి గురించి ఎక్కడా మాట్లాడటం లేదు.

న్యూఢిల్లీ : 2018 అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాలకు 42.22శాతం, బీజేపీకి 43శాతం ఓట్లు దక్కాయి. స్వల్ప ఓట్ల తేడాతో అనేక స్థానాల్లో బీజేపీ గెలుపొందింది.క్షేత్రస్థాయిలో బీజేపీ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి పెద్దగా స్పందన రావటం లేదని, అందువల్లే తమ నాయకుల్లో పెద్దగా విశ్వాసం కనపడటం లేదని బీజేపీ నాయకులే మీడియాకు చెబుతున్నారు. మరోవైపు వామపక్షాలు, కాంగ్రెస్ సంయుక్తంగా చేపడుతున్న ఎన్నికల ర్యాలీలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. ఏఐసీసీ త్రిపుర ఇన్‌చార్జ్ అజయ్ కుమార్ ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ, ఇరు పార్టీల సీఎం అభ్యర్థి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జితేందర్ చౌదరీ అని ప్రకటించటంతో చప్పట్లతో ప్రాంగణం మారుమోగింది.

అయితే కాంగ్రెస్ ఓట్లు వామపక్ష అభ్యర్థులకు పడతాయన్న గ్యారెంటీ లేదు. 2018లో ప్రజలు మార్పును కోరుకున్నారు. నేడు అదే స్థాయిలో మార్పును ఓటర్లు కోరుకుంటున్నట్టు చెప్పలేమని విశ్లేషకులు చెబుతున్నారు. బీజేపీ ప్రభుత్వం పట్ల అసంతృప్తి..ప్రతిపక్షాలకు ఓట్లుగా బదిలీ అవుతాయనేది స్పష్టంగా చెప్పలేని పరిస్థితి.





డబుల్ ఇంజన్ ఏది? ఎక్కడ?

అసెంబ్లీ ఎన్నికలు ఎక్కడ జరిగినా..అక్కడికి వెళ్లి 'డబుల్ ఇంజన్' ప్రచారాన్ని బీజేపీ మొదలుపెడుతుంది. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ఉంటే అభివృద్దే..అభివృద్ధి..అంటూ బీజేపీ నాయకులు ఊదరగొట్టడం ఆనవాయితీ. అయితే...ఈ ఎన్నికల్లో 'డబుల్ ఇంజన్' స్లోగన్స్ బీజేపీ ఇవ్వటం లేదు. పాలన, సంక్షేమం గురించి మాట్లాడటం లేదు. ఎన్నికల్లో గెలిచేవరకే ఆ మాటలు..అనేది ఇప్పుడు ప్రజలకు అర్థమైంది. సీఎంగా విప్లవ్ దేవ్ పాలనలో ప్రభుత్వ వ్యతిరేకత పెరుగుతోందని అతడ్ని పదవి నుంచి తప్పించారు. ఆయన స్థానంలో సీఎంగా మాణిక్ సాహాను మే 2022లో బీజేపీ తీసుకొచ్చింది. ఆయన పనితీరుపై ప్రజలెవ్వరూ సంతృప్తిగా లేరు. '2018లో ఓటేశాం..ఏ లాభం. ఈ ప్రభుత్వం ఏం చేసింది?' అనే ప్రశ్న ప్రతిచోటా బీజేపీకి ఎదురవుతోంది. పాలన, సంక్షేమం పక్కకు పెట్టి..వామపక్ష కార్యకర్తలపై దాడులు చేయటమే లక్ష్యంగా ...2లో

త్రిపురలో స్వేచ్ఛగా ఎన్నికలు జరపాలి!

వివరాలు 12లో..

మండలికే వన్నెతేవాలి : సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసనమండలి డిప్యూటీ చైర్మెన్‌గా బండ ప్రకాశ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా బండ ప్రకాశ్‌ను సీఎం కేసీఆర్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మంత్రులు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, చీఫ్ విప్ టి భానుప్రసాదరావు, కాంగ్రెస్ సభ్యుడు టి జీవన్‌రెడ్డి, ఎంఐఎం సభ్యుడు అఫెండీ, స్వతంత్ర సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి తోడ్కొని వెళ్లి చైర్మెన్ స్థానంలో కూర్చొబెట్టారు. వారందరూ పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ప్రకాశ్ శాసనమండలికే వన్నె తేవాలని ఆకాంక్షించారు. ఆయన సామాన్య కుటుంబంలో జన్మించినా పీహెచ్‌డీ వరకు చదివి పేరుప్రఖ్యాతులు సంపాదించారని చెప్పారు. అతి తక్కువ వయస్సులో వరంగల్ మున్సిపాల్టీలో కౌన్సిలర్‌గా గెలిచి డిపూటీ చైర్మెన్ అయ్యారని గుర్తు చేశారు. ముదిరాజ్ సామాజిక వర్గ అభివృద్ధి కోసం ఎంతో పాటుపడ్డారని అన్నారు. కోకాపేటలో ముదిరాజ్ భవన నిర్మాణం కోసం ఎంపీగా ఉన్నపుడు రూ.కోటి సహాయం చేశారని వివరించారు. బండ ప్రకాశ్ రాజ్యసభ సభ్యునిగా ఉన్నపుడు రాష్ట్ర రాజకీయాల్లో ఆయన సేవలు అవసరమని భావించి ఎమ్మెల్సీగా అవకాశమిచ్చామని చెప్పారు. డిప్యూటీ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టడం అందరికీ గర్వకారణమని అన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. అప్పుడు తెలంగాణ రాకపోయినా ఇప్పుడు ఆ కల సాకారం చేసుకుని మండలికి డిప్యూటీ చైర్మెన్ కావడం సంతోషకరమని చెప్పారు. అన్ని వర్గాల బిడ్డలకూ అవకాశాలు దక్కుతాయనడానికి ఆయనే ఉదాహరణ అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. సభ్యులందరి మన్ననలు పొందాలనీ, రాష్ట్రాభివృద్ధి, ప్రజల ఆకాంక్షల మేరకు సభను నడిపించాలని సూచించారు. ఆయన జీవితంలో పూర్తి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ప్రతిపక్షాలకూ అవకాశమివ్వాలి : కేటీఆర్

డిప్యూటీ చైర్మెన్ హోదాలో బండా ప్రకాశ్ సభలో అధికార పార్టీతోపాటూ ప్రతిపక్షాలకూ అవకాశమివ్వాలని మంత్రి కేటీఆర్ అన్నారు. సద్విమర్శలతో సభను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మల్లారెడ్డి, వి శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్, నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ బండ ప్రకాశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మండలి సమావేశాల నిర్వహణలో ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు. కీర్తిని పెంచాలనీ, అర్థవంతంగా చర్చలు జరపాలని సూచించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ భానుప్రసాదరావు, విప్ ఎంఎస్ ప్రభాకర్‌రావు, బీఆర్ఎస్ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మధుసూదనాచారి, కవిత, వాణీదేవి, గంగాధర్‌గౌడ్, తాత మధు, ఫారూఖ్ హుస్సేన్, బస్వరాజు సారయ్య స్వతంత్ర సభ్యులు కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, కూర రఘోత్తంరెడ్డి, ఎంఐఎం సభ్యుడు అఫెండీ ప్రసంగించారు. ప్రకాశ్ సభా గౌరవాన్ని ఇనుమడింపచేయాలని కాంగ్రెస్ సభ్యుడు జీవన్‌రెడ్డి అన్నారు. ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలో చేర్చేందుకు కృషి చేయాలని కోరారు. సంఖ్య లేకున్నా ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం కల్పించాలని సూచించారు. అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ బండ ప్రకాశ్ సౌమ్యత, విషయ పరిజ్ఞానం అందరినీ అబ్బురపరిచిందని చెప్పారు. ప్రజల ఆకాంక్షలు అనుమడింపజేసేలా సభలో చర్చలుండాలని సూచించారు.

నిష్పక్షపాతంగా వ్యవహరిస్తా : బండ ప్రకాశ్

మండలి డిప్యూటీ చైర్మెన్‌గా అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్, సహకరించిన మంత్రులు, చైర్మెన్, సభ్యులకు బండ ప్రకాశ్ ధన్యవాదాలు చెప్పారు. విశిష్ట అనుభవం ఉన్నవారు, మాజీ మంత్రులు, మాజీ స్పీకర్, ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారు ఇక్కడ సభ్యులుగా ఉన్నారని అన్నారు. సభా గౌరవాన్ని పెంపొందిస్తానని చెప్పారు. ఏ లక్ష్యం కోసం తనను ఈ స్థానంలో కూర్చోబెట్టారో, ఆ నమ్మకాన్ని నిలబెడతానని అన్నారు. సభ ఔన్నత్యాన్ని కాపాడతానని వివరించారు. ప్రజా సమస్యలపై చర్చ జరిగేలా కృషి చేస్తానని చెప్పారు. పార్టీలకతీతంగా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తానన్నారు. మండలికి మంచి పేరు తెస్తాననీ, ప్రజలకు ఉపయోగపడేలా అందరి కృషి ఉండాలని కోరారు. రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకెళ్తున్నదనీ, అందుకనుగుణంగా చర్చలుండాలని ఆకాంక్షించారు. అంతకుముందు మండలి డిప్యూటీ చైర్మెన్‌గా ఎన్నికైన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బండ ప్రకాశ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మండలి చీఫ్‌విప్‌గా టి భానుప్రసాదరావు, విప్‌లుగా శంభీపూర్ రాజు, పాడి కౌశిక్‌రెడ్డికి అవకాశమిచ్చినందుకు సీఎం కేసీఆర్‌ను కలిసి ధన్యవాదాలు ప్రకటించారు. ఈ సందర్భంగా వారికి సీఎం శుభాకాంక్షలు తెలిపారు.

ఏడ్రోజులే...

- మోడీ సర్కారు విధానాలను తూర్పారబట్టిన సీఎం కేసీఆర్, మంత్రులు
- 'ఉపాధి', 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల విషయంలో అన్యాయంపై ప్రస్తావన
- నెలాఖరుకల్లా పోడుభూముల పట్టాల పంపిణీకి సీఎం గ్రీన్‌సిగ్నల్
- పలు తెగలను ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ఏడ్రోజుల్లోనే ముగిశాయి. శాసనసభ, శాసనమండలి నిరవధికంగా వాయిదాపడ్డాయి. ఆదివారం శాసనసభలో ద్రవ్యవినిమయ బిల్లుపై రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రసంగం అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. ఈ నెల 3న రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతో మొదలయ్యాయి. నాలుగో తేదీన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సభ చర్చించింది. ఐదో తేదీన సభ నడవలేదు. ఆరోతేదీన శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు, మండలిలో శాసనసభావ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఏడో తేదీన సభకు సెలవు ప్రకటించారు. 8 నుంచి 12వ తేదీ వరకు పలు బిల్లులపైనా, తీర్మానాలపైనా చర్చ సాగింది. ఈ నెలాఖరు వరకు పోడుభూముల పట్టాలను అందజేస్తాంటూ సీఎం కేసీఆర్ సభలో ప్రకటించారు. వాల్మీకిబోయ, బేదర్, నిషాధి, పెద్దబోయలు, తలయారి, చుండువాళ్లు, ఖయాతి లంబాడ, భాట్ మధురాలు, చమర్ మధురాలు తెగలను కేంద్ర ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ ఉభయ సభలు మరోసారి తీర్మానం చేశాయి. మొత్తం ఐదు బిల్లులు ఆమోదం పొందాయి. ఆదివారం ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టారు. ఆ బిల్లుపై చర్చ అనంతరం సీఎం కేసీఆర్ సమాధానమిచ్చారు. అనంతరం శాసనసభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ పోచారం ప్రకటించారు. మొత్తంగా అసెంబ్లీలో సీఎం, మంత్రులు కలిసి 30.43 గంటలు, బీఆర్ఎస్ సభ్యులు 11.05 గంటలు, ఎంఐఎం సభ్యులు 6.04 గంటలు, కాంగ్రెస్ 5. 46 గంటలు, బీజేపీ సభ్యులు 2.33 గంటలు, ఏఐఎఫ్‌బీ సభ్యులు 12 నిమిషాలు, ఇండిపెండెంట్ సభ్యులు 02 నిమిషాలు మాట్లాడారు. మండలి కార్యకలాపాలు ఐదు రోజుల పాటు 17 గంటలు కొనసాగాయి. అక్కడ సీఎం, మంత్రులు 7.42 గంటలు, బీఆర్ఎస్ సభ్యులు 5.33 గంటలు, కాంగ్రెస్ సభ్యులు గంటా పది నిమిషాలు, ఎంఐఎం సభ్యులు 38 నిమిషాలు, పీఆర్‌టీయూ సభ్యులు 51 నిమిషాలు, ఇండిపెండెంట్‌లు గంటా ఆరు నిమిషాలు మాట్లాడారు.



మీమాంస నడుమ గవర్నర్ ప్రసంగం

బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందా? ఉండదా? ఉంటే రాష్ట్ర సర్కారు ఇచ్చిన ప్రసంగాన్ని ఆమె అదే రకంగా చదువుతారా? లేదా? ప్రసంగం కేంద్రానికి వ్యతిరేకంగా ఉంటే ఏం చేస్తారు? తమిళనాడు తరహాలో ఏమైనా చదవకుండా వదిలేస్తారా? అనే మీమాంస సమావేశాలకు ముందు నెలకొంది. అంతిమంగా రాజ్‌భవన్, రాష్ట్ర సర్కారు రాజీతో గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగం సాఫీగా కొనసాగింది. రాష్ట్ర సర్కారు ఇచ్చిన ప్రసంగం కాపీని ఆమె అదేరీతిన చదివి వినిపించారు. అదే సమయంలో ఎందుకొచ్చిన గొడవ అనుకుందో ఏమోగానీ రాష్ట్ర సర్కారు కూడా ఆ కాపీలో కేంద్రంపై పల్లెత్తు మాట కూడా లేకుండా జాగ్రత్త పడింది. అసలు కేంద్రం ప్రస్తావనే లేకుండా గవర్నర్ ప్రసంగం కొనసాగింది.

ధన్యవాద తీర్మానం నుంచే కేంద్రంపై ఎటాక్

నిధుల కేటాయింపులో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై ప్రధానంగా ఎండగట్టడంలో రాష్ట్ర సర్కారు విజయవంతం అయింది. దేశం కోసం..ధర్మం కోసం అంటూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న తీరును కేటీఆర్ ఎండగడుతూనే దేశమంటే ఆదానీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీనే కాదు..140 కోట్ల ప్రజలని చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్నడూ లేనంత స్థాయిలో బీజేపీపై ఘాటైన పదజాలంతో అటు శాసనసభలోనూ, ఇటు మండలిలోనూ సీఎం, మంత్రులు, బీఆర్ఎస్ సభ్యులు దాడికి దిగారు. కేంద్రం రాష్ట్ర అభివృద్ధికి ఏవిధంగా అడ్డుపడుతుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత పేదలకు, కూలీలకు వెన్నుదన్నుగా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న క్రమాన్ని ఎర్రబెల్లి ఎండగట్టారు. రాష్ట్రానికి రావాల్సిన ఉపాధి హామీ నిధుల విషయంలో కొర్రీలు పెట్టి అడ్డుకుంటున్న కేంద్రం వైఖరిని తప్పుబట్టారు.

సభ నడిచింది ఇలా..

మొత్తంగా ఏడురోజుల్లో 56.25 గంటలపాటు సభ నడిచింది. అందులో దాదాపు 39 గంటల సభ కేవలం మూడ్రోజుల్లోనే (గురు, శుక్ర, శనివారాల్లో) జరగడం గమనార్హం. శుక్రవారం సభలో మల్లారెడ్డి మాట్లాడే సమయంలో నవ్వుల పువ్వులుపూయించారు. మంత్రి కేటీఆర్‌తో సహా సభ్యులందర్నీ ఆయన నవ్వించారు. శనివారం రాత్రి 11: 50 గంటల వరకు సుదీర్ఘంగా పద్దులపై చర్చ నడిచింది. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడేందుకు లేచిన సమయంలో కొందరు సభ్యులు 'సార్ ప్లీజ్..రాత్రయింది. 15 నిమిషాల్లో పూర్తిచేయండి' అంటూ సభలో విజ్ఞప్తి చేయటం కనిపించింది. అయినా, ఆయన గంటకుపైగా మాట్లాడారు. ఆ తర్వాత మరో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడేందుకు లేవగా..సభలోని సభ్యులు చప్పట్లు కొట్టడం ప్రారంభించారు. 'బంద్ పెట్టమంటున్నారా? దండం పెడతా ఆపండి. మాట్లాడనీయండి' అంటూ ఎర్రబెల్లి అనటంతో స్పీకర్ పోచారం జోక్యం చేసుకుంటూ 'నీవు అట్లెందుకు అనుకుంటున్నవ్? పొగుడుతున్నారయ్యా..నీవు కంటిన్యూ చేయ్'...'నీవు భట్టివైపు చూడ కు..నావైపు చూస్తూ మాట్లాడు' అనటంతో సభ్యులంతా ఘొల్లుమన్నారు. సభ్యులంతా ఎవరికివారు ముచ్చట్లు పెట్టుకుంటుండగా..నిరంజన్‌రెడ్డి 'ఏకాగ్రతతో చర్చలో పాల్గొనండి' అనటం కనిపించింది. మొత్తంగా రెండు రోజు ల(గురు, శుక్రవారాలు) పాటు రాత్రి 11 గంటల దాకా, శని వారం 12 గంటల దాకా సభ కొనసాగినప్పటికీ అంత సీరి యస్‌నెస్ కనిపించలేదు. సభ్యుల సంఖ్య 30 లోపే కనిపించింది. మంత్రి ప్రశాంత్‌రెడ్డినే స్వయంగా లేచి మాట్లాడుతూ..'అధ్యక్షా? చూడండి. సభలో ఒక్క ప్రతిపక్ష సభ్యుడు కూడా లేడు. ప్రశ్నలు అడుగుతరు. పోతరు. మంత్రులు చెప్పే సమాధానాలను కనీసం వినరు. ప్రజా సమస్యలపై వారికున్న చిత్తశుద్ధి ఇదీ..' అని విమర్శించారు. అలా అన్నారో..లేదో పరుగున అందుబాటులో ఉన్న ఎంఐఎం సభ్యులు, కాంగ్రెస్ సభ్యులు సభకు వచ్చేశారు. 'రాత్రి 12 గంటల దాకా సమావేశాలేంటి? అర్థవంతంగా చర్చ జరగాలంటే ఇదే సమయాన్ని రెండు మూడు రోజులు పొడిగించి జరుపుకుంటే సరిపోయేది' అని కొందరు సభ్యులు గునుక్కోవడం కూడా కనిపించింది.

మోడీ మెదడులోనే అవినీతి మూలాలు

- జేపీసీ వేయాలంటూ నేడు ఎస్‌బీఐ, ఎల్ఐసీ, ఆర్‌బీఐ వద్ద ధర్నాలు : సీపీఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



దేశంలో జరుగుతున్న అవినీతి మూలాలు ప్రధాని నరేంద్ర మోడీ మెదడులోనే పురుడుపోసుకుంటున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. అదానీ సంస్థ షేర్లు కుప్పకూలిపోవడంతో ఎల్ఐసీకి రూ.40 వేల కోట్లు, ఎస్‌బీఐకి రూ.తొమ్మిది వేల కోట్లు, ఇతర బ్యాంకులకు వేలాది కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇది దేశంలో జరిగిన కుంభకోణమే కాదంటూ దాని ప్రస్తావనే తీసుకురాకుండా ప్రతిపక్షాల మీద మోడీ ఎదురుదాడికి పూనుకుంటున్నారని పేర్కొన్నారు. ఇది దేశ ప్రజలపై దాడి చేయడమేనని తెలిపారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని వేయాలంటూ దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులు, ఎల్ఐసీ, ఆర్‌బీఐ ముందు సోమవారం పెద్దఎత్తున ధర్నాలు నిర్వహిస్తున్నామని వివరించారు. అదానీ సంస్థలపై తక్షణమే చర్యలకు ఆదేశించాలనీ, అలాంటి అవినీతిపరులను నియంత్రణలోకి తీసుకోవాలనీ, ప్రభుత్వరంగ సంస్థలను కాపాడాలని డిమాండ్ చేశారు.

బీజేపీలో విశ్వాసం కరువు!

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ వ్యవహరించిందన్నది క్షేత్రస్థాయిలో బలంగా వెళ్లింది.

ప్రజలు విసిగిపోయారు : కాంగ్రెస్

గత ఐదేండ్లుగా బీజేపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. బీజేపీ దుష్టపాలన చూశాక..ఆ పార్టీకి ఎవరూ ఓటేయరని కాంగ్రెస్ అంచనావేస్తోంది. అయినా..క్షేత్రస్థాయిలో ఓటర్లను చేరుకునేందుకు వామపక్షాలు, కాంగ్రెస్ తీవ్రంగా కృషి చేస్తున్నాయని త్రిపుర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఒకరు వెల్లడించారు. ప్రధాని మోడీ, అమిత్ షా తమ తమ ప్రసంగాలతో ఓటర్లను ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ధలాల్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్నికల సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. వామపక్షాలు, కాంగ్రెస్ ఏకం కావటాన్ని ఆయన జీర్ణించుకోలేకపోయారు. బీజేపీ వ్యతిరేక ఓటు చీలకుండా వామపక్షాలు, కాంగ్రెస్ ఒక్కటవ్వటం కొంత వరకు ఫలితాన్ని ఇస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

పార్లమెంటు, అసెంబ్లీ బేరీజు వేయండి

- అసెంబ్లీలో అన్నింటికీ సమాధానం చెప్పాం
- పార్లమెంటులో కేంద్రం ముఖం చాటేసింది: శాసనసభా వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు అర్థవంతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఒకే సమయంలో ప్రారంభమైన పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాల నిర్వహణను ప్రజలు బేరీజు వేయాలని చెప్పారు. అసెంబ్లీలో ప్రతిపక్షం నామమాత్రంగా ఉన్నా, ఎక్కడా బుల్డోజ్ చేయకుండా, వారు అడిగిన అన్ని ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానాలు చెప్పిందని తెలిపారు. అదే సమయంలో పార్లమెంటు సమావేశాల నిర్వహణను కూడా గమనించాలన్నారు. అక్కడ ప్రతిపక్షాలు అడిగిన ప్రధాన సమస్యలపై ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వం సమాధానాలు చెప్పకుండా ముఖం చాటేశాయని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరిగాయనే ప్రశ్నకంటే, ఎంత హుందాగా, అర్థవంతంగా జరిగాయనే దానికే తాము ప్రాధాన్యమిస్తామని అన్నారు. అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశాల నిర్వహణకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన సలహాలు, సూచనలు పాటిస్తామని సీఎం కేసీఆర్ హుందాగా చెప్పి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారని తెలిపారు. పలు అంశాలపై అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య అర్థవంతమైన చర్చలు జరిగాయనీ, అనేక అంశాలపై ప్రభుత్వం సానుకూల సమాధానాలు చెప్పిందన్నారు.



చైల్డ్ ట్రాఫికింగ్ బాధితుల్ని రక్షించిన ఆర్పీఎఫ్ పోలీసులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అక్రమంగా మైనర్ బాలురను రవాణా చేస్తున్న ఐదుగురు నిందితులను రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పదిమంది బాలురను రక్షించారు. ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెంబర్ 18045)లో ఖమ్మం నుంచి సికింద్రాబాద్ వరకు బచపన్ బచావో స్వచ్ఛంద సంస్థతో కలిసి ఆర్పీఎఫ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుంచి అక్రమంగా మైనర్ బాలురను రవాణా చేస్తున్న ముఠాను పట్టుకున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 23 మంది మైనర్ బాలురను రక్షించినట్టు దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆర్పీఎఫ్ పోలీసులు తెలిపారు. అన్ని రైళ్లలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామని రైల్వే చైల్డ్‌లైన్ రాష్ట్ర సమన్వయకర్త వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

జిల్లాకొక కార్మిక భవన్

- సీఎంకు మల్లారెడ్డి కృతజ్ఞతలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలోని 33 జిల్లాలలో జిల్లాకు ఒకటి చొప్పున 33 కార్మిక భవనాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి శాసనసభలోని సీఎం కేసీఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

మోడీ విఫల ప్రధాని

(మొదటిపేజీ తరువాయి)

వదిలిపెట్టి ఎందుకు వెళ్తారు? సక్కదనం బాగుంటే ఎందుకు వెళ్లాల్సి వస్తుంది. సిటిజన్ షిప్ వదులుకునే దౌర్భాగ్యం ఏందీ? వేరే దేశంలో పౌరసత్వం దొరికితే ఇక్కడ దావత్‌లు చేసుకునే దౌర్భాగ్యం ఏందీ? దేశంలో భయంకరమైన పరిస్థితులున్నాయంటూ' ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు పౌరసత్వం వదులుకొని పోతున్నరు. పారిశ్రామికవేత్త లు పారిపోతున్నరు. పరిశ్రమలు మూతపడుతున్నయ్. ద్రవ్యోల్బణం పెరిగిపోతున్నది. 2014లో మోడీ ఏమో చేస్తాడని అధికారం అప్పగిస్తే.. పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టయ్యింది ప్రజల పరిస్థితి. మోడీ, బీజేపీ పార్టీ గెలిచింది.. భారతదేశ ప్రజలు ఓడిపోయారు. భారతదేశ ప్రజల ఓటమిలో భాగంగా తెలంగాణ కూడా కొంత ఓడిపోయింది. ఇవాళ రాష్ట్రం జీఎస్‌డీపీ 13.27 లక్షల కోట్లు. వాస్తవంగా మోడీ ప్లేస్‌లో మన్మోసింగ్ ఉన్నా.. భారతదేశ ప్రభుత్వం.. తెలంగాణ లెక్క పని చేసినా జీఎస్‌డీపీ 16లక్షల కోట్లు ఉండాలి. ఒక్క తెలంగాణనే రూ.3 లక్షల కోట్లు నష్టపోయింది. ఇది భవిష్యత్ తరాలకు తెలియాలని చెబుతున్నా. మన్మోహన్ హయాం, మోడీ హయానికి పోల్చుకుంటే మోడీ పాలనలో ప్రతీరంగంలోనూ దేశం నష్టపోయింది. తమాషా ఏంటంటే.. దివాళా తీసుకుంటూ కూడా మేమే గొప్పోళ్లమని చెప్పుకుంటున్నరు. పార్లమెంట్‌లో ప్రధాని ఘోరంగా మాట్లాడారు.. అదానీ సంగతి ఏంటీ ?.. ఏం జరుగబోతోంది ఈ దేశంలో.. ఇప్పుడు భారతదేశం ఏం చేయబోతున్నది? ఇదే విషయాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ ఢిల్లీలో ప్రధానిని డిమాండ్ చేస్తున్నాయి. ప్రధాని ఒక్కమాట మాట్లాడలేదు. ' అని చెప్పారు.

పెట్టుబడులు వద్దా ?

'భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలంటే వ్యవస్థలు ఎలా ఉన్నాయ్ ? సెబీ ఎలా ఉన్నది ? అని అంతర్జాతీయ పెట్టుబడుదారులు ఆలోచిస్తారు పెట్టుబడిదారులు థర్డ్‌క్లాస్ కంట్రీ అంటే దెబ్బతినిపోతాం. హిండెన్‌బర్గ్ ఏం స్టడీ ఏం చేసిందో.. మనకు తెలియదు. ఒకే దెబ్బకు రూ.10లక్షలకోట్ల ఆస్తులు కరిగిపోయినయ్ అని చెబుతున్నరు. తాజా లెక్క 108 బిలియన్ డాలర్లు కనిగిపోయినయ్.. ఆ సంస్థ ఉంటదా ? ఆయన ఉంటాడా?.. అదాని మన దగ్గర కూడా పెట్టుబడులు పెడుతా అన్నాడు.రాకపోవడమే మంచిదైంది. ఈ కంపెనీల్లో భారతీయ బ్యాంకులు, ఎల్ఐసీ పెట్టుబడులు పెట్టాయి. ఎల్ఐసీలో 25 కోట్ల మంది డిపాజిటర్లు ఉన్నారు. పాలసీదారులందరూ ఆందోళనకు గురవుతున్నారు. వీరి గురించి ప్రధాని నోటి నుంచి ఒక్కమాట కూడా రాలేదు. కానీ, మా దోస్తు భాగోతం బయటపడిందనే ఆక్రోశం ప్రధానిలో కనిపించింది. ఎన్నడో చనిపోయిన నెహ్రూ, ఇందిరాగాంధీ పేర్లను తీసుకువచ్చి ఆమె గవర్నమెంట్లు కూలగొట్టిందని మోడీ చెప్పారు. రాహుల్ గాంధీ లేచి నువ్వు తక్కువ కూలగొట్టినవా అని చెబుతున్నరు.ఇది ఛోటే భాయ్ సుభానల్లా.. బడేబాయ్ మాషా అల్లా అన్నట్టుందని వ్యాఖ్యానించారు.

ఆర్థికాభివృద్ధి ఏక్కడ ?

'ప్రధాని మోడీ 2022-23 నుంచి 2023-24 దాటేలోపు ఇండియా ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ గల దేశమవుతుందని చెప్పారు. అది పెద్ద జోక్. ప్రస్తుతం చేరుకున్నది మాత్రం 3.3 ట్రిలియన్లే. ఇవాళ ప్రపంచ ఆర్థిక వ్యవస్థల గురించి చూస్తే అమెరికా ఆర్థిక శక్తి.. ఎకానమీ 25 ట్రిలియన్ డాలర్లు.. చైనా ఎకానమీ 18.3 ట్రిలియన్లు, జపాన్ 4.3 ట్రిలియన్లు, జర్మనీ నాలుగు ట్రిలియన్లు..భారతదేశం మాత్రం 3.3 ట్రిలియన్ల వద్దే ఉంది. ఎకానమీ ఉండేది వేరు.. అసలు కథ వేరు. తలసరి ఆదాయం లెక్కిస్తేనే రియల్ స్టోరీ తెలుస్తుంది. ప్రపంచంలో 192 దేశాలుంటే, భారతదేశం ర్యాంకు 139 స్థానంలో ఉంది. పక్కనే బంగ్లాదేశ్ ర్యాంకు 138, భూటాన్, శ్రీలంక ర్యాంకులకంటే భారతదేశం ర్యాంకు తక్కువగా ఉన్నది' అని గుర్తు చేశారు. బీబీసీ ప్రపంచవ్యాప్తంగా ఫేమస్ ఇంగ్లిష్ చానల్. ఇందులో గోద్రా అల్లర్లకు సంబంధించి ఓ డాక్యుమెంటరీని ప్రసారం చేసింది. దాని మీదా సుప్రీంకోర్టులో బీజేపీకి చెందిన అశ్వినీ ఉపాధ్యాయ అనే వకీలు పిటిషన్ వేశారు. ఇంత అహంకారమా ? బీబీసీ అంటే జీ న్యూసా..? ఈడీ, బోడీకి భయపడేందుకు. బీబీసీని బ్యాన్ చేయాలని సుప్రీంకోర్టులో కేసు ఫైల్ చేస్తే.. దేశానికి అలంకారమా? ప్రపంచం మన గురించి ఏమనుకుంటది.అని ఆవేదన వ్యక్తంచేశారు.

ఎల్ఐసీ ప్రయివేటీకరణ ఎందుకు ?

దేశంలో అడ్డగోలుగా ప్రయివేటీకరణ కొనసాగుతున్నది. గుడ్డి ఎద్దు చేన్లో పడ్డట్టుగా సాగుతున్నది. రైళ్లు, విమానాలు, పోర్టులు, రోడ్లు, రైల్వేస్టేషన్లు పోయాయి. ప్రైవేటు రైళ్లు వస్తున్నాయి. చివరికి ఎందుకు ఎల్ఐసీని ప్రైవేటీకరణ చేయాలి. కేంద్ర బడ్జెట్‌కు మించి ఆస్తులు ఉన్నాయి. రూ. 42లక్షల కోట్ల నుంచి, 45లక్షల కోట్ల వరకు లావాదేవీ లు చేస్తున్న ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ అది. ఎల్ఐసీ భారతీయ ఆత్మ, దానీ మీద అంత నమ్మకం. ఎందుకు అమ్మాలి ? ఎంత మంది అడిగినా దీనికి సమాధానం చెప్పరు. దీన్ని ఏమనుకోవాలి. 'సోషలైజేషన్ ఆఫ్ లాసెస్.. ప్రైవేటైజేషన్ ఆఫ్ ప్రాఫిట్' ఇది మోడీ అనుసరిస్తున్న విధానం. ఇది ఏమాత్రం సరికాదు. ఇండియన్ ఎయిర్ లైన్స్ ప్రైవేటు కంపెనీ. టాటాలకు చెందిన కంపెనీ. 1948లో కొద్దిగా 49శాతం కొనుగోలు చేసి.. 1953లో నెహ్రూ నాయకత్వంలోని ప్రభుత్వం టాటాల నుంచి తీసుకొని ఇండియన్ ఎయిర్‌లైన్స్‌ను ప్రభుత్వరంగంలోకి తీసుకువచ్చింది. ఇప్పుడు దాన్ని తిరిగి టాటాలకు ధారాదత్తం చేశాడు మోడీ. ప్రభుత్వం పరిపాలన చేయకపోతే ఎలా అని అభిప్రాయపడ్డారు.

అప్పుల్లో మోడీ ఘనుడు

అప్పులు చేయడంలో మోడీని మించిన ఘనుడు లేడని సీఎం కేసీఆర్ విమర్శించారు.కాంగ్రెస్ పరిపాలనలో వార్షిక వద్ధి రేటు 6.8 శాతం ఉండేది. బీజేపీ హయాంలో 2014-23 వరకు 5.5శాతానికి వచ్చింది. ఇది పెరుగుదలా? తగ్గుదలా? కాంగ్రెస్‌ది అంతులేని భావదారిద్ర్యం. ఇప్పుడు ఈ బాధ మాపై పడ్డది. ఈ విషయంపై పార్లమెంట్‌లోనూ ఎవరూ మాట్లాడడం లేదు. యూపీఏ పాలనలో 24 శాతం గ్రోత్‌రేటు ఎక్కువ. 2004లో యూపీఏ అధికారంలోకి ఉన్నప్పుడు జీడీపీకి అప్పుల శాతం 66.7 శాతం ఉండేది. మన్మోమోహన్ పాలన ముగిసే సరికి 52 శాతానికి తగ్గిపోయింది. దాదాపు 14శాతం మన్మోహన్ సింగ్ అప్పుల శాతాన్ని తగ్గించారు. ఇంత పెద్ద మాటలు మాట్లాడే మోడీ హయాంలో 2014 నుంచి ఇప్పటి వరకు చూస్తే.. 56.2శాతానికి అప్పులు పెరిగాయి. మోడీ ఇంకా ఎవరిపై ఫీంకారాలు, హీంకారాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

రేషన్ డీలర్‌తో దేశ ఆర్థికమంత్రి కొట్లాట

సువిశాల భారతదేశానికి ఆర్థిక మంత్రి.. కామారెడ్డి జిల్లా రేషన్ దుకాణంలో మోడీ ఫొటో పెట్టలేదని డీలర్‌తో కొట్లాడారని సీఎం కేసీఆర్ విమర్శించారు. డీలర్‌తో దేశ ఆర్థికశాఖ మంత్రి కొట్లాడుతరా? ఏం గొప్పదనం సాధించారని మోడీ ఫొటో పెట్టాలి? మెడికల్ కాలేజీ అడిగితే ఇవ్వలేదు. 300 ఎకరాలు ములుగు వద్ద జాగా ఇచ్చి ఐదేండ్లయింది. పార్లమెంట్ ఎంపీలు గిరిజన యూనివర్సిటీ గురించి అడిగితే మీ రాష్ట్ర ప్రభుత్వం సమాచారం ఇవ్వలేదని అంటున్నరు. ఇంతకన్నా అన్యాయం ఉంటదా ? అని అన్నారు.

నోట్లపై మోడీ చెప్పింది.. చేసింది వేర్వేరు

నోట్లు రద్దు సమయంలో ప్రధాని మోడీని వ్యక్తిగతంగా కలిశాను. ఆయన చెప్పింది వేరే.. చేసింది వేరు. ఆయన చెప్పిందాన్ని బట్టి నేను నమ్మి సమర్థించా. నల్లధనం పోతది, డిజిటల్ కరెన్సీ వస్తది.. టెర్రరిస్టులకు పైసలు దొరకకుండా ఉంటది అని ఎన్నో చెప్పారు. కానీ, డిమానిటైజేషన్‌కు ముందు 11-16లక్షల కోట్ల కరెన్సీ చెలామణి ఉంటే.. ప్రస్తుతం 32.43లక్షల కోట్లు కరెన్సీ చెలామణిలో ఉంది. మోడీ పాలనలో ఏ విధానం సక్సెస్ అయ్యింది. మాకు మందబలం ఉంది కాబట్టి.. ఏదిపడితే అదే మాట్లాడుతం, జైల్లో వేస్తాం అంటే ఎంత వరకు సమంజసం. కానీ, ఏ ప్రధానీ రైలును ప్రారంభించలేదు. ఎన్నిసార్లు వందేభారత్ రైలును ప్రధాని ప్రారంభిస్తారు ? ఇప్పటికే 14 సార్లు ప్రారంభించారు. ఇంతకన్నా ఘోరం ఉంటదా? దేశంలో జనాభా గణన ఎందుకు చేపట్టడం లేదని సీఎం కేసీఆర్ కేంద్రాన్ని ప్రశ్నించారు. దీని వెనుక కారణం ఏంటీ? అని నిలదీశారు. '140 సంవత్సరాలుగా ఏ ఒక్కసారీ జనాభా గణన ఆగలేదు. రెండుసార్లు ప్రపంచ యుద్ధాలు వచ్చినా జనాభా గణన ఆపలేదు. దానికి ఉండే ప్రాధాన్యం దష్ట్యా ఎప్పటికప్పుడే జరిగేది. గణన జరిగితే దేశం పరిస్థితి, ప్రజల పరిస్థితి తెలుస్తుంది. గణన చేపడితే వాళ్ల బండారం బయటపడుతుందని జరపడం లేదు. కుల గణన చేపట్టాలని బీసీ కులాలు అడుగుతున్నయ్.. ఎందుకు లెక్కించడం లేదు. ఎస్సీలు 15శాతం అని చెప్పారు.. అది ఇప్పుడు 16.50శాతం నుంచి 17 శాతాన్ని మించిపోయింది. కొన్ని రాష్ట్రాల్లో 19శాతం దాటిపోయిందని చెప్పారు.

దేశానికి ఉన్న లక్ష్యం ఏంటీ..?

ఇప్పటికీ దేశానికి ఉన్న లక్ష్యం ఏంటీ ? ఎటు వైపు ప్రయాణిస్తున్నాం. లక్ష్యం లేని సమాజం, లక్ష్యం లేని దేశం ఎటు వైపు వెళుంది. ఏమైనా చేసి ఎన్నికలు గెలువడమేనా లక్ష్యం. మన పిల్లలు ఇవాళ మెక్‌డోనాల్డ్‌కు వెళ్లి బర్గర్, సబ్‌వేకు వెళ్లి పిజ్జా తెచ్చుకుంటా అంటున్నరు. ఫుడ్ పాలసీ తీసుకువచ్చి అమలు చేస్తే ప్రపంచంలోనే అత్యధిక అద్భుతమైన ఫుడ్ ప్రాసెసింగ్‌గా ఉండాలి. అందుకే బీఆర్ఎస్ పార్టీకి 'అబ్‌కీ బార్ కిసాన్ సర్కారు' స్లోగన్ పెట్టినం అని అన్నారు.

ప్రభుత్వం కూడా అప్పుల్లో ఉంది... మీరెలా జీతాలు పెంచుకున్నారు?

మంత్రి పువ్వాడకు టీఎస్‌ఆర్టీసీ జేఏసీ ప్రశ్న

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ లాభాల్లోకి వస్తేనే కార్మికులకు వేతనాలు పెంచుతామని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు టీఎస్‌ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ చైర్మెన్ కే రాజిరెడ్డి, కన్వీనర్ వీఎస్ రావు, కో కన్వీనర్ కత్తుల యాదయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రూ.లక్షల కోట్లు అప్పుల్లో ఉన్నదనీ, మరి దాన్ని ఏం చేద్దామని ప్రశ్నించారు. రాష్ట్ర ఆవిర్భావ సమయంలో ప్రభుత్వానికి ఉన్న అప్పు కేవలం రూ.60వేల కోట్లు మాత్రమేననీ, ఇప్పుడు ఆ అప్పు రూ.4 లక్షల కోట్లకు చేరిన విషయాన్ని గమనించాలని ఆదివారంనాడొక పత్రికా ప్రకటనలో సూచించారు. అప్పులు చేసి మరీ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు జీతాలు ఎలా పెంచుకున్నారని అడిగారు. ఆర్టీసీ కార్మికులకు రెండు వేతన సవరణలు పెండింగ్‌లో ఉన్నాయనీ, రాష్ట్రంలో ఏ ఉద్యోగికైనా ఇలా ఉన్నాయా అని ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికలప్పుడు మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు గుర్తు లేవా అని అడిగారు. సంస్థలోకి ప్రయివేటు ఎలక్ట్రిక్ బస్సులు, స్లీపర్ బస్సుల వల్ల ఆర్టీసీలో డ్రైవర్, కండక్టర్, మెకానిక్, శ్రామిక్‌లు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టం అమల్లోకి వస్తే, 15 లక్షల కి.మీ తిరిగిన బస్సులను తుక్కుగా మార్చాలనీ, ఇలా చేయడం వల్ల సంస్థలో మూడు వేల బస్సుల సంఖ్య తగ్గుతుందని వివరించారు. కొత్త బస్సులు కొనడానికి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. బడ్జెట్‌లో ఆర్టీసీకి కేటాయించిన రూ.1500 కోట్లు బస్‌పాస్ రీయింబర్స్‌మెంట్ డబ్బు తప్ప, అదనంగా ఏమిచ్చారని అడిగారు. సంస్థకు ఇచ్చిన ప్రభుత్వ గ్యారెంటీ రుణాలను వడ్డీలతో సహా తీర్చాల్సింది యాజమాన్యమేననీ స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లోనూ రూ.1,500 కోట్లు కేటాయింపులు చూపి, సంస్థకు కేవలం రూ.600 కోట్లు మాత్రమే ఇచ్చారనే విషయాన్ని గమనించాలని చెప్పారు. బడ్జెట్‌లో రెండు శాతం నిధులు కేటాయించాలని జేఏసీ డిమాండ్ చేస్తుంటే ఎందుకు పట్టించుకోవట్లేదని అడిగారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి : తపస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) ఏర్పాటు చేయాలని తపస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏబీఆర్‌ఎస్‌ఎం అధ్యక్షులు జేపీ సింగాల్, ప్రధాన కార్యదర్శి శివానంద్ జీమీలను తపస్ ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ఆదివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని కోరారు. ఎన్‌ఈపీ-2020 ప్రకారం ప్రాథమిక విద్య మాతృభాషలో ఉండాలని తెలిపారు. దాన్ని ఉల్లంఘించి రాష్ట్ర ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ కింద లేనందున రెగ్యులర్ వేతనం పొందడం లేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు.

317 జీవో టీచర్ల దరఖాస్తులు 2,866

- సమర్పణకు రేపటి వరకు అవకాశం

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

హైకోర్టు ఆదేశాల ప్రకారం 317 జీవో ద్వారా వేరే జిల్లాకు బదిలీ అయిన ఉపాధ్యాయుల నుంచి ఆన్‌లైన్‌లో ఆదివారం నుంచి దరఖాస్తులను పాఠశాల విద్యాశాఖ స్వీకరించింది. మొదటి రోజు రాష్ట్రవ్యాప్తంగా 2,866 మంది ఉపాధ్యాయులు బదిలీల కోసం దరఖాస్తు చేశారని విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవ సేన ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 195, ఖమ్మం లో 176, కరీంనగర్‌లో 158, హన్మకొండలో 144, మహబూబ్‌నగర్‌లో 142, అత్యల్పంగా జోగులాంబ గద్వాల జిల్లాలో 18 మంది దరఖాస్తు చేశారని వివరించారు. వాటి సమర్పణకు ఈనెల 14వ తేదీ వరకు అవకాశముందని పేర్కొన్నారు. అయితే ఆ టీచర్లకు పూర్వ జిల్లా సర్వీసును పరిగణనలోకి తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఉపాధ్యాయ బదిలీలకు గతంలో 59,909 దరఖాస్తులొచ్చాయి.

దుఃఖపు భూకంపం

మనిషికే కాదు
భూమికి కూడ చెక్కరొస్తది
అతిసారాలాగనో
క్యాన్సర్ లాగనో కరోనా లాగనో
నీరసమయ్యో
అప్పుడప్పుడు
మనిషిలా భూమికూడ తూలిపడుతది

ఉంటుంటేనే మనిషి కిందపడినట్లు
భూమికూడ పల్టీపడ్డది
పేకమేడల్లా కూలిపోయిన భవంతులు
కాగితాల్లా చినిగిపోయిన రోడ్లు
కూలిపోయిన కొండలు గుట్టలు
పెంటకుప్పలైపోయిన మనుషులు
ఊర్లు స్మశాన వాటికలై రోదిస్తున్నయి
భూమంతా దుఃఖం దుఃఖపు భూకంపం

కళ్లముందటే
ఫిరంగిలా దూసుకొచ్చిన ఉత్పాతం
శిథిలాల కింద కొనవూపిరిలో ప్రజలు
కాళ్ళు రెక్కలు తెగిపోయి
నోట మాటల్లేని మౌనాలు
క్షతగాత్రుల ఆర్తనాదాలు

తుపాకులు
బాంబులు యుద్ధాలతో
తెల్లారే కర్కశ మనస్తత్వాలకు
భూకంపాలు ఒక హెచ్చరిక

కన్నీళ్ళెంత ఉప్పుగా ఉంటాయో తెలిపింది
నీటి కత్తికీ ఒడ్డు తెగిపోయినట్లు
నేల గుండెల్ని కోసేసిన మహా విలయం

చెట్టు కూలే చెలెమె పూడిపాయే
కట్టెపుల్లల్లా బతుకులు విరిగిపాయె
రేపటికే తోవెట్ల? జీవాలకు ఊపిరెట్ల?
బిడ్డలకు పాలెట్ల పశువులకు గ్రాసమెట్ల
భూమి నాదే అన్న మనిషికే మిగిలిందెంత

ఆకాశమెత్తు భవనాలు
భూమికి అతిబరువన్నది ఎప్పుడు తెలిసేది
భూమిని పీక్కతినకండి
భూమిని కాపాడు
భూమి నిన్ను కాపాడుతది

(టర్కీ సిరియా భూకంప మృతులకు కన్నీటి నివాళులు)

- వనపట్ల సుబ్బయ్య, 9492765358

వంద ఏండ్ల మాలపల్లి - ఒక ఉత్తేజం




- పంతంగి శ్రీనివాసరావు, 9182203351

ఖచ్చితంగా వంద సంవత్సరాలు.. ఆ రోజుల్లో పెద్ద సంచలనం.. ఉన్నవ లక్ష్మీ నారాయణ 'మాలపల్లి' నవల. ఈ నవల నేటికీ సాహిత్యాభిమానులనూ అలరించటానికి కారణం, నవలలోని పాత్రల సజీవత్వం. మానవుడు ఎన్నెన్ని సంఘర్షణలకు లోనవుతాడో, ఆయా పాత్రల ద్వారా రచయిత వివరించిన విధానం ఎంతో ఉత్తేజభరితంగా వుంటుంది. ఈ నవల 1922 ప్రథమ ముద్రణ నాటికి మనం బ్రిటీషు దాస్య శృంఖలాల కిందనే మగ్గుతున్నాం. ఎన్ని ముద్రణలు పొందినదో, వివరాలు లేకపోయినా, ఈ వంద సంవత్సరాలలో చాలా ముద్రణలు పొంది వుండవచ్చు. ఈ నవలకు ముందుగా 'మాలపల్లి'తో పాటు 'సంగ విజయం' పేరు కూడా నిర్ణయించుకుని, చివరగా 'మాలపల్లి' నే ఖరారు చేసినట్లు రచయిత తన పరిచయంలో పేర్కొనటం గమనించవచ్చు.

'మాలపల్లి' నవలలో పట్టుదలలు వున్నాయి. మొక్కవోని ఆత్మవిశ్వాసంతో పోరాటం చేస్తే విజయం తథ్యమనే సందేశం వుంది. మానవ బలహీనతలూ వున్నాయి. ఒక 'మాలదాసరి' అనేది అట్టడుగు కులం అనే భావన. ఆనాటి అగ్రకుల అతిశయం ప్రధానంగా వుంది. మాలదాసరి అనే పంచమ కులానికి చెందిన ఒక ఇంటి పెద్ద రామదాసు. తన సర్వస్వాన్ని కోల్పోయినా, స్థిత ప్రజ్ఞుడిగా తన భావోద్రేకాలను అణచుకున్న విధానం గురించి, ప్రధానంగా వివరించిన ఈ నవల ఆసాంతం ఆలోచింపజేస్తుంది. అందుకే 'మాలపల్లి' నవల చెరిగిపోని సజీవ చిత్రిక నేటికీ.

అలాగే, నిమ్న జాతుల పట్ల అగ్రకులాల అహంకారంతో పాటు, అదే అగ్ర వర్ణానికి చెందిన రామానాయుడు అనే వ్యక్తి సంగంలో ప్రధానపాత్ర వహించడం ఈ నవలలో ప్రధానంగా వివరించబడింది. రామదాసు కాలక్రమేణా, అనేక కష్టాలు, నష్టాలు ఎదుర్కొని, తన కుటుంబం మొత్తాన్ని కోల్పోయినా 'ధర్మం' ప్రకారం యోగేంద్రుడుగా అవతరించిన విధానాన్ని రచయిత చాలా గొప్పగా చెప్పాడు.




ఒక విధంగా మాలపల్లి నవల రామదాసు జీవన ప్రయాణం. అతని జీవన పయనంలో ఎన్నో ఆర్తితో నిండిన ఘటనలు, ఆస్తికవాదంలో వున్న డొల్లతనాన్ని కూడా ఈ నవలలో ప్రశ్నించటం జరిగింది. రామదాసు కూతురు జ్యోతి, తన అంతర్మథనంతో 'దేవుడి గుడిలోకి రానీయరు... దేవుడి గుడిలోకి మనం ప్రవేశించాలంటే దేవుడి పేరిట మనమే గుడి కట్టాలా' అని. సమాధానం లేని ప్రశ్న తల్లి మాలక్ష్మిని అడుగుతుంది. అంటరానితనం, వివక్ష, విచక్షణా జ్ఞానాన్ని పాతర వేస్తే ఆయా పాత్రలమధ్య ఎటువంటి ఆలోచనలు రేకెత్తుతాయో కదా! అనిపిస్తుంది.

'మాలపల్లి' నవలలో ఒక పురాతనమయిన శక్తి దేవాలయం గురించి రచయిత చెప్పిన విధానాన్ని తరచిచూస్తే, ఆనాడు కూడా శిల్ప కళల గురించి, శిల్పుల పని తనాన్ని గురించి సామాన్యజనంలో కూడా ఎటువంటి పరిశీలనాత్మక చర్చ జరిగిందో కదా అని అనిపిస్తుంది.

'మాలపల్లి' నవలలో రామదాసు రెండవ కుమారుడు 'సంగమదాసు' విప్లవభావాలు కలవాడు. ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకున్నవాడు. ఒక విధంగా కూలి జనాల సమ్మెలకు నాయకత్వం వహించి, అగ్రకులానికి చెందిన చౌదరికి కంటగింపుగా మారిన వ్యక్తి. అతడొక శక్తిగా భావించబడినవాడు. పస్తులుండయినా, సమ్మెలకు దిగాలని, తమ తమ హక్కులను కాపాడుకోవాలని జనులకు జాగృతం చేసే పాత్ర సంగమదాసుది. దేవుడి ఉనికినే ప్రశ్నించే హేతువాద దృక్పథం అతనిది.

రామదాసు కుటుంబ బాంధవ్యాల త్యాగశీలన గురించి ఎంతో గొప్పగా చెప్పాడు ఈ రచయిత. ఎన్ని కష్టాలు వచ్చినా భీతి చెందని వ్యక్తుల సమూహంలా రామదాసు స్వగ్రామం మంగళాపురంలోని నల్లమోతు వారి కుటుంబానికి చెందిన అగ్రకులస్థుడు రామన్న చౌదరికి ఒక మనస్తత్వం. చౌదరి దాష్టీకాన్ని, అతని అత్యాశను, అతని పీడనను విలనిజంగా రూపుదిద్దిన రచయితనే, చౌదరి కుటుంబానికి సంబంధించిన, స్వయాన అతని కుమారుడు రామానాయుడును గంజాయి వనంలో తులసి మొక్కలా చిత్రిక కట్టాడు. ఒక మానవత్వం కలిగిన, బాధ్యత గల పౌరుడిగా అతని వ్యక్తిత్వాన్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్ళాడు ఉన్నవ.

తండ్రి బాటన ఎప్పుడూ నడవలేదు రామానాయుడు. అందుకే చౌదరి భార్య, రామానాయుడి తల్లి తన అభిప్రాయాన్ని కుండ బద్దలు కొట్టినట్లు వెల్లడిస్తుంది. చౌదరిని ఉద్దేశించి... 'తండ్రి మాలవాడిని మిద్దెలో పెడితే, కొడుకు మేడ మీద పెట్టాడు' అని., కూలిజనాన్ని చైతన్యపరచిన సంగమదాసు కనీస కూలి గురించి వాదిస్తూ చౌదరి మానవత్వాన్ని తట్టిలేపే ప్రయత్నంచేస్తే దానికి చౌదరి జవాబు చాలా కఠినంగా వుంటుంది. 'నువ్వు శ్రీరంగ నీతులు ఇన్ని చెపుతావు కానీ కూలి వాడికి కడుపు నిండా అన్నముంటే పని చేస్తాడటోయ్.. ఒక పక్క కాస్త కాలుతుంటే పనికోసం దేవులాడుతాడు కానీ, కడుపు నిండితే పని మట్టే.. నీకేమి తెలుసు, పిల్లకాకివి...' అని అంటారు.



చౌదరి దృక్పథ:లో కూలి వాళ్ళు అలగాజనం. మాలకులం అంటే 'వివక్ష'. అటువంటి ఇంట మట్టిలో మాణిక్యంలా రామానాయుడు తండ్రి దృష్టిలో ఆ అలగా జనపు సంగానికే వత్తాసు పలుకుతూంటాడు. ఆ రోజుల్లో సైతం 'ఆంగ్ల' విద్యను ఆరోగ్యకరంగా భావిస్తూ, అదే నాగరికమని తలచిన జనులుండారని అర్థమవుతోంది.

తండ్రి చౌదరి కూలి పనులలోనూ వివక్ష చూపటం రామానాయుడును బాధిస్తుంది. వందేళ్ళ క్రితం ఉద్యమాలలోనే వర్ణ విభజనమనే మహా సౌధం శిథిలమయిందిగా, ప్రభుత్వం పరాధీనం కాగానే క్షత్రియ వృత్తులు కనుమరుగయినవిగా క్షత్రియులు ఎవరికి వారు తమకునచ్చిన వృత్తులలో నిమగ్నమయినట్లుగా ఆనాటి కాలమాన పరిస్థితులను సందేశాత్మకంగా వివరించిన విధానం రచయిత నేర్పుకు ప్రతీక. కూలీవాడు సహితం, తన ఓటిచ్చి ప్రభుత్వాన్ని నడపటమే ఉత్తమ పాలనా మార్గంగా, ఆనాటి ప్రభుత్వ ధర్మం చెప్పిందని ద్యోతకమవుతోంది.

జీవితంలో, జీవనంలో అనేక పార్శ్వాలు, భావోద్రేకాలు ఇంకా మొక్కవోని ఆత్మవిశ్వాసం విజయంసాధించటం, మరెన్నో వాటిని సృజించింది ఈ 'మాలపల్లి' నవల. కోపతాపాలను సహించటం, వివక్షను ఎదుర్కొవటం, సహనశీలత గురించి ఆసాంతం పలు సందేశాలకు జవాబుదారీగా నిలిచింది ఈ 'మాలపల్లి' నవల. ఒక విధంగా ఈ నవలకు కథా నాయకుడు అట్టడుగు జాతికి చెందిన 'రామదాసు'. వంద సంవత్సరాలు గతించినా ఈ 'మాలపల్లి' నవల ఎన్నో ఆలోచనలను రేకెత్తిస్తుంది. అభ్యుదయం అంటే ఏమిటో తెలుపుతుంది. ఎన్ని కష్టాలు వచ్చినా, మౌనంగా అన్నింటినీ ఎలా భరించాలో వివరిస్తుంది ఈ నవల.

సంగమదాసు తన ఉపన్యాసములలో అతి మేధాశక్తి ప్రదర్శించిన విధానం సహజంగానే వుంది. ధనిక ప్రభుత్వం అట్టడుగు వర్గాల వారికి, ఎలా పీడనగా తయారయిందో, ఆ స్థితిని మార్చుకుని 'అలగాజనం' ఎలా తమ పంథాను ఎన్నుకుందో వివరిస్తూ, అంతర్జాతీయంగా నెలకొన్న స్థితిగతులను సంగమదాసు భావనల ద్వారా వివరింపచేసిన విధానం ఆలోచనాత్మకంగా వుంటుంది. అమెరికా, ఫ్రాన్సు దేశాలలో క్షత్రియ వర్గమూ, మత పీఠములూ పూర్తిగా నశింపచేసి ప్రజా ప్రభుత్వాలు ఏర్పాటు చేయటానికి బహు ప్రయత్నాలు జరిగనవనీ, ఇటలీ దేశములో ధనికుల యంత్రాగారాలు కూలీలు స్వాధీనపరచుకుని చివరకు ఉభయులూ రాజీ పడ్డారనీ, రష్యా దేశంలో (సోవియట్) పంచాయతీ ప్రభుత్వం స్థాపింపబడినదనీ, వీరి ఉద్యమానికి బోల్షె విజయమనే విశేష జనుల అభిప్రాయమని అర్థం చెప్పాడు. ప్రజాప్రభుత్వాలు ఆ విధంగానే నెలకొనాలని వాంఛించాడు.

సమసమాజస్థాపన జరగాలంటే, కొందరు అన్నవస్త్రాలు లేక మలమలమాడటం, మరికొందరు భోగములలోనూ, దుర్వసనములలోనూ తూగటం తగదని, సృష్టిలో వున్న వస్తు భాండారం అనుభవించటానికి అందరకూ సమాన హక్కు వున్నదనీ, ఆనాటి నూతన ధర్మకర్త లెనిన్ సిద్ధాంతాలను బహుళ ప్రచారం గావించటానికి, విప్లవపంథాలో పయనించింది ఈ నవల. చౌదరి అహాన్ని ప్రశ్నించిన సంగమదాసును, చౌదరి హతమార్చిన విధానం, తాను చేసిన హత్యను కప్పి పుచ్చుకోవడానికి వివిధ మార్గాల ద్వారా అతను ప్రయత్నించిన విధానంలో సఫలమయినా, బతుకు భయభయంగానే గడపటం, నేటి వర్తమాన పరిస్థితులకూ దర్పణం పడుతోంది.

ఈ 'మాలపల్లి' నవల స్వాతంత్ర్యానికి పూర్వం, బ్రిటీషు వారి పాలనలో రచింపబడినందున, ఆ ప్రభుత్వం ఈ 'మాలపల్లి' నవలను నిషేధించింది. అందుకు కారణం, ఈ నవలలో రూపుదిద్దబడిన తిరుగుబాటు బావుటాను ఎగరవేసిన పలు పాత్రలు, కార్మికోద్యమాలు చేసేవారిని సెటిల్‌మెంట్లకు తరలిచటం, అక్కడ నుంచి వారికి వివిధ కారాగృహాలకు తరలించటం, అక్కడ పారిశుద్ధ్య, పాయి ఖానా దుర్భర స్థితులు ఎంతో సవివరంగా వివరించాడు రచయిత. రామదాసు కూతురు జ్యోతి, అప్పాదానుల ప్రణయం, బ్రిటిషు ఉద్యోగి పోలు బారి నుంచి తప్పించుకోడానికి జ్యోతి బలవన్మరణానికి పాల్పడటం, అది భరించలేక అప్పాదాసు సహగమనం, ఆ వాగులోనే చేయటం గురించి హృదయ విదారకంగా వివరించాడు రచయిత.

'మాలపల్లి' నవలలో మరో ప్రధాన పాత్ర తక్కెళ్ళ జగ్గడిది. రాబిన్‌హుడ్ వంటి పాత్ర ఇది. అక్రమార్జనా పరుల, ధనికుల గృహాలపై, వాణిజ్య సముదాయాలపై, తన పటాలంతో దాడి చేయటం జగ్గడు పాత్ర స్వరూపం. అతను బ్రిటీషు వారికి, భీకర పోరాటంలో, పోరాట పటిమ చూపి, క్షతగాత్రుడుగా దొరికిపోయాక, రామదాసు పెద్దకొడుకు వెంకటదాసే తక్కెళ్ళ జగ్గడుగా తేలుతుంది. ఇటు కారాగారాల జీవితం ఆనాడు ఎలా వుండేదో, సవివరంగా వివరించిన రచయితనే, కారాగారాలలోని రాజకీయాల గురించి కూడా విశ్లేషనాత్మకంగా తెలియచెప్పాడు.

రామదాసుతో పాటు చెరసాల జీవితం అనుభవించిన, అతని భార్య మాలక్ష్మమ్మ కూడా మరణించడంతో, యావత్తు కుటుంబాన్ని కోల్పోయిన రామదాసు జీవితంలో ఒంటరితనం ఆవహించుకుంటుంది.

భారతదేశానికి స్వరాజ్యం వచ్చిన తరువాత, రాజకీయ ఖైదీలందరూ కారాగారాల నుంచి విడుదల అవుతారు. దేశంలో పలు మార్పులు సంభవిస్తాయి. పలు చట్టాలు రూపొందుతాయి.

శాశ్వత కార్యక్రమాలకు సిద్ధమైన రామదాసు, రామానాయుడు 'విజయ కళాశాల' నిర్మించి గురుకులంగా మారుస్తారు. రామదాసు మౌనిగా రూపాంతరం చెందుతాడు. పలువురు తమ తమ భూ విరాళాలను ప్రకటిస్తారు. ఈ విధంగా 'మాలపల్లి' నవలనకు 'సంగవిజయం' అనే పేరు కూడా తగినదే. బహుజనులు జనజీవన స్రవంతిలో భాగమవుతారు. తరతమ బేధాలకు అతీతంగా జనులొక్కటిగా జీవనం గడపసాగారు. ఎన్నో చట్టాలు వచ్చాయి. సంస్కరణలు ప్రజల జీవితంలో మమేకం అయినాయి. కార్మికోద్యమం ఘన విజయం సాధించింది. అందులో ముఖ్యమైనది ఫ్యాక్టరీ చట్టం 'గిర్నీ' కూలీల చేత రోజూ ఎనిమిది గంటల కంటే ఎక్కువగా పని చేయించకూడదనేది కఠిన నిబంధన.

జీవితంలో, జీవనంలో అనేక పార్శ్వాలు, భావోద్రేకాలు ఇంకా మొక్కవోని ఆత్మవిశ్వాసం విజయం సాధించటం, మరెన్నో వాటిని సృజించింది ఈ 'మాలపల్లి' నవల. కోపతాపాలను సహించటం, వివక్షను ఎదుర్కొవటం, సహనశీలత గురించి ఆసాంతం పలు సందేశాలకు జవాబుదారీగా నిలిచింది. ఒక విధంగా ఈ నవలకు కథా నాయకుడు అట్టడుగు జాతికి చెందిన 'రామదాసు'. వంద ఏండ్లు గతించినా ఈ 'మాలపల్లి' నవల ఎన్నో ఆలోచనలను రేకెత్తిస్తుంది. అభ్యుదయం అంటే ఏమిటో తెలుపుతుంది. ఎన్ని కష్టాలు వచ్చినా, మౌనంగా అన్నింటినీ ఎలా భరించాలో వివరిస్తుంది.

అందుకే ఉన్నవ లక్ష్మీనారాయణ గారి నవల 'మాలపల్లి' సాహితీ ప్రపంచంలో నేటికీ సజీవంగా వున్నది. శతాబ్దం తరువాత కూడా.. 'మాలపల్లి' నవలా సాహిత్యం బ్రిటీషు ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగా మారి, నిషేధపు టుత్తర్వులు జారీ చేయబడినాయంటే 'కలం' 'బలం' ఎటువంటిదో దిక్సూచీలా విశదమవుతుంది.

నివాళి



బహుముఖ కృషీవలుడు బాపురెడ్డి

ప్రముఖ కవి విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ జె.బాపురెడ్డి(87) మృతి సాహితీలోకంలో విషాదం నెలకొంది. సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం సిరికొండలో జులై 21, 1936లో జన్మించారు. కష్టపడి చదివి ఐఏఎస్ అధికారిగా ఉద్యోగం పొందారు. వరంగల్ జిల్లా కలెక్టర్‌గానూ పని చేసిన ఆయన ఆంధ్రప్రదేశ్ సంగీత అకాడమీ, సాహిత్య అకాడమీ సభ్యుడిగా మొదటి ప్రపంచ తెలుగు మహాసభల కార్యదర్శిగా, అనేక సాంస్కృతిక సంస్థలకు జాతీయ, అంతర్జాతీయ సహాయ, సహకారాలు అందించి వివిధ దేశాల్లో పర్యటించారు. పద్యం, గేయం, వచనం, విమర్శ, అనువాదం వంటి సాహితీ విభాగాల్లో రాణించారు. 1960లో వచ్చిన 'చైతన్య రేఖలు' బాపురెడ్డి తొలి కవితా సంపుటి. తరువాత 'రాకెట్టు రాయబారం', 'హృదయ పద్యం', 'బాపురెడ్డి గేయాలు', 'బాపురెడ్డి గేయ నాటికలు', 'శ్రీకార శిఖరం', 'నా దేశం నవ్వుతోంది', 'మనసులో మాట' వ్యాస సంపుటి, 'మన సౌదామిని', 'ఆత్మీయ రాగాలు', 'జీవన శృతులు' పద్య కవితా సంపుటి, 'అనంత సత్యాలు', 'పంచబాణా సంచా', 'పద్యాల పల్లకి', 'నవగీత నాట్యం', 'కవితా ప్రస్థానం'తో పాటు వివిధ దేశాల పర్యటనల సందర్భంగా యాత్రా కథనాలను పుస్తకాలుగా ప్రచురించారు. 'నాదేశం నవ్వుతోంది నందన వనంలా' వంటి వీరి లలిత గీతాలు ఇప్పటికీ రేడియో శ్రోతల చెవుల్లో తిరుగుతూనే ఉంటాయి. కవిగా ఆయన రాసిన 'ఎకనామిక్స్ సుందరి' మిక్కిలి ఖ్యాతి పొందింది. 1971లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి అవార్డు, 1987లో మైకేల్ మధుసూధన దత్తు అవార్డు, 1989లో 'మన చేతుల్లోనే వుంది' గ్రంథానికి తెలుగు విశ్వ విద్యాలయం వారి ఉత్తమ వచన రచన పురస్కారం, గౌరవ డాక్టరేటులు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సాహిత్య అకాడమీ, తెలంగాణ ప్రభుత్వం దాశరథి సాహిత్య పురస్కారాలు అందుకున్నారు. అనారోగ్యంతో బాపురెడ్డి ఈ నెల 8న హైదరాబాద్‌లో కన్నుమూసిన బాపురెడ్డికి నివాళులు..



మన కాలం గొప్ప కథకులు భమిడిపాటి

తెలుగు కథానిక స్రష్ట రెండు తెలుగు రాష్ట్రాల్లో సుప్రసిద్ధ కథకునిగా ఖ్యాతినొందిన భమిడిపాటి జగన్నాథరావు (89) ఫిబ్రవరి 6న హైదరాబాద్‌లో కన్ను మూసారు. 1934 డిసెంబర్ 1న కృష్ణాజిల్లా గుడివాడలో పుట్టిన ఆయన నాగపూర్ యూనివర్శిటీ నుంచి ఎం.ఏ. పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ పట్టా పొందారు. ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా పని చేసారు. 1950 - 60 మధ్య వీరి కథలు పాఠకుల్ని ఉర్రూతలూగించాయి. అడుగుజాడలు, మువ్వలు, పరస్పరం, చూపు, చిత్రనళీయం, అపరంజి పంజరం. అనుతాపం, అనురాగం, చేదునిజం, జాజిపూలు, జీవనరాగం, సముద్రం, లౌక్యుడు, రంగుల కల, వంతెన, వెన్నెల జల్లు, మంటల్లో జాబిల్లి, బొంగరం, బంతి, భావి పౌరులు, పాపం దీక్షితులు, దాహం, జీవితపు విలువలు లాంటి కథలు రాసారు. మానవసంబంధాలు సమాజంలో నీతి, విలువలు ప్రబోధించే ఆయన 3 కథా సంపుటాలను వెలువరించారు. 'భమిడిపాటి జగన్నాథరావు కథలు' యువ కథకులకు స్ఫూర్తినిస్తాయి. తనదైన కథా సాహిత్య ముద్రవేసిన భమిడిపాటికి నివాళులు.

- తంగిరాల చక్రవర్తి

సాహితీ వార్తలు

బహుజన మహిళా కలాలకు ఆహ్వానం

సి.పి.కె. పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో 'బహుజన మహిళా కలాలు' పేరుతో సంకలనం తీసుకురానున్నారు. ఇందుకు విద్య, సాహితీ రంగాలలో బహుజన మహిళలు ఎదుర్కొన్న సమస్యలు, సంతోషాలు, తాము కలం పట్టి కదం ముందుకు వేయడానికి ఎదుర్కొన్న ఒడిదుడికులు, జీవితానుభవాలను రాసి పంపవచ్చు. సీనియర్ రచయిత్రులతో పాటు, వెలుగులోకి రాని యువ బహుజన రచయిత్రులు కూడా తమ అనుభవాలను పంపవచ్చు. ఆసక్తి కలిగిన వారు వారి జీవిత విశేషాలను 4 పేజీలలో రాసి, రెండు ఫొటోలు జత చేసి సి.పి.కె. మహిళా కలాలు, 4- 39/a ఎల్లమ్మతోట, మేడ్చల్, తెలంగాణ - 501401 చిరునామాకు పంపవచ్చు. లేదా 9849793914, 7780740694 వాట్సాప్ నంబర్లకు కూడా పంపవచ్చు.

17న అఖిల భారత భాషా సాహిత్య సమ్మేళన్ సభలు

అఖిల భారత భాషా సాహిత్యసమ్మేళన్ జాతీయ మహాసభలు ఫిబ్రవరి 17భూపాల్ లయన్స్ క్లబ్‌లో జరగనున్నది. ముఖ్యఅతిథిగా మధ్యప్రదేశ్ విద్యావైద్యశాఖామంత్రి విశ్వాస్ సారంగ్, విశిష్ట అతిథిగా సంస్థ జాతీయ అధ్యక్షుడు డా.వీరేంద్రసింగ్‌లు హాజరవుతున్నారు. ఈ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇచ్చే భారత్ భాషా భూషణ్ అవార్డు తెలంగాణ సాహితీవేత్తలు రఘుశ్రీ, పుట్టపర్తి నాగపద్మిని ,డా.కే.రామకృష్ణలు అందుకోనున్నారు. లైఫ్‌టైమ్ లిటరరీ అవార్డును తంగిరాల చక్రవర్తి, జి.పద్మావతి అందుకోనున్నట్లు అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ తెలంగాణ శాఖ అధ్యక్షులు కాదారి సత్యమూర్తి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

సినీగీతాల ఆవరణంలో మత సామరస్యం, సామాజిక అంశాలు..



- డా. రూప్‌కుమార్ డబ్బీకార్
9908840186

తెలంగాణ సాహితి, నవంబర్ నెలలో 20, 21, 22 తేదీల్లో మూడు రోజుల పాటు లిటరరీ - ఫెస్ట్-2022 పేరుతో "పాటకు జేజేలు" అనే అంశంపై నిర్వహించిన సదస్సు ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది. ఇంత ఉత్సాహం గా, సందడిగా ఈ మధ్యకాలంలో ఏ సాహితీ సభ జరగలేదని చెప్పవచ్చు. ఈ సందర్భంగా కె. ఆనందాచారి ప్రధాన సంపాదకత్వంలో 'సినీగీతా వరణం' శీర్షికతో పుస్తకం తీసుకువచ్చారు. తెలంగాణ సాహితి పాటకు జేజేలు అన్నది..

కవులు వచ్చారు.. సినీ రంగం నుంచి గీత రచయితలు వచ్చారు.. ప్రజాగాయకులు, యువ గాయకులు హాజరయ్యారు.. పాటకు స్పందించే వారు.. అక్షరాన్ని ప్రేమించేవారు.. ప్రముఖులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు వచ్చారు. అందరికీ కాకున్నా కొందరిలోనైనా అసలు పాటకు, కవితకు తేడా ఏమిటి అన్న సందేహం, ఉద్విగ్నత ఎక్కడో ఓ మూల పుడుతుంది. తెలుసుకోవాలనే ఆ జిజ్ఞాస శ్రోతలకు ప్రేరణగా నిలిచిందని చెప్పవచ్చు. పాట, కవిత రెండూ సాహిత్య సృజనాత్మక కళారూపాలే. కవితను సాధారణంగా చదివి వినిపించవచ్చు, ఆలాపించవచ్చు. కానీ సినీపాట సంగీత స్వరాలకు అనుగుణంగా కూర్చబడాలి. పాటల సాహిత్యంలో సంగీతం సహచరిగా ఉంటుంది. ఏదో ఒక ప్రత్యేక సందర్భంలో కవి సమ్మేళనాలు జరుగుతూనే వున్నాయి. పాటలకు సంబంధించి ఎక్కడా సభలు, సమావేశాలు జరిగిన సందర్భాలు కానరాలేదు. అలాంటి సమయంలో పాటకు జేజేలు పలుకుతూ మూడు రోజుల సమావేశాలు జరపడమే గాక దాదాపుగా ఎనభై ఐదుగురు కవుల సినీ గీత రచనలను ప్రస్తావిస్తూ వారి సినీ సాహిత్య ప్రయాణాన్ని స్థూలంగా స్పర్శిస్తూ సినీగీతావరణం' తేవడం ప్రయాసతో కూడిన ఒక గొప్ప ప్రయత్నం. సినీ గీతాల గురించి తెలుసు కోవాలనుకునే భిన్న వర్గాల పాఠకులకు ఒక కరదీపికలాంటిది. ఈ ప్రస్తావనలో తొలి తెలుగు సినీగీత రచయిత చందాల కేశవదాసు నుంచి ఈనాటి సినిమాల గీత రచయిత తుమ్మూరి రామ్మోహనరావు వరకు వున్నారు.


ఈ మధ్య కాలంలో సాహిత్య సందర్భాలలో మత సామరస్యం మీద చర్చలు బాగా జరుగుతున్నవి. సీనియర్ సముద్రాల 'గృహలక్ష్మి'(1936) సినిమా కోసం సామాజిక చైతన్యాన్ని కలిగించి ఉద్యమాలలో మత సామరస్యాన్ని ప్రతిబింబించే విధంగా అప్పట్లోనే పాట రాశారు.

"వందే వందే భారత మాత
వర్ణ విభేదము కల్పితమైన
అందరు మానవులు ఒకటే అయినా
మాకీ కర్మలు తప్పదు
లేదు గీత
ముస్లిం హిందూ హరిజన మాత సమస్త జగతి శీత
మాలల మేలుకు ప్రాణము లేరా
దాస్య విమోచన మార్గమిదేరా
హరి జనసేవయే హరి సేవ రా!" .. అంటూ

అప్పటి నుంచి ఇప్పటి వరకు కొనసాగుతున్న కుల మత వివక్షలు కళ్ళకు కట్టినట్లు చూపారు సముద్రాల. అలాగే తాపీ ధర్మారావు మాలపిల్ల సినిమా కోసం రాసిన పాటను కూడా మనం చెప్పుకోవచ్చు.

'మాలలు మాత్రమే మనుషులు కారా!
భారత పుత్రులు లేరా!
ఏడు కోట్ల హరిజనులు తొలిగినా భేదము మతమని కనరా
మాలను కోసిన రక్తము రాదా? నీలో వున్నది పాలా!
ఈ భేదమేల సుజనులారా ..' మతం

కారణంగా మనుషుల మధ్య విభేదాలు పెరుగుతున్నాయని మనుషులు అందరు సమానమే నని ఆనాటికే చెప్పగలిగిన సామాజిక అవగాహన సినీ సాహితీ కారులకున్నదని తాపీ వారి పాట తెలుపు తుంది. సినిమా, సినిమా పాటలు సంగీతం ప్రధానంగా వినోదం కోసమేననేది కాదనలేని సత్యం. కానీ అప్పటి సినీ రచయితలు సామాజిక సమస్యలను, దేశ భక్తిని రంగరించి, మతసామరస్యాన్ని కూడా ప్రభోదించే సాహిత్యాన్ని తమ పాటల్లో చూపేవారు. అదే దారిలో సి.నారాయణరెడ్డి ప్రకృతికి లేని కులమత భేదాలు మనుషులకు ఎందుకు అని ప్రశ్నిస్తూ సామాజిక అంశాన్ని, సమాజంలోని అసమానతలను తన గీతాల ద్వారా వివరించారు.



'గాలికి కులమేది ఏదీ
నేలకు కులమేదీ..
వీరులకు ఎందుకు కుల భేదం
అది మనసుల చీల్చెడు మతభేదం' అనే ఈ

పాటలో పై విషయం మనకు అవగతమవుతుంది. వెలుగు నీడలు సినిమాలోని 'కల కానిది విలువైనది బతుకు కన్నీటి ధారలలోనే బలి చేయకు' అన్న శ్రీశ్రీ పాట వ్యక్తిత్వ వికాసానికి, మూర్తిమత్వాన్ని పరాకాష్టగా చూపేదిగా నిలబడుతుంది. ప్రకృతి నేపథ్యంతో కృష్ణశాస్త్రి సాహిత్యం, మనసు మూల సూత్రంగా వుంటూ సాగే మన సుకవి ఆత్రేయ పాటలు చెప్పుకోదగ్గవి. అలా ఒక్కొక్క కవి తనదైన ప్రత్యేక బాణీని, శైలిని, ముద్రను చిత్ర పరిశ్రమలో సుస్థిరపరుకున్నారు. విషయ విస్తృతితో వున్న ఈ పుస్తకం మొత్తం చదివితే మనకీ విషయం తెలుస్తుంది. వీటూరి, రాజశ్రీ, వేటూరి, సిరివెన్నెల, సుద్దాల అశోక్ తేజ ఇంకా ప్రజల గుండెల్లో నిలిచి వున్నది.పాటలు గుర్తున్నా పాటల రచయితలెవరన్న సంగతి చాలా మందికి తెలియదు. ఈ పుస్తకం చదివితే అద్భుత పాటలను సృష్టించిన అనేక సినీ కవుల గీతాల గురించి, వారి సినీ ప్రస్థానం గురించి చాలా విషయాలు తెలుసుకోవచ్చు. ఆనందాన్ని, ఆహ్లాదాన్ని, వినోదాన్ని కలిగించే ప్రేమ, విరహం, శృంగారం, భక్తి, విషాదం, హాస్యం, అల్లరి పెట్టే పాటలతో పాటు మత సామరస్యానికి, వ్యక్తిత్వ వికాసానికి పట్టం కడుతూ, దేశభక్తికి ప్రేరణగా, కుటుంబ వ్యవస్థకు, సామాజిక వ్యవస్థకు దిశా నిర్దేశం చేయగల, ఘన చరిత్ర గల అప్పటి సినీ సాహిత్యం నేటి వర్తమాన సమాజానికి కూడా అద్దం పట్టి చూపగలిగే సాహితీ విలువలతో ఉండడం తెలుగునేల గర్వించదగిన విషయం. అలాంటి కవులుండడం మన అదృష్టం. చందాల కేశవదాసు నుంచి ఇప్పటి తరానికి చెందిన సినీ గీత రచయితలు చరణ్ అర్జున్, శ్రీమణి, కృష్ణ చైతన్య ఇంకా పింగళి చైతన్య, విస్సైక లాంటి రచయిత్రులను పరిచయం చేశారు. వీరే గాక ఉత్సాహంగా అద్భుతమైన సాహిత్య సృష్టి చేస్తున్న యువ రచయితలు ఇంకా ఉన్నారు. వీరిపై వ్యాసా లకు సీనియర్ రచయితలతో పాటు పరిశోధక విద్యార్థులను కూడా ఈ ప్రయత్నంలో భాగస్వాములను చేయడం అభినందించదగిన విషయం.

వర్తమానంలోని మారుతున్న ఆధునికత, ఎదుగుతున్న శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి నేపథ్యంలో సరదాలు, వినోదాలు వెతుక్కునే దారిలో కొంత విలువల తగ్గిన సాహిత్యం రావడం సహజమే. వ్యాపార దృక్పథం ప్రధానమైనపుడు సాహిత్యం సన్నగిల్లడం జరుగుతుంది. సినీగీతాల ఆవరణంలో మతసామరస్యం, సామాజిక అంశాలే కాకుండా భిన్నమైన వస్తు వైవిధ్యాలను కూడా వ్యాస రచయితలు ప్రస్తావించారు. ఏది ఏమైనా అద్భుతమైన సినీసాహితీ సంపదను అందించిన ఘనత కవులది.

ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో తెర మీదకి వస్తారు. గద్దర్, వంగపండు, గూడ అంజయ్య వీరిది ఒక విలక్షణమైన విప్లవ పాయ. ఈ సంపుటిలో తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో సినీ సాహిత్యంలోకి ఎగిసి వచ్చిన అలలు గోరటి వెంకన్న, నందిని సిధారెడ్డి ఇంకా ఇతర యువ గాయకులున్నారు. హైద్రాబాద్‌లోని శాలిబండకు చెందిన రాచపల్లి ప్రభు రాసిన పాట **'నాంపల్లి టేషను కాడి రాజాలింగో రాజా లింగా రామరాజ్యం తీరూ జూడూ శివా శంభులింగా ...'** సమాజంలో పేరుకు పోయిన అవినీతిని దృశ్యం కడుతుంది. అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన భానూరి సత్యనారాయణ 'ఎర్ర మల్లెలు' సినిమా కోసం రాసిన పాటలు **'బంజారే బంజో ఓనారే బంజా ఓనారే ఆనారే ఓనారే బంజా'**, శ్రమ సౌందర్యాన్ని చూపుతుంది. **'ఎవున్నదక్కో ఎవున్న దక్కా ముల్లె సదురుకున్న ఎల్లిపోతా వున్నా..'** పాట

వర్తమానంలోని మారుతున్న ఆధునికత, ఎదుగుతున్న శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి నేపథ్యంలో సరదాలు, వినోదాలు వెతుక్కునే దారిలో కొంత విలువల తగ్గిన సాహిత్యం రావడం సహజమే. వ్యాపార దృక్పథం ప్రధానమైనపుడు సాహిత్యం సన్నగిల్లడం జరుగుతుంది. సినీగీతాల ఆవరణంలో మతసామరస్యం, సామాజికాంశాలే కాకుండా భిన్నమైన వస్తువైవిధ్యాలను కూడా వ్యాస రచయితలు ప్రస్తావించారు. ఏది ఏమైనా అద్భుతమైన సినీసాహితీ సంపదను అందించిన ఘనత కవులది. స్థూలంగానైనా అనేకుల వివరాలను, విషయాలను ఈ తరానికే గాక పాత తరం వారిని కూడా తిరిగి తమ జ్ఞాపకాల్లోకి మళ్లించిన 'సినీగీతావరణం' : సినిమా పాటల్లో సాహిత్యం - ఓ విశ్లేషణగా ఒక బృహత్కార్యాన్ని భుజాలకెత్తుకొని విజయవంతంగా సమాజానికి అందించిన తెలంగాణ సాహితికి, సినీ గీతావరణం సంపాదక బృందానికి అభినందనలు.

బాతులు తయారు చేద్దాం



కాగితాలతో అలంకరణలు మన చిన్నప్పటి నుండి చూస్తూనే ఉన్నాం. అప్పట్లో ఇంట్లో ఏ వేడుక జరిగినా కాగితాల కత్తిరింపుల మాలలే ఎక్కువగా ఇంటినిండా అలంకరించేవారు. మా ఇంట్లో మా పుట్టిన రోజులకు మా వరండా అంతా రంగు కాగితాలతో మురిసి పోయేది. ఏ పండుగైనా, వేడుకైనా రంగు కాగితాల తోరణాలే ముస్తాబు. స్కూళ్ళలో కూడా కాగితాన్ని మడతలు వేసి కత్తిరించే విధానాలు చూపిస్తూ చాలా మంది కళాకారులు వచ్చేవారు. వారు నిమిషాల్లో అందమైన తోరణాలుగా మారుస్తుంటే ఆశ్చర్యంగా పిల్లలంతా చూస్తుండేవారు. సినిమాహాళ్ళ దగ్గర కూడా ఇలాంటి కాగితాల కత్తిరింపులతోనే అలంకారం చేసేవారు. ఇళ్ళలో అంటే పెంకుటిళ్ళు గుడిసెలు ఉండేవి కదా! అందులో దూలాలకు ఈ కాగితాల కత్తిరింపులు ఎంత శోభనిచ్చేవో. పెండిండ్లకు సైతం కొందరు వీటినే ఉపయోగించేవారు. ఇళ్ళ మధ్యలో పెట్టుకునే తడికెలకు సైతం ఇలాంటి కాగితాలను అతికించేవారు. ద్వారాలకు, కిటికీలకు అతికిస్తే గాలికి ఊగుతూ వయ్యారాలు పోతుండేవి. పాత సినిమాలలో వీటి గొప్పదనం కనిపిస్తుంది.

రంగు కాగితాల హంగులు

కత్తెర, తెల్ల కాగితాలు దగ్గర పెట్టుకుంటే బాతును తయారు చేయవచ్చు. ఎ4 సైజులో ఉన్న కాగితాన్ని నిలువుగా మధ్యకు మడవాలి. ఇలా మడిచిన కాగితాన్ని కింద పెట్టుకుని పెన్సిల్‌తో బాతు బొమ్మను వెయ్యాలి. పొడుగ్గా ఉన్న కాగిత భాగమంతా బాతు రెక్కల వలె సన్నని గీతలు గీసుకోవాలి. ఇప్పుడు కత్తెర తీసుకొని బాతు బొమ్మలా గీసిన గీతల వెంట కత్తిరిస్తూ పోవాలి. ఇలా రెండు మడతల మీద బాతు ఆకారం వస్తుంది. ఇలా కత్తిరించాక మడత విప్పి ఈ కాగితాన్ని తిరగేసి మడత వేయాలి. ఇప్పుడు సన్నని చీలికలుగా వచ్చిన గీతలు తిరగేసిననపుడు ఉబ్బెత్తుగా వస్తాయి. ఇప్పుడు తల భాగంలో రెండుగా విభజింపబడి ఉంటాయి. కాబట్టి ఈ రెండు తలలను ఫెవికాల్‌తో అతికించి వేయాలి. చీలికలు, చీలికలుగా బాతు తోకలు వస్తాయి. తల భాగంలో ముక్కు భాగానికి ఎర్రని కాగితం కత్తిరించి అతికించాలి. అలాగే కన్ను కోసం గుండ్రని కాగితంపై నల్లని మచ్చ పెట్టి కన్ను భాగంలో అతికించాలి. పొడవుగా చీలికలుగా ఉన్న కాగితాన్ని గుండ్రంగా చుట్టి తల కింది భాగానికి తెస్తే శరీరం వస్తుంది. దీనికి గట్టిగా పిన్ను కొట్టాలి. చీలికల తోకల శరీరంతో, ఎర్ర ముక్కున్న బాతు తయారవుతుంది.

ఎర్రని గులాబీ

గులాబీ పువ్వు కోసం ఎరుపు రంగు, ఆకుపచ్చ రంగు కాగితాలు తెచ్చుకుంటే చాలు. ఇవి కొద్దిగా మందంగా ఉంటాయి. జినియా పూలకయితే పసుపు, నారింజ, వంగ రంగులు అయితే బాగుంటుంది. మొదటగా గులాబీని చేద్దాం. ఎరుపు రంగు కాగితాన్ని తీసుకుని నాలుగు మడతలు వేసి హృదయాకారంగా కత్తిరించాలి. మడతలు



వేయడం ఎందుకంటే ఒకేసారి నాలుగు రేకలు వస్తాయని. అలా పదిహేను, ఇరవై రెక్కలు కత్తిరించి పక్కన పెట్టుకోవాలి. ఆకుపచ్చ రంగు కాగితాన్ని గుండ్రంగా చుట్టి ఫెవికాల్‌తో అతికించాలి. ఇది గులాబీ పువ్వు కాడగా పనికొస్తుంది అన్నమాట. ఇప్పుడు ఈ కాడకు హృదయాకారపు రేకల్ని చుట్టుకోవాలి. ఒకదాని పక్కన మరొకటి పెట్టుకుంటూ చుడుతూ ఫెవికాల్‌తో అతికించడమో, టేప్‌తో చుట్టుకుంటూ రావడమో చేయాలి. మొత్తం రెక్కలు పెట్టేశాక గులాబీ పువ్వు ఆకారం వస్తుంది. ఇప్పుడు కాడకు రెండు ఆకులు పెట్టేస్తే సరిపోతుంది.

జినియా పువ్వు



సన్నగా పొడవుగా కాగితాన్ని కత్తిరించి మధ్యకు మడవాలి. దీనిని ఒకవైపు నుంచి సన్నని చీలికలుగా కత్తిరించుకుంటూ రావాలి. అంటే చివర్లు తెగిపోకుండా అతుక్కునే ఉండాలి. అప్పుడే పువ్వు చేయడానికి వీలవుతుంది. ఇలా కత్తిరించాక మడిచిన పేపర్‌ను విడదీసి తిరగేసి మరల మడవాలి. ఇలా చేస్తే ఉబ్బుగా వచ్చి పువ్వు అందంగా వస్తుంది. ఒక కాడకు కత్తిరింపు కాగితాన్ని గుండ్రంగా చుడితే కత్తిరించిన చీలికలు విడివడి అందంగా పువ్వు వలె వస్తుంది.

కొబ్బరి చెట్టు నాటుకుందాం

నేర్చుకుందాం



మా ఇంట్లో ఖాళీలేదు అలాంటి చెట్లకు అనుకుంటున్నారా? దీనికి ఖాళీ ఏమీ అవసరం లేదు. కాగితం కొబ్బరి చెట్టును నాటుకుందాం సరేనా! పేపర్ కప్పును పొడుగ్గా ఉండే కాఫీకప్పును తీసుకొని దాంట్లో చిన్న చిన్న సన్నని గులకరాళ్ళు వేయాలి. అంటే చెట్టు నిలబడటానికి అన్నమాట. ఇప్పుడు ఆకుపచ్చ రంగు కాగితంతో గులాబీ కాడను చేసినట్టుగా చెయ్యాలి. దీన్ని పక్కన పెట్టి కొబ్బరి ఆకుల్ని చెయ్యాలి. వేలెడంత పొడవులో కాగితాన్ని కత్తిరించి నిలువుగా మడతేయాలి. దీన్ని ఆకు ఆకారంలో కత్తిరించి మధ్యలో ఒక పుల్లను పెట్టి అతికించాలి. కొబ్బరాకు మట్టను చేస్తున్నామన్నమాట. ఆకు ఆకారంలో ఉన్న కాగితాన్ని సన్నని చీలికలుగా కత్తిరిస్తే కొబ్బరాకులా వస్తుంది. ఆకులు పది, పన్నెండు చేసి పెట్టుకోవాలి. ఇంతకు ముందు చేసుకున్న కాడకు ఒక్కో ఆకును పెట్టి చుట్టుకుంటూ రావాలి. మొత్తం ఆకులు చుట్టేసరికి కొబ్బరి చెట్టు ఆకారం వచ్చేస్తుంది. ఈ చెట్టును ఇంతకు ముందు చేసిన కప్పులో నిలబెట్టాలి. రెండు కొబ్బరి చెట్లను తయారు చేసి టీపాయ్ మీద పెడితే అందంగా ఉంటుంది. అవసరమైతే కొబ్బరి కాయల్ని కూడా పెట్టుకోవచ్చు.

గోడకు అతికించుకుందాం



ప్రముఖమైన హోటళ్ళలో టీ కప్పుల కిందా, స్నాక్స్ పెట్టే ప్లేట్‌లో అలంకరించడానికి డిజైన్ కట్ చేసిన పేపర్స్ పెడుతున్నారు. నేను చాలా సేకరించాను. ఆ డిజైన్ కత్తిరించిన నైపుణ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తెచ్చుకుంటాను. కానీ చాలా సార్లు కాఫీ కప్పు తడితో తడిచిపోయి ఉంటాయి. బిస్కెట్లు పెట్టిన ప్లేటు కిందవి మాత్రం ఇంటికి తెచ్చుకుంటాను. ఎంత అద్భుతంగా ఉంటాయని. చిన్నతనంలో స్కూల్లో కత్తిరించిన కత్తిరింపులు గుర్తుకొచ్చి బాల్యంలోకి వెళతాను. అలాంటి కత్తిరింపునొకటి చూద్దాం. అందరికీ తెలిసినే కాకపోతే గుర్తు చెయ్యటమే. ఒక తెల్లని కాగితాన్ని తీసుకుని అనేక మడతలు వేసి చివర గుండ్రంగా కత్తిరిస్తే డిజైన్ గుండ్రటి కాగితంలా వస్తుంది. అప్పుడు మధ్య మధ్య రంధ్రాలు రకరకాల ఆకారాలు వచ్చేలా కత్తిరిస్తే అందమైన డిజైన్ వస్తుంది. ఇలాంటి పేపర్లను గోడకు అతికించుకోవచ్చు.

తామరపువ్వులు చేసేద్దాం

మనుషులు, పెద్ద చెట్లు, బిల్డింగులు, యంత్రాలు వంటి వాటిని కత్తిరించి వాటిని క్రమపద్ధతిలో మడిచి పుస్తకాలలో పట్టేలా డిజైన్లు చేస్తుండడం నేను చైనా దేశంలో చూశాను. కొనుక్కోవాలనుకున్నాను. కానీ చాలా ఖరీదు ఉండడంతో కొనలేదు. ఇలాంటి పేపర్లతో చేసే బిల్డింగుల్నే మాజిక్ వాళ్ళు వాళ్ళ మాయలో ఉపయోగిస్తారు. మనమైతే ఇప్పుడు మన జాతీయ పుష్పమైన తామరపువ్వుల్ని చేసేద్దాం.



9 సెం.మీ పొడవు, 9 సెం.మీ వెడల్పు ఉండే నలుచదరపు కాగితాన్ని తీసుకుని మడిచి ఎనిమిది రెక్కలు వచ్చేలా కత్తిరించాలి. గులాబీరంగు కాగితాన్ని వాడితే బాగుంటుంది. ఐదారు కాగితాలు కత్తిరించి పెట్టుకోవాలి. ఒక్కోకాగితాన్ని మరో కాగితంపై పెట్టి అతికించుకుంటూ పోవాలి. ఐదారు వరసల్లో అతికిస్తే గుబురుగా అనిపిస్తుంది. తామర పువ్వు తయారైంది. మధ్యన ఒక పూస అతికిస్తే సరిపోతుంది.

– డాక్టర్ కందేపి రాణీప్రసాద్

పిల్లలు ఇబ్బంది పడుతున్నారా..?

పిల్లల్లో శారీరక శ్రమ బాగా తగ్గిపోయింది. అయితే ఇది పలు అనారోగ్య సమస్యలకు దారి తీస్తోందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎక్కువసేపు కదలకుండా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లకు అతుక్కుపోవడం వల్ల పిల్లల్లో మలబద్ధకం సమస్య వచ్చే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లల్లో మలబద్ధకం రావడానికి గల ముఖ్య కారణాలు, దీనిని నివారించే మార్గాల గురించి తెలుసుకుందాం.



కారణాలివే

- శారీరక శ్రమ లేకపోవడం, ఆటలాడకపోవడం, ఎక్కువసేపు కదలకుండా ఒకేచోట కూర్చోవడం
- నీళ్లు సరిగా తాగకపోవడం
- జంక్‌ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం
- రాత్రిపూట ఆలస్యంగా తినడం
- అర్ధరాత్రి వరకు మేల్కోవడం
- సమయానికి తినకపోవడం, క్రమం తప్పిన ఆహారపు అలవాట్లు
- సరిగా నిద్ర పట్టకపోవడం
- జీవక్రియల పనితీరు సరిగ్గా లేకపోవడం
- హెల్దీ డైట్ పాటించకపోవడం, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోకపోవడం.

నివారణా మార్గాలు

- ఉదయాన్నే నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్ల పిల్లలతో తాగించాలి.
- రాత్రి నీటిలో నానబెట్టిన నాలుగైదు ఎండు ద్రాక్షలను ఉదయం లేవగానే తినిపించాలి.
- గోరువెచ్చని పాలల్లో అర టీస్పూన్ ఆవు నెయ్యి కలిపి రాత్రిపూట పడుకునే ముందు పిల్లలకు అందించాలి.
- ఇంగువను పేస్ట్‌లాగా తయారుచేసుకుని పిల్లల బొడ్డు చుట్టూ సవ్యదిశలో రాయాలి. దీనివల్ల వారిలో అజీర్తి సమస్యలు దూరమవుతాయి.
- పచ్చి ఆహార పదార్థాలను పిల్లలు జీర్ణం చేసుకోలేరు. కాబట్టి వారికి ఉడకబెట్టిన, వండిన ఆహార పదార్థాలనే అందించాలి.
- పిల్లలకు అందించే ఆహార పదార్థాల్లో చక్కెర, ఉప్పు, నూనెల మోతాదును బాగా తగ్గించాలి.
- వివిధ రకాల వ్యాయామాలు చేయడంతో పాటు ఆటలు ఆడేలా పిల్లల్ని ప్రోత్సహించాలి. వాకింగ్, రన్నింగ్ లాంటివి అలవాటు చేయాలి.

ఇట్ల చేద్దాం



బాగా పండిన అరటిపండు ఒకటి తీసుకుని మెత్తగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి రాసుకుని పూర్తిగా ఆరేవరకు ఉంచుకోవాలి. తర్వాత కాస్త గోరువెచ్చగా ఉన్న నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. అరటిపండు చర్మానికి సహజసిద్ధమైన మెరుపును అందిస్తుంది.

బీజేపీ విధ్వంస విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

రక్షిస్తామంటూ హామీ ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నర్సిరెడ్డి ఆయా శాఖలు, పలు రకాల క్యాడర్లలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కరించాలని కోరారు.

తనకు ప్రతీ రోజు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, గెస్ట్ అధ్యాపకుల నుంచి అదే పనిగా ఫోన్లు వస్తున్నాయనే విషయాన్ని సభ దృష్టికి తెచ్చారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో డైలీవేజ్ ప్రాతిపదికన పని చేస్తున్న సిబ్బంది వేతనాలు ఆరు నెల్లుగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గెస్ట్ లెక్చరర్ల జీతాలు సైతం పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. అందరికీ పీఎఫ్ ఆరు నెల్లుగా పెండింగ్ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయంటూ, కనీసం ఒక పీఆర్సీ అయినా ఇవ్వాలని కోరారు. పోలీసు, రెవెన్యూ శాఖల్లో పోస్టులు మంజూరు చేసి స్థిరీకరించినట్టుగానే విద్యాశాఖలో డీఈవో, ఎంఈవో, డిప్యూటీ, డీఐఈవో తదితర పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2012లో ఖమ్మం, ఏటూరు నాగారం, ఆదిలాబాద్ ఐటీడీఏల పరిధిలోని గిరిజన సంక్షేమ హాస్టళ్లను గిరిజన పాఠశాలలుగా మారుస్తూ మంజూరు చేసిన పోస్టులను ఇవ్వాలని నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.

ఈ ఏడాదైనా పూర్తి చేయాలి

శ్రీశైలం ఎడమ కాల్వ సొరంగ మార్గం పనులను ఈ ఏడాదైనా పూర్తి చేయాలని, అది పూర్తయితే విద్యుత్ అవసరం లేకుండా నీరు అందుబాటులోకి వస్తుందని నర్సిరెడ్డి ఈ సందర్భంగా సూచించారు. అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ, ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు ప్రత్యామ్నాయంపై ముఖ్యమంత్రి ఆలోచించారని తెలిపారు. 44 కిలోమీటర్లలో ఇంకా 9 కిలోమీటర్లే మిగిలి ఉందని చెప్పారు. 2004లో టెండర్ ఖరారైందనీ, ధరలు పెరగడంతో ఆ కాంట్రాక్టర్ వెళ్లిపోయే పరిస్థితి ఏర్పడితే, అదనపు నిధులు కేటాయించి తమ ప్రభుత్వం ఆపిందని చెప్పారు. ఉద్యోగులకు కరోనా సమయంలోనూ జీతాలిచ్చామని తెలిపారు.

12 మంది గవర్నర్లు, ఒక ఎల్జీ నియామకం

(మొదటిపేజీ తరువాయి)

నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్‌ను చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి గవర్నర్‌గా బదిలీ చేశారు. మహారాష్ట్ర గవర్నర్‌గా రాజీనామా చేసిన భగత్ సింగ్ కోశ్యారీ స్థానంలో జార్ఖండ్ గవర్నర్ రమేష్ బైస్‌ను నియమించారు. ఛత్తీస్‌గఢ్ గవర్నర్ సుశ్రీ అనుసూయను మణిపూర్ గవర్నర్‌గా , మణిపూర్ గవర్నర్ గణేశన్ ను నాగాలాండ్ గవర్నర్‌గా, బీహార్ గవర్నర్ ఫాగు చౌహాన్‌ను మేఘాలయ గవర్నర్‌గా నియమించారు. హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ను బీహార్ గవర్నర్‌గా,,అరుణాచల్ ప్రదేశ్ గవర్నర్ బిడి మిశ్రాను లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమించారు.

ప్రజా పంపిణీపైనా ప్రయివేటు కత్తి

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాలకు, ప్రజా పంపిణీ వ్యవస్థ అమలుపై 'నిటి ఆయోగ్' వ్యతిరేకత వ్యక్తం చేసిందని ఈ పత్రాల్లో స్పష్టంగా ఉంది. ఆహార సబ్సిడీ పథకాలకు మంగళం పాడాలని కేంద్రానికి సూచించింది. ఈ నివేదికలోని అంశాల ఆధారంగా సుప్రీంకోర్టులో కేంద్రం అఫిడవిట్ కూడా దాఖలు చేసింది. 2021 జనాభాకు అనుగుణంగా పీడీఎస్ పథకాన్ని విస్తరించాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అయినప్పటికీ కొత్త బడ్జెట్‌లో కేంద్రం ఆహార సబ్సిడీలో పెద్ద ఎత్తున నిధులకు కోతలు విధించింది. ఇదంతా కూడా నిటి ఆయోగ్ సూచనలు, సిఫారసుల ప్రకారం జరిగిందని ప్రభుత్వ పత్రాలు చెబుతున్నాయి. కొత్త బడ్జెట్‌లో కేంద్రం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఆహార సబ్సిడీలో రూ.1.79,844 కోట్లమేర కోతలు విధించడానికి కేంద్రం ప్రణాళికలు సిద్ధం చేసిందని సమాచారం. ఆహార ధాన్యాల సేకరణ ప్రయివేటు, కార్పొరేట్ రంగాలకు అప్పగించాలని నిటి ఆయోగ్ సూచించింది. ప్రజా పంపిణీ పథకాల్లోనూ వాటి భాగస్వామ్యం తీసుకురావాలని కేంద్రానికి తెలిపింది. ఈమేరకు కేంద్రం తగిన కార్యచరణ చేపడుతోందని, 'నిటి ఆయోగ్' సూచనల మేరకు బడ్జెట్ గణాంకాలు వెలువడ్డాయని విశ్లేషకులు చెబుతున్నారు.

పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

రద్దు చేసి మల్టీపర్పస్ విధానానికి శ్రీకారం చుట్టిందని విమర్శించారు. ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేటగిరీలను అమలు చేసి అర్హులైన కార్మికులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. అలాగే, మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్టుగా గ్రామ పంచాయతీ కార్మికులకు జీఓ 60 ప్రకారం జీతాలు చెల్లించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజలపై బారాలు మోపుతుందన్నారు. మతాల పేరిట ప్రజల్లో చిచ్చుపెడుతుందని అరోపించారు.

అనంతరం సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. జీఓ 60 ప్రకారం పారిశుద్య కార్మికులకు రూ 15.600 చెల్లించాలని, కోరోబార్, బిల్‌కలెక్టర్లకు రూ 19,500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ 22,700 చెల్లించాలని కోరారు. 2/94 యాక్ట్‌ను రద్దు చేసి పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. కారోబార్లకు, బిల్‌కలెక్టర్లకు స్పెషల్ కేటగిరీ కల్పించాలని తెలిపారు. వీరికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలూ అందించాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాన్ని నిర్వహిస్తామని స్పష్టంచేశారు. జెండాలు, పార్టీలు పక్కన పెట్టి కార్మికుల సంక్షేమం కోసం అన్ని కార్మిక సంఘాలు ఈ పాదయాత్రలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర ఫిబ్రవరి 12వ తేదీ నుంచి 28వ తేదీ వరకు కొనసాగుతుందని, 28న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద బహిరంగసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. యాత్రలో సీఐటీయూ సీనియర్ నాయకులు రాజారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. రమ, పద్మశ్రీ, రాష్ట్ర నాయకులు డీజీ నర్సింగరావు, సోమన్న, సునీత, సుధాకర్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గ్యార పాండు, చాగంటి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతి రెడ్డి, టీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర నాయకులు నారాయణ, నాయకులు మహేశ్, పి వినోద్ కుమార్‌రులు తదితరుల పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ విధానాల వల్లే దేశంలో ఈ దుస్థితి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరించిన విధానాల కారణంగానే దేశం ఈ దుస్థితిలో ఉందని ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. గత యూపీఏ కన్నా ప్రస్తుత ఎన్డీఏ పాలనలో దేశం అనేక రంగాల్లో మరింత వెనుకబడిందని గణంకాలతో వివరించారు. ఆదివారం శాసనసమండలిలో మంత్రి ద్రవ్యవినిమయ బిల్లును ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ సర్కార్ కార్పొరేట్లకు అప్పగించిందని విమర్శించారు., రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అదే పని చేస్తే ప్రోత్సాహకాలు ఇస్తామంటూ ఒక రకంగా లంచం ఎరగా చూపిస్తున్నదని తెలిపారు. ప్రజల ధనం రూ.10 లక్షల కోట్లు రాత్రికి రాత్రే ఆవిరైతే కేంద్రం ప్రజలకు భరోసా కల్పించలేదనీ, ప్రధానమంత్రి స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వారికి విశ్వాసం సన్నగిల్లకుండా చర్యలు తీసుకోలేదని మంత్రి తెలిపారు. బీజేపీ ప్రజాక్షేత్రంలో ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

రూ.30 వేల కోట్లను బహుమానంగా రాష్ట్రానికి ఇస్తామన్నప్పటికీ ప్రజా, రైతు వ్యతిరేక విద్యుత్ సంస్కరణలను అమలు చేసేది లేదని సీఎం కేసీఆర్ తేల్చి చెప్పారని కొనియాడారు. సీఎం కేసీఆర్‌కు రాజకీయాల కన్నా ప్రజాస్వామ్యంలో ప్రజలు గెలవడమే ముఖ్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాల ద్వారా ప్రజలు గెలిచారన్నారు. జీఎంఆర్ ఎయిర్ పోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాటాను ఎట్టి పరిస్థితుల్లో వదులుకోబోమని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక అభివృద్ధి నిధి కింద కేటాయించిన నిధుల కన్నా ఎక్కువ ఖర్చు చేశామని తెలిపారు.

మీ పార్టీ వారికి చెప్పండి...

ప్రగతిభవన్ పేలుస్తామనీ, సచివాలయం కూలుస్తామంటూ మాట్లాడే నాయకుల పార్టీలకు ఇప్పుడున్న ఓట్లు కూడా రావని మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. కాంగ్రెస్ సభ్యులు జీవన్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ, " మీరు నిర్మాణాలను కోరుకుంటున్నారు. మీ పార్టీలో ఉన్న వారు కూలుస్తామంటున్నారు. అలా మాట్లాడే వారితో మీరు విబేధిస్తారని భావిస్తున్నాను. వారికి చెప్పండి. అలా మాట్లాడితే ఇప్పుడొచ్చే ఓట్లు కూడా రావు... " అంటూ మంత్రి హరీశ్ రావు సూచించారు.

జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఏపీ గవర్నర్‌గా తోఫా

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ కి మూడో గవర్నర్‌గా నియమితులైన సయ్యద్ అబ్దుల్ నజీర్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి. ఆయన జనవరి 4న పదవీ విరమణ చేశారు. 1958 జనవరి 5న కర్నాటకలోని బెలువాయిలో జన్మించారు. ఆయన తండ్రి పేరు ఫకీర్ సాహెబ్. ముడబిద్రి ప్రాంతంలోని మహవీర కళాశాలలో బికాం డిగ్రీ పూర్తి చేసిన ఆయన మంగళూరులోని కొడియాల్‌బైల్‌లోని ఎస్‌డీఎం కళాశాల నుంచి న్యాయ పట్టా పొందారు.

1983లో న్యాయవాదిగా నమోదు చేసుకుని కర్నాటక హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 2003 మే నెలలో కర్నాటక హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనంతరం అదే హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2017 ఫిబ్రవరి 17న నజీర్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేయకుండానే దేశ అత్యున్నత న్యాయస్థానానికి పదోన్నతి పొందిన మూడో న్యాయమూర్తి నజీర్ కావడం విశేషం.

కీలక తీర్పులు

సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నజీర్ పలు కీలక తీర్పులను ఇచ్చారు. త్రిపుల్ తలాక్, అయోధ్య–బాబ్రీ మసీదు వివాదం, నోట్ల రద్దు, గోప్యత హక్కు వంటి కేసుల్లో తీర్పు వెలువరించిన ధర్మాసనంలో ఆయన ఒకరు. 2017లో వివాదాస్పద త్రిపుల్ తలాక్ కేసును విచారించిన బహుళ ధర్మాసనంలో జస్టిస్ అబ్దుల్ నజీర్ ఏకైక మైనారిటీ న్యాయమూర్తి. ముస్లిం షరియా చట్టం ప్రకారం ట్రిపుల్ తలాక్ అనుమతించబడుతుందని నజీర్‌తోపాటు మరో న్యాయమూర్తి సమర్థించారు. అయితే బెంచ్‌లో 3:2 మెజారిటీతో ట్రిపుల్ తలాక్ చెప్పడాన్ని చట్ట విరుద్ధంగా ప్రకటించడంతో ఈ కేసు వీగిపోయింది.

అయోధ్య రామమందిరంపై తీర్పు

2019లో అయోధ్య వివాదంపై చారిత్రాత్మక తీర్పు వెలువరించిన సుప్రీం కోర్టు అయిదుగురు న్యాయమూర్తుల బెంచ్‌లో జస్టిస్ నజీర్ కూడా సభ్యులుగా ఉన్నారు. ధర్మాసనంలోని అయిదుగురు జడ్జీలు అయోధ్యలో రామమందిరం నిర్మాణానికి అనుకూలంగానే తీర్పునిచ్చారు. అయితే పదవీ విరమణకు కొన్ని నెలల ముందు జస్టిస్ నజీర్ రాజ్యాంగ ధర్మాసనంలో భాగంగా ఉన్నారు. ఆయన నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం 2016లో రూ.500,1000 నోట్ల రద్దుకు సంబంధించిన కేసులను విచారించింది. జనవరి 4న రిటైర్‌అయిన వెంటనే నజీర్‌ను కేంద్ర ప్రభుత్వం గవర్నర్ పదవికి సిఫారసు చేయగా రాష్ట్రపతి ఆమోదం తెలిపారు.

అయోధ్య కేసు తీర్పు ఇచ్చిన న్యాయమూర్తుల కు పదవులు

అయోధ్య కేసులోని ఏకగ్రీవ తీర్పులో న్యాయమూర్తులకు కేంద్ర ప్రభుత్వం పదవులను కట్టబెట్టింది. అయోధ్య ధర్మాసనంలోని ఐదుగురు న్యాయమూర్తులలో డివై చంద్రచూడ్ ప్రస్తుతం ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. మరికొందరు పదవీ విరమణ చేశారు. మాజీ సిజెఐ ఎస్ఎ బాబ్డే మినహాయించి ఆ ధర్మాసనంలో మిగతా న్యాయ మూర్తులందరికీ పదవులు వచ్చాయి. మాజీ సీజేఐ జస్టిస్ రంజన్ గొగోయ్ రాజ్యసభ సభ్యునిగా రాష్ట్రపతి చేత నియామకం అయ్యారు. మాజీ న్యాయమూర్తి జస్టిస్ అశోక్ భూషణ్ ఎన్సిఎల్ఏటీ చైర్‌పర్సన్ గా నియమితులయ్యారు. ఇప్పుడు అబ్దుల్ నజీర్ గవర్నర్‌గా నియమితులు కావటం విశేషం.

నిజ వేతనాలు పతనం

(మొదటిపేజీ తరువాయి)

సాగుదారులు (రైతులు) ఉన్నారు. 11 ఏండ్ల క్రితం పూర్తయిన జనాభా లెక్కల ప్రకారం భూమిలేని కూలీల సంఖ్య దాదాపు 14 కోట్లుగా అంచనా వేయబడింది. ఈ సంఖ్యలు తరచుగా లక్షలాది మంది సన్నకారు, చిన్న రైతుల ద్వారా అధికమవుతున్నాయి. వారికి వారి భూములలో తగినంత రాబడి రానందున ఇతరుల పొలాల్లో వారు కూలీ పనిని చేపట్టాల్సి వస్తున్నది. ఈ కార్మికులలో ఎక్కువ మంది షెడ్యూల్డ్ కులాలు, తెగలు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందినవారు ఉన్నారు.

నిజ వేతనాల్లో పతనం

వీరి వేతనాలు మాత్రం చాలా తక్కువగా ఉన్నాయి. గతేడాది అక్టోబర్‌లో పురుషులకు రోజువారీ వేతనం రూ. 364 కాగా.. మహిళలకు రూ. 271గా ఉన్నది. 2020 మేతో పోల్చి చూస్తే ఈ పెరుగుదల పురుషులకు 17 శాతం, మహిళలకు 12 శాతంగా ఉన్నాయి. అయితే, ధరల పెరుగుదలను తీసివేయడం ద్వారా లెక్కించబడే నిజమైన వేతనాలు పడిపోయాయి. పురుషులకు, స్త్రీలకు నిజవేతనాల్లో పెరుగుదల లేకపోగా తగ్గాయి. ఒక వ్యవసాయ కార్మికుడు ఒక సంవత్సరంలో 3–4 నెలల విలువైన పనిని చేయవచ్చు. మిగతా సమయాల్లో మాత్రం వ్యవసాయేతర పనులను చూసుకోవాల్సి ఉంటుంది.

వ్యవసాయేతర పనుల్లోనూ తక్కువ జీతం

ఒక ట్రేడ్ యూనియన్ చేసిన సర్వేలో ఒకే గ్రామంలో 61 రకాల పనులు కనుగొనబడ్డాయి. నిర్మాణం, రిటైల్ వ్యాపారం, మరమ్మతు, ఉద్యోగాలు, నాసిరకమైన పనులు, ఇంటి పని మొదలైనవి కొన్ని సాధారణ పనులలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయేతర వేతనాలు 2020 మేలో పురుషులకు రూ. 381 ఉండగా.. అది గతేడాది అక్టోబరు నాటికి రూ. 408కి పెరిగింది. మహిళల విషయంలో అది రూ. 226 నుంచి రూ. 269కి చేరింది. పెరుగుతున్న ధరలను పరిగణలోకి తీసుకుంటే నిజ వేతనాలు పడిపోయాయి. పురుషుల నిజ వేతనాలు రూ. 252 నుంచి రూ. 229కి, మహిళల నిజ వేతనాలు రూ. 150 నుంచి రూ. 151కి చేరాయి.

అప్పుల్లో 50 శాతం వ్యవసాయ కుటుంబాలు

వ్యవసాయ పనులతో సతమతమవుతున్న లక్షలాది మందికి వ్యవసాయేతర పనులు అందించాల్సిన వేతనాలను అందించలేకపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లోని కార్మికుడు పేదరికంతో బాధపడాల్సి వస్తున్నది. కుటుంబాన్ని పోషించడానికి వీటి ద్వారా వచ్చే ఆదాయాలు సరిపోవడం లేదు. ఉచిత వైద్యం, విద్య, పౌష్టికాహారం వంటి సంక్షేమ కార్యక్రమాల ఉపసంహరణ లేదా కోతలు.. ఈ కుటుంబాలకు ఇబ్బందులను తెస్తాయి. ఎందుకంటే వీరి సంపాదనకు ప్రయివేటు విద్య, వైద్యం వంటి ఖర్చులు తలకు మించిన భారాలు అవుతాయి. మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆధ్వర్యంలోని నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీసు (ఎన్ఎస్ఓ) సర్వే ప్రకారం 50 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయి.

'ఉపాధి' నిజ వేతనం రూ. 122

ఉపాధి హామీ చట్టం గ్రామీణ కార్మికులు, ఇతరులకూ జీవనాధారాన్ని అందిస్తున్నది. ఈ పథకం కింద ఇప్పటి వరకు 8.19 కోట్ల మంది పని చేశారు. ముఖ్యంగా భూమిలేని కార్మికులు, చిన్న మరియు సన్నకారు రైతులు, ఇతర గ్రామీణ కార్మికులు తమ ఆదాయాన్ని భర్తీ చేయడానికి ఈ పథకాన్ని ఆశ్రయించటం వలన పనికి డిమాండ్ ఎక్కువగా ఉన్నది. ప్రస్తుతం ఈ ఉపాధి చట్టం కింద సగటు రోజువారీ కూలీ సుమారు రూ. 218గా ఉన్నది. ద్రవ్యోల్బణానికి అనుగుణంగా చూస్తే ఇది రూ. 122 అన్నమాట. ఇది గతేడాది అక్టోబర్‌లో వ్యవసాయేతర పనులకు నిజమైన వేతనం కంటే రూ. 100 తక్కువ కావడం గమనార్హం.

సమగ్ర చట్టం అవసరం

75 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్న ఈ అమృత్ కాల్‌లో వ్యవసాయ కార్మికుల వేతనాలతో సహా పని పరిస్థితులను క్రమబద్ధీకరించడానికి, నిర్ణయించడానికి ఇప్పటికీ ఒక సమగ్రమైన చట్టం లేకపోవడం ఆందోళనకరమైన విషయమని రైతులు, రైతు సంఘాల నాయకులు, నిపుణులు తెలిపారు. ఏండ్ల తరబడి వ్యవసాయ కార్మిక సంఘాలు ఈ డిమాండ్‌ను చేస్తున్నప్పటికీ.. ప్రభుత్వాలు పట్టించుకోలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ఢిల్లీ-ముంబాయి ఎక్స్‌ప్రెస్ వే ప్రారంభం

• దేశాభివృద్ధిలో బలమైన స్తంభం : ప్రధాని మోడీ



జైపూర్ : ఢిల్లీ-ముంబాయి ఎక్స్‌ప్రెస్‌వే దేశాభివృద్ధిలో బలమైన స్తంభంగా నిలవనుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తోన్న ఈ ఎక్స్‌ప్రెస్‌వేలో భాగంగా ఢిల్లీ-దౌసా-లాల్‌సోట్‌ల మధ్య పూర్తయిన తొలిదశ రహదారిని ప్రధాని మోడీ ఆదివారం ప్రారంభించారు. రాజస్థాన్‌లోని దౌసాలో ఈ కార్యక్రమం నిర్వహించారు. దీంతోపాటు రూ.18,100 కోట్లతో చేపట్టనున్న నాలుగు జాతీయ రహదారుల ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు.

డివైఎఫ్‌ఐ యంగ్ ఉమెన్స్ రాష్ట్ర కన్వీనర్‌గా పఠాన్ రోషనీన్ ఖాన్

• రాష్ట్ర కన్వెన్షన్‌లో నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్‌ఐ) యంగ్ ఉమెన్స్ రాష్ట్ర కన్వీనర్‌గా పఠాన్ రోషనీన్ ఖాన్ (ఖమ్మం) ఎన్నికయ్యారు. కో కన్వీనర్లుగా శశి(హైద్రాబాద్),మౌనిక(హన్మకొండ), నీరజ(కరీంనగర్), త్రివేణి(సుర్యాపేట) ఎన్నికయ్యారు. శనివారం ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో జరిగిన రాష్ట్ర కన్వెన్షన్‌లో నూతన కమిటీని రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ప్రకటించారు. కమిటీ సభ్యులుగా ఉష, సుజాత, మానస, శ్రావణి, స్వాతి, సంధ్య, అనూష, మౌనిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కన్వీనర్ పఠాన్ రోషనీన్ ఖాన్ మాట్లాడుతూ దేశంలో మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయనీ, వీటిని అరికట్టాడానికి ప్రభుత్వాలు రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు అన్ని రంగాలలో వివక్ష గురవుతున్నారనీ, దీని నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. అందరికీ ఉపాధి, సమాన హక్కులకై పోరాడుదామని పిలుపునిచ్చారు.

శాస్త్రీయ ధృక్పథంతో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లు



శాసన సభలో సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కూరగాయలు విక్రయించే పద్ధతులు అనాగరికంగా ఉన్నాయనీ, ఈ పద్ధతి వల్ల బాక్టీరియా సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అందువల్ల, శాస్త్రీయ ధృక్పథంతో ఎంత జనాభాకు ఎన్ని మార్కెట్లు కావాలో ఆలోచించి ఆధునిక మార్కెట్ల నిర్మాణాన్ని చేపడతామని చెప్పారు. ఆదివారం శాసన సభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సమీకృత మార్కెట్లపై అధికార పార్టీ సభ్యులు ఆశన్నగారి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని రకాల సరుకులను ఒకే మార్కెట్‌లో చేర్చుతూ సమీకృత మార్కెట్లను ఎన్ని ఏర్పాటు చేస్తున్నారో చెప్పాలని సంబంధిత మంత్రి నిరంజన్ రెడ్డిని అడిగారు. అలాగే సభ్యులు ఎల్లనమోని అంజయ్య ఇంటిగ్రేటెడ్ మార్కెట్లలో నాణ్యమైన విత్తనాలను అమ్మాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ స్పందిస్తూ సంస్కారవంతమైన, అధునాతనమైన పద్ధతుల్లో ప్రతి నియోజక వర్గంలో ఒక మార్కెట్‌ను నిర్మిస్తామని చెప్పారు. హైదరాబాద్‌లో కూడా జనాభాకు అనుగుణంగా మార్కెట్లు లేవని చెప్పారు.. గతంలో ఆరేడు మార్కెట్లు మాత్రమే ఉండేవన్నారు. నిజాం హయాంలో కట్టిన మోండా మార్కెట్‌ని చూసి ఆశ్చర్యపోయానని చెప్పారు. రెండున్నర అడుగుల ఎత్తులో కూరగాయలు పెట్టి అమ్మడం సరైందేనన్నారు. కోటికిపైగా జనాభా ఉన్న హైదరాబాద్‌లో సరిపడా వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లు లేవని తెలిపారు. ఇక్కడి మార్కెట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించామని వెల్లడించారు. చాలా కూరగాయల మార్కెట్లు అనుకున్నంత పరిశుభ్రంగా లేవన్నారు. మురికిలో, మట్టి, దుమ్ములో కూరగాయలు అమ్మే పరిస్థితి ఉండేదని చెప్పారు. ఈనేపథ్యంలో సమీకత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. అధునాతన కూరగాయల మార్కెట్లను ప్రతి నియోజకవర్గంలో తేవాలనే ఆలోచన ఉందని తెలిపారు. సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్‌ని కలెక్టర్లందరికీ చూపించామనీ, అలాంటి మార్కెట్లు అన్ని జిల్లాల్లో నిర్మించాలని సూచించామన్నారు. కనీసం 2 లక్షల జనాభాకు ఒక మార్కెటైనా ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. నారాయణపేట కూరగాయల మార్కెట్ చాలా అద్భుతంగా కట్టినట్టు తాను విన్నానని చెప్పారు. కల్తీ విత్తనాల బెడద లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. అవసరమైతే వారిపై పీడీ యాక్టుకింద కేసులు పెట్టాలని సూచించారు.

1500 ఆశా పోస్టులను భర్తీ చేస్తాం.. :మంత్రి హరీశ్‌రావు

జీహెచ్‌ఎంసీ పరిధిలో 1,500 ఆశ పోస్టులకు ఈ నెలలోపు భర్తీ చేస్తామనీ, అందుకోసం నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి హరీశ్ రావు చెప్పారు. అధికార పార్టీ సభ్యులు వివేకానందగౌడ్, గణేష్‌బిగాల, కోరుకంటి చందర్, జాఫర్‌హుసేన్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. బస్తీ దవాఖానాల్లో త్వరలో బయోమెట్రిక్ విధానాన్ని అమలుచేస్తామని చెప్పారు. బస్తీ దవాఖానాల్లో ఉచితంగా లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ వంటి ఖరీదైన పరీక్షలు చేస్తున్నామని వెల్లడించారు. మార్చి నెలాఖరు నాటికి పరీక్షల సంఖ్యను 134 కు పెంచుతామని అన్నారు. 158 రకాల మందులు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. బస్తీ దవాఖానాలతో ఉస్మానియా, గాంధీ హాస్పిటళ్లపై ఓపీ భారం తగ్గిందని చెప్పారు. ఏప్రిల్‌లో అన్ని జిల్లాల్లో న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తామన్నారు. త్వరలోనే మేడ్చల్ జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేస్తామని తెలిపారు. క్రమంగా అన్ని జిల్లాల్లో వైద్య కళాశాలలు ఏర్పాటుచేయనున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు బస్తీదవాఖానాల్లో కోటి మంది ప్రజలు సేవలు పొందారన్నారు. పేదల సౌకర్యం కోసం వాటి పని దినాల్లో మార్పు చేస్తామన్నారు. శనివారం సెలవు ఇస్తున్నామనీ, అవి ఆదివారం కూడా పనిచేయనున్నాయని తెలిపారు.

రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సహకం...:మంత్రి జగదీశ్‌రెడ్డి

రూఫ్ టాప్ ద్వారా సౌర విద్యుత్పత్తికి ప్రభుత్వ ప్రోత్సాహకం ఉంటుందని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి వెల్లడించారు. శాసన సభలో ఆదివారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కోరుకంటి చందర్, మహేశ్‌రెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. పునరుత్పాదక ఇంధన వనరులు సౌర, పవన, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తిని పెంచడంతోపాటు, వినియోగించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిని పెంపొందించే ప్రక్రియలో భాగంగా సోలార్ టెండర్లు, ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ, సౌర రూఫ్‌టాప్ ట్రాకింగ్, నెట్ మీటరింగ్, వినియోగ సౌలభ్యం మొదలైన సదుపాయాలతో పునరుత్పాదక ఇంధన సామర్థ్యం జోడింపులతో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతామని వెల్లడించారు. ఈ ఏడాది జనవరి నాటికి పునరూత్పాదక ఇంధన సామర్థ్యం 6,159 మెగావాట్లు నమోదైందని ఆయన తెలిపారు. డిస్కంలకు 287 మెగావాట్ల సౌర రూఫ్ టాప్ సామర్థ్యాన్ని అందించామని తెలిపారు. జనవరి చివరినాటికి 5,748 మెగావాట్ల సౌర విద్యుత్, 128.10 మెగావాట్ల పవన విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నట్టు ఆయన సభకు వివరించారు. రాబోయే రేండేండ్లలో 2,500 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను ప్రారంభించనున్నట్టు మంత్రి వెల్లడించారు.

పెరిగిన పచ్చదనం...:మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

పర్యావరణ పరిరక్షణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాల వల్ల పచ్చదనం పెరిగిందని అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. 2015 నుంచి 2021 మధ్య పచ్చదనం 7.70 శాతం పెరిగినట్టు ఐఎఫ్‌ఎస్‌ఆర్ ప్రకటించిందన్నారు. పచ్చదనం పెరిగిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం ప్రశంచించిందని వివరించారు.

శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా బీఆర్‌ఎస్ సభ్యులు చంటి క్రాంతి కిరణ్, మనోహర్‌రెడ్డి, అజ్మీరా రేఖానాయక్ హరితహారం, పచ్చదనం పెంపుకు తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలపై అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచడానికి పెద్దఎత్తున పనులు చేపడుతున్నామన్నారు. హరితహారం కార్యక్రమం ద్వారా అడవుల లోపల, వెలుపల పెద్దఎత్తున మొక్కలు పెంచాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా 2022-23లో 19.29 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా, 2023-2024లో 20.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని వెల్లడించారు. మొక్కల పెంపక కార్యక్రమాలు చేపట్టడానికి గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలకు బడ్జెట్‌లో 10 శాతం గ్రీన్ బడ్జెట్‌గా కేటాయించామన్నారు. మొక్కల పెంపకం సక్రమంగా జరిగేలా చూడటానికి జియో ట్యాగింగ్ ఆఫ్ ప్లాంటేషన్స్‌ను చేపట్టామని తెలిపారు.

కొల్లాపూర్ మామిడి గొప్పది..: మంత్రి నిరంజన్ రెడ్డి

కొల్లాపూర్ మామిడి విశిష్టమైందీ, శ్రేష్టమైందని మంత్రి నిరంజన్ రెడ్డి చెప్పారు. అధికార పార్టీ సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి, దుర్గం చిన్నయ్య,మోహినుద్దీన్ శాసన సభలో అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, జగిత్యాల, నిర్మల్,ఆసిఫాబాద్, బెల్లంపల్లి ప్రాంతాల్లో మామిడి బాగా పండుతున్నదని చెప్పారు. కొల్లాపూర్‌లో మామిడి పండ్ల మార్కెట్ నిర్మాణానికి మంజూరైందన్నారు. వెంటనే టెండర్లు పిలుస్తామన్నారు. పహడీషరీఫ్ పండ్ల మార్కెట్, మిగతా ప్రాంతాల్లో అవసరమైన మార్కెట్ల ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు.

రుణ మాఫీ చేస్తాం..

అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ చేస్తామని నిరంజన్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు పొడెం వీరయ్య రైతుల రుణమాఫీకి అవసరమైన నిధులు బడ్జెట్‌లో కేటాయించలేదనీ, అలాంటప్పుడు రుణ మాఫీ ఎలా చేస్తారని ప్రశ్నించారు. మంత్రి సమాధానమిస్తూ ఖచ్చితంగా రుణ మాఫీ చేస్తామని హామీనిచ్చారు. దీనిపై ఇప్పటికే సమాధానమిచ్చానని తెలిపారు.

కోతుల బెడద..

రాష్ట్రంలో కోతుల బెడదను తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చెప్పారు. కోతుల సంతానోత్పత్తిని తగ్గించేందుకు ఫారెస్టు, వ్యవసాయ శాఖలతో కమిటీ వేశామని చెప్పారు.కంట్రోల్ కేంద్రాలను ప్రతి నియోజక వర్గాలకు విస్తరించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు.

అక్షరాస్యత రేటు పెంచేందుకు కృషి..:మంత్రి సబితా

రాష్ట్రంలో అక్షరాస్యతా రేటును పెంచేందుకు కృషి చేసేందుకు ప్రభుత్వం ధృడ సంకల్పంతో ఉందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ సభ్యులు మెతుకు ఆనంద్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 2011 జనగణన ప్రకారం రాష్ట్రంలో అక్షరాస్యత రేటు 66.54శాతంగా ఉందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరసగా 60- 40 శాతం వాటాతో నూతన అక్షరాస్యత కార్యక్రమాన్ని చేపట్టాయని తెలిపారు. వచ్చే ఐదేండ్లలో అక్షరాస్యత రేటును మరింత సాధించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈచ్‌వన్ టీచ్‌వన్, కమ్యూనిటీల ఇన్వాల్‌మెంట్‌తో ఈ పని పూర్తిచేయాలనుకున్నామన్నారు.

సొంత భవనాలు ఏర్పాటు చేస్తున్నాం..:మంత్రి సబితా

ఆశ్రమ పాఠశాలల సంఖ్యను రాష్ట్రం ఏర్పడిన తర్వాత 709కి పెంచామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ సభ్యులు గాదరి కిషోర్, నోముల భరత్, హరిప్రియ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఇప్పుడు ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 3,92,586కు పెరిగిందన్నారు. గురుకులాలకు పెద్దపీట వేయటమేగాక, చాలా పాఠశాలలను అప్‌గ్రేడ్ చేశామన్నారు. వాటిలో ఫలితాలు కూడా అనూహ్యంగా పెరుగుతున్నాయని చెప్పారు. అత్యున్నతమైన కళాశాలల్లో సీట్లు సంపాదిస్తున్నారన్నారు. సొంత భవనాల నిర్మాణంతో పాటు అద్దెలు ఆలస్యం కాకుండా చూస్తామని హామీనిచ్చారు.

రాష్ట్రంలో 136 అగ్నిమాపక కేంద్రాలు..:మంత్రి మహుముద్‌అలీ

రాష్ట్రంలో 136 అగ్నిమాపక కేంద్రాలున్నాయని మంత్రి మహుముద్‌అలీ చెప్పారు. బీఆర్ఎస్ సభ్యుడు బాపూరావు రాథోడ్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ..బోథ్‌మండల కేంద్రంలో కొత్త అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన పరిశీలనలో ఉందని చెప్పారు.

రూ. 2.90 లక్షల కోట్ల బడ్జెట్‌లో.. రూ.55వేల కోట్లు నిధులు బక్వాస్

• హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదని, రూ. 2.90లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ.55 వేల కోట్ల నిధులు బక్వాస్ మాత్రమేనని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం బడ్జెట్ సమావేశాల అనంతరం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ తనపై చేసిన ఆరోపణలపై స్పందించారు. అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లు చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పేరును సీఎం కేసీఆర్ పదేపదే ప్రస్తావించిన విషయం తెలిసిందే. డైట్ చార్జీలపై ఈటల సూచనలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఈటలను సంప్రదించి వివరాలు తీసుకోవాలని మంత్రి హరీశ్‌రావుకు చెప్పారు. బడ్జెట్ సమావేశాల అనంతరం దీనిపై ఈటల రాజేందర్ స్పందిస్తూ.. తనను డ్యామేజ్ చేసే వ్యూహంతోనే కేసీఆర్ అలా మాట్లాడారని అన్నారు. రకరకాల పద్ధతుల్లో తమను హేళన చేశారని, ఈటల అనే వ్యక్తి కేసీఆర్ మెతక మాటలకు పడిపోడని స్పష్టం చేశారు. పలకరించుకుంటే, పక్కన కూర్చుంటే పార్టీలు మారే వ్యక్తిని కాదన్నారు. తాను బీఆర్ఎస్ పార్టీని వీడలేదని, వాళ్లే బయటకు పంపారని మరోసారి గుర్తుచేశారు. తనపై వాళ్ల చేసిన దాడి, పెట్టిన ఇబ్బంది ప్రజలు మర్చిపోలేదన్నారు. పార్టీలు మారే కల్చర్ ఉన్న వ్యక్తి తను



కాదని.. మళ్ళీ పిలిచినా బీఆర్ఎస్‌లోకి వెళ్లనని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి తన స్టైల్‌లో మాట్లాడారని.. భట్టి, అక్బరుద్దీన్ ఒవైసీ, జగ్గారెడ్డి పేర్లనూ అలానే పిలుస్తారని తెలిపారు. మెస్ చార్జీల మీటింగ్‌తో పాటు ప్రజా సమస్యలకు సంబంధించిన ఏ మీటింగ్‌కైనా తప్పకుండా వెళ్తానని స్పష్టం చేశారు. తన 20ఏండ్ల రాజకీయ జీవితంలో బడ్జెట్ సమావేశాలు ఇంత తక్కువ పనిదినాలు ఎప్పుడూ జరగలేదని, ఫిబ్రవరి 15న మొదలై మార్చి 31వరకు నడిచేవని చెప్పారు. ఒక్కో పద్దు మీద ఒక్కొక్క రోజు చర్చ ఉండేదని, ఇప్పుడా సంస్కృతి లేదన్నారు. ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ, మహిళా సంఘాలకు రావాల్సిన వడ్డీలు, ఉద్యోగులతో పాటు అవుట్‌సోర్సింగ్, గెస్ట్ లెక్చరర్, వీవీలకు జీతభత్యాలు సకాలంలో రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బిల్లులు రాక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు సూసైడ్ చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. సభలో ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి లేదని వాపోయారు. మందబలం ఉందని ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అవమానించడం, తిట్టడమే టార్గెట్‌గా సాగిందన్నారు. సభలో అధికారపార్టీ సభ్యులకే మాట్లాడే అవకాశం ఇచ్చారని, చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే మోడీపై తిట్ల పురాణం అని తెలిపారు.

నవచిత్రం

అందరూ చూడాల్సిన సినిమా



'మిస్టర్ కింగ్' చిత్ర బృందం

విజయనిర్మల మనవడు శరణ్ కుమార్ హీరోగా, శశిధర్ చావలి దర్శకత్వంలో తెరకెక్కిన యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ కింగ్'. హన్విక క్రియేషన్ బ్యానర్ బి.ఎన్.రావు నిర్మించారు. యశ్విక నిష్కల, ఊర్వీ సింగ్ కథానాయికలుగా నటించారు. ఈ నెల 24న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది.

> మా దర్శకుడు చెప్పినట్టు ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా ఇది. ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ నెల 24న విడుదల అవుతున్న మా చిత్రాన్ని అందరూ థియేటర్‌లో చూసి, ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.
> - నిర్మాత బి.ఎన్.రావు

ఈ సందర్భంగా హీరో శరణ్ కుమార్ మాట్లాడుతూ, 'మణిశర్మ ఇచ్చిన మ్యూజిక్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. టీజర్‌కి వచ్చిన రెస్పాన్స్ కూడా గొప్ప సంతోషాన్ని ఇచ్చింది. ఈ చిత్రాన్ని ఈ నెల 24న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. ఈ సినిమా కోసం యూనిట్ అంతా చాలా హార్డ్ వర్క్ చేశాం. నిర్మాత బిఎన్ రావు ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు. శశి అద్భుతంగా డైరెక్ట్ చేశారు. యశ్విక నిష్కల, ఊర్వీ సింగ్ మంచి పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. సునీల్, తనికెళ్ళ భరణి, మురళి శర్మ, వెన్నెల కిషోర్ లాంటి సీనియర్లతో పని చేయడం గొప్ప అనుభవం. వాళ్ళ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఇది నా మొదటి సినిమా. మీ అందరి సపోర్ట్, ప్రేమ కావాలి' అని తెలిపారు.

'ఆత్మగౌరవం ఉన్న ప్రతి అబ్బాయి చూడాల్సిన సినిమా ఇది. ఆడ పిల్ల ఉన్న ప్రతి కుటుంబం చూడాల్సిన సినిమా. గత రెండు రోజులుగా సినిమా ప్రొజెక్షన్ చేసినపుడు వచ్చిన స్పందన గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. సెన్సార్ వాళ్ళు క్లైమాక్స్ చూసి, వాళ్ళ పాప గుర్తు వచ్చిందని చెప్పడం భావోద్వేగాన్ని కలిగించిది. ప్రతి ఒక్కరూ తప్పకుండా చూడాల్సిన సినిమా ఇది థియేటర్‌కి వచ్చిన వారు ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు' అని దర్శకుడు శశిధర్ చెప్పారు.

నాయిక యశ్విక నిష్కల మాట్లాడుతూ, 'ఈ అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు. అందరూ చూడాల్సిన సినిమా ఇది. మీ అందరి ప్రోత్సాహం కావాలి' అని అన్నారు. 'మంచి టీంతో కలిసి పనిచేయడం గొప్ప సంతోషాన్ని ఇచ్చింది. ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. ఇందులో నా పాత్ర చాలా వైవిధ్యంగా ఉంటుంది. ఈ సినిమాతో మరిన్ని అవకాశాలు వస్తాయని ఆశిస్తున్నాను' అని మరో నాయిక ఊర్వీ సింగ్ అన్నారు.

భారీ బడ్జెట్‌తో బిగ్ స్నేక్ కింగ్




యెలూరు సురేంద్రరెడ్డి

యెలూరు సురేంద్ర రెడ్డి సమర్పణలో బుద్ధ భగవాన్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై వస్తున్న సినిమా 'బిగ్ స్నేక్ కింగ్'. ఈ సినిమా మార్చి 3న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఇందులో భాగంగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఈనెల 14న గ్రాండ్‌గా జరుగనుంది.

చిత్ర సమర్పకుడు యెలూరు సురేంద్రరెడ్డి మాట్లాడుతూ, 'చైనాలోని ఒక ఆ గ్రామానికి చెందిన లీ కొంతమంది గ్రామస్తులను అక్రమ తవ్వకాల కోసం ఒక గుహ దగ్గరకు తీసుకువెళ్తాడు. అయితే, వారి కారణంగా వందేళ్లుగా నిద్రపోతున్న అతి పెద్ద పాము అనూహ్యంగా నిద్ర లేస్తుంది. దాని నుంచి తప్పించుకునే సమయంలో లీ మాత్రమే బ్రతికి బయటపడతాడు. కొన్ని రోజుల తర్వాత ఆ పెద్ద పామును తరిమికొట్టడానికి గ్రామ పెద్దలు యాగాలు చేయడం ప్రారంభిస్తారు. అప్పుడు మహారాజు కుమారుడు చెంగ్ ఆ గ్రామానికి వచ్చి వారికి సహాయం చేస్తాడు. లీ కుమార్తె మింగ్ యు కూడా అతనితో కలిసి పెద్ద పామును గ్రామస్తుల నుండి దూరంగా మళ్లించి డైనమైట్‌తో చంపేస్తారు. చివరగా, భూమిపై ఏ ప్రాణికి హాని చేయకూడదని గ్రామస్తులందరూ ప్రతిజ్ఞ చేస్తారు. అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిన చిత్రమిది. ఈచిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది' అని తెలిపారు.

రచయిత యడవల్లి కన్నుమూత



యడవల్లి వేంకట లక్ష్మీనరసింహశాస్త్రి

పలు తెలుగు, కన్నడ చిత్రాలకు రచన చేసిన యడవల్లి వేంకట లక్ష్మీ నరసింహశాస్త్రి (వైవీఎల్ ఎన్ శాస్త్రి -75) అనారోగ్యంతో విజయవాడలో శనివారం రాత్రి కన్నుమూశారు. యడవల్లిగా ఆయన చిత్రసీమలో ప్రసిద్ధులు. వీరి స్వస్థలం నెల్లూరు. 'నక్షత్రాలు' వచన కవితా సంపుటి, 'విరిగిన కొమ్మకు విరిసిన మల్లెలు' నవలతో రచయితగా మంచి గుర్తింపు పొందారు.

ఆ తర్వాత నిర్మాత రాధాకృష్ణమూర్తి ద్వారా చిత్రసీమలోకి అడుగుపెట్టారు. మాదిరెడ్డి సులోచన రాసిన 'తరం మారింది' అనే నవలను అదే పేరుతో రాధాకృష్ణమూర్తి తీసిన సినిమాకు తగిన విధంగా భాషను, యాసనూ సమకూర్చడానికి యడవల్లి సాయం చేశారు. అందుకోసం చెన్నై వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. ప్రఖ్యాత దర్శకులు సింగీతం శ్రీనివాసరావు, కమలాకర కామేశ్వరరావు, విక్టరీ మధుసూదనరావుతో పని చేసే అవకాశం ఆయనకు దక్కింది. నటీ లక్ష్మి యడవల్లిని కన్నడ సినీపరిశ్రమకు పరిచయం చేశారు. అప్పటి నుండీ తెలుగు సినిమాలతో పాటు కన్నడ చిత్రాలకు సైతం పని చేస్తూ ఉన్నారు. దాదాపు పదిహేను కన్నడ సినిమాలకు రచన చేశారు. ఓ తమిళ చిత్రానికి దర్శకత్వం వహించారు. 'తెలుగు సినిమాల్లో హాస్యం', 'తెలుగు సినీ దర్శక మాలిక - విజయ వీచిక', 'తెలుగు చిత్రాలలో ప్రగతి కిరణాలు' పుస్తకాలను రచించారు. పలు టీవీ సీరియల్స్‌కు, కథలు - మాటలు సమకూర్చారు. యడవల్లి కేంద్ర సెన్సార్ బోర్డ్ (సీబీఎఫ్‌సీ) సభ్యునిగా, లాంగ్వేజ్ ఎక్స్‌పర్ట్‌గా సేవలు అందించారు. యడవల్లి అంత్యక్రియలు ఆదివారం ఉదయం విజయవాడలో ముగిశాయని ఆయన సోదరుడు నాగేశ్వరరావు తెలిపారు. యడవల్లి మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు వందశాతం పనులను రూ.6,250 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే పూర్తి చేస్తామని అన్నారు. ఇందులో కేంద్ర సహకారం ఏమీ లేదన్నారు. మూడేండ్లలో దీన్ని పూర్తి చేస్తామని చెప్పారు. తద్వారా కాలుష్యం, సొంత కార్ల వినియోగం తగ్గుతుందని వివరించారు. రెండోదశలోనే బీహెచ్‌ఈఎల్ నుంచి లక్డికాపూల్ వరకు, నాగోల్ నుంచి ఎల్బీ నగర్ వరకు మెట్రోరైలును విస్తరించే పనులు చేపడతామన్నారు.

111 జీవో పరిధిలోని నిర్మాణాలపై త్వరలో నిర్ణయం

రాష్ట్రంలో 1985, జనవరి ఒకటి నుంచి 2015, అక్టోబర్ 28 వరకు నిర్మితమైన అనధికార నిర్మాణాలు, అతిక్రమణలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం బీఆర్ఎస్ పథకాన్ని తీసుకొచ్చామని మంత్రి కేటీఆర్ చెప్పారు. శాసనమండలిలో ఈ అంశాన్ని అధికార పార్టీ సభ్యుడు రాజేశ్వర్‌రావు లేవనెత్తారు. మంత్రి సమాధానమిస్తూ మున్సిపాల్టీల్లో 41,493, జీహెచ్‌ఎంసీలో 1,38,630, హెచ్ఎండీఏలో 32,258 కలిపి మొత్తం 2,12,381 దరఖాస్తులొచ్చాయని వివరించారు. బీఆర్ఎస్ పథకాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో సుపరిపాలన ఫోరం పిల్ వేసిందన్నారు. ఈనెల 16న దీనిపై విచారణ ఉందని అన్నారు. హైకోర్టు కేసును పరిష్కరించిన తర్వాత బీఆర్ఎస్ దరఖాస్తులపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో కట్టుకున్న ఇండ్లను క్రమబద్ధీకరించేందుకు 58 జీవో, కబ్జాలో ఉన్న భూములను క్రమబద్ధీకరించేందుకు 59 జీవోను ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తు చేశారు. లంచం ఇవ్వనిదే ఇంటి నిర్మాణానికి అనుమతి రాదనే పరిస్థితి గతంలో ఉండేదని చెప్పారు. అందుకే టీఎస్ఐపాఎస్ తరహాలో భవన నిర్మాణాల అనుమతి కోసం టీఎస్‌బీపాస్‌ను తెచ్చామన్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్ దాన్ని మెచ్చుకున్నారని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 21 రోజుల్లోనే భవన నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నామని అన్నారు.

టీఎస్‌బీపాస్ నిబంధనల మేరకే భవన నిర్మాణాలుంటాయని వివరించారు. గృహనిర్మాణ శాఖను రద్దు చేసి, రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో ఈ పనులను నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల కోరిక మేరకు 111 జీవో స్థానంలో 69 జీవోను తెచ్చామని అన్నారు. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ కాలుష్యం కాకుండా పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడతామని వివరించారు. అయితే 111 జీవో పరిధిలో గతంలో నిర్మాణాలు చేపట్టిన వాటిని ఏం చేయాలన్న దానిపై త్వరలో ప్రభుత్వం నిర్ణయం ప్రకటిస్తుందన్నారు. ధరణి వచ్చాక భూమి ఎక్కడున్న నమోదవుతుందని చెప్పారు. ఏమైనా సందేహాలుంటే లిఖితపూర్వంగా ఇస్తే పరిశీలిస్తామని సభ్యులను కోరారు.

జీఎస్టీ పరిహారంపై కోర్టుకెళ్తాం : తలసాని

జీఎస్టీ పరిహారం చెల్లించాలంటూ కోర్టును ఆశ్రయిస్తామని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే ఆ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జీఎస్టీ కింద ఇప్పటి వరకు రూ.16,570.42 కోట్ల నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పొందిందని వివరించారు. ఇంకా రూ.2,433.41 కోట్ల బకాయిలు విడుదల కావాల్సి ఉందన్నారు. 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు రూ.1,371.76 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.1,061.65 కోట్లు చెల్లించాలంటూ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని గుర్తు చేశారు. ఇది రాష్ట్రాలకు రావాల్సిన హక్కని చెప్పారు. కానీ కేంద్రం రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. కేంద్రం మెహర్బానీ చూపిస్తున్నదనీ, రాష్ట్రాలకు బిచ్చం వేస్తున్నట్టు వ్యవహరిస్తున్నదని అన్నారు. ఇది సరైన వైఖరి కాదన్నారు. పాలమీద జీఎస్టీ వేస్తూ పేదలను పీడిస్తున్నదని విమర్శించారు.

దశలవారీగా గురుకులాలకు శాశ్వత భవనాలు : కొప్పుల

రాష్ట్రంలోని 1,002 గురుకులాలకు దశలవారీగా శాశ్వత భవనాలను నిర్మిస్తామని ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పారు. ఏటా కొన్ని గురుకులాల భవనాలు నిర్మించాలనే ఆలోచనను సీఎం దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. తెలంగాణ రాకముందు 298 గురుకులాలుండేవని అన్నారు. ప్రస్తుతం 1,002 గురుకులాల్లో 5.31 లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని వివరించారు. అయితే గురుకులాల్లో పనివేళలు వేర్వేరుగా ఉన్న మాట వాస్తవమేననీ, అన్ని శాఖల మంత్రులు చర్చించి వాటిని సరిచేస్తామని అన్నారు. వాటిలో టీచరే వార్డెన్ విధులు నిర్వహిస్తారని చెప్పారు. ఇబ్బంది అవుతుందంటూ ఎక్కడా ఫిర్యాదులు రాలేదన్నారు.


ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిగా చెల్లించాం : గంగుల

రాష్ట్రంలో ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల్లేవనీ, పూర్తిగా చెల్లించామనీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ చెప్పారు. 2021లో బీసీ, ఈబీసీ విద్యార్థులు 4,23,829 మంది దరఖాస్తు చేసుకుంటే 3,55,885 మందికి రూ.314.14 కోట్లు చెల్లించామని వివరించారు. 2019-20లో బీసీ, ఈబీసీ విద్యార్థులు 7,36,666 మంది దరఖాస్తు చేస్తే, 7,31,167 మందికి రూ.1,017.37 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించామని అన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు 1.36 కోట్ల మంది విద్యార్థులకు రూ.11 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు.

కాగ్ నివేదిక ఎక్కడ...?

• అసెంబ్లీలో ప్రవేశపెట్టని సర్కార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ప్రతీ రాష్ట్ర అసెంబ్లీలోనూ వార్షిక బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వాలు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికను ప్రవేశపెట్టటం ఆనవాయితీ. రాష్ట్ర ప్రభుత్వ జమా ఖర్చులతోపాటు నిధుల దుబారా, దుర్వినియోగం, పథకాలు, కార్యక్రమాల్లోని లోపాలు, లొసుగులను కాగ్ తన నివేదికలో ఎత్తి చూపుతూ ఉంటుంది. తద్వారా ప్రజలకు సంబంధించిన సొమ్మును సరైన పద్ధతుల్లో వినియోగించేలా సర్కారుకు దిశా నిర్దేశం చేస్తుంది. అంతటి కీలకమైన కాగ్ నివేదికను ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టకపోవటం గమనార్హం. చివరి రోజు కూడా దాని ప్రస్తావన లేకుండానే సమావేశాలు ముగిశాయి. ప్రధాన ప్రతిపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ... ఆదివారం ఈ అంశాన్ని శాసనసభలో లేవనెత్తినప్పటికీ ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి సమాధానం రాకపోవటం గమనార్హం.

రాష్ట్రంలో ఆసియా జర్నలిస్టుల బృందం పర్యటన

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆసియన్ ఇండియా మీడియా ఎక్చేంజ్‌లో భాగంగా 8 ఆసియా దేశాలకు చెందిన 17 మంది జర్నలిస్టుల బృందం తెలంగాణలో మూడు రోజుల పర్యటనకు ఆదివారం ఉదయం హైదరాబాద్ చేరుకున్నారు. ఆసియన్ సెక్రటేరియట్‌కు చెందిన సీనియర్ ఆఫీసర్ పట్గియా టెంగ్‌ఫ్యూంగ్ ఆధ్వర్యంలో ఈ బృందం రాష్ట్రంలో పర్యటిస్తున్నది. థాయిలాండ్, బ్రూనై, కాంబోడియా, ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పీన్స్, వియత్నాం, థాయిలాండ్ దేశాలకు చెందిన మీడియా ప్రతినిధులు ఈ బందంలో ఉన్నారు.

శంషాబాద్ విమానాశ్రయంలో దిగిన ఈ బృందానికి రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వై. వెంకటేశ్వర్లు, సహాయ సంచాలకులు బిమల్ బాజ్‌పేయి స్వాగతం పలికారు. ఈ బృందం షామీర్‌పేటలో జరిగే నాల్గవ ఏషియన్ ఇండియా యూత్ సమ్మిట్‌లో పాల్గొంటుంది. అలాగే భారత్ బయోటెక్, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయాలతోపాటు వివిధ పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారు.

భగీరథా.. ఎన్నాండ్లీ వ్యథా..?

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొదలైన తాగునీటి ఎద్దడి
- ఏజెన్సీ గ్రామాల్లో పనిచేయని మిషన్ భగీరథ పథకం
- వృధాగా ట్యాంకులు.. అలంకారంగా నల్లాలు
- తాగునీటికి అల్లాడుతున్న ఆదివాసీ గిరిజనులు
- కన్నెత్తి చూడని అధికారులు.. పట్టించుకోని ప్రజాప్రతినిధులు



ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం పీచర గ్రామంలో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ నీటి నిల్వ చేసే సంపు ఇది. అనేక రోజులుగా ఇది పనిచేయకపోవడంతో ఈ ఊరికి భగీరథ నీటి సరఫరా నిలిచిపోయింది. గ్రామంలో ఉన్న చేతిపంపులు కూడా మరమ్మతులకు గురికావడంతో గ్రామస్తులు తాగునీటికి అల్లాడుతున్నారు. ఊరి చివర ఉన్న ఓ చేతిపంపు నామమాత్రంగా పనిచేస్తుండటంతో ఊరంతా అక్కడికి వెళ్లి రోజువారీ నీటి అవసరాలను తీర్చుకుంటున్నారు. ఇక మూగజీవాల పరిస్థితి దయనీయంగా మారింది.

నేరడిగొండ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో నీటి గోస ఇది. గ్రామంలో రెండేండ్ల కిందట మిషన్ భగీరథ ట్యాంకు నిర్మించి నల్లాలు బిగించినా.. ఫలితం లేకుండా పోయింది. ప్రారంభించిన నాటి నుంచి ఈ ఊరికి భగీరథ నీరు సరఫరా కావడం లేదు. దాంతో ఊరి పొలిమేరలో ఉన్న ఓ చేతిపంపు నుంచి గ్రామస్తులు రోజూ ఇలా బిందెలతో నీటిని తీసుకువస్తూ అవస్థలు పడుతున్నారు. మరికొన్ని రోజులు అయితే ఈ చేతిపంపు నుంచి కూడా నీరు వచ్చే పరిస్థితి ఉండదని.. ఆ సమయంలో మరింత ఇబ్బందులు ఎదురవుతాయని గ్రామస్తులు చెబుతున్నారు.

లక్ష్మీపూర్ గ్రామంలో సుమారు 100వరకు పశుసంపద ఉంటుంది. వీటికి తాగునీటిని అందించేందుకు గ్రామస్తులు ఊరి చివరన ఓ తొట్టె నిర్మించి స్థానికంగా ఉన్న చేతి పంపు ద్వారా నీటిని ఇందులో నింపుతున్నారు. దాంతో ఆ గ్రామానికి చెందిన పశువులు ఇలా దాహం తీర్చుకుంటున్నాయి.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో తాగునీటి తండ్లాట మొదలైంది. కొండలు, గుట్టలు ఎక్కి ఊరికి చేరిన మిషన్ భగీరథ పథకం పనిచేయడం లేదు. గిరి గ్రామాల్లో ఎక్కడ చూసినా భగీరథ ట్యాంకులు అందంగా కనిపిస్తున్నా.. వాటి ద్వారా నీటి సరఫరా మాత్రం జరగడం లేదు. ఈ పథకం పనిచేయకపోవడం.. అక్కడ ఉన్న చేతిపంపులు మూలకుపడిపోవడంతో ఆదివాసీ గిరిజనులు తాగునీటికి తండ్లాడుతున్నారు. ఊరికి దూరంగా.. చాలా భారంగా పనిచేస్తున్న చేతిపంపుల వద్ద గంటల తరబడి నిరీక్షించి తాగునీటి అవసరాలను తీర్చుకుంటున్నారు. భగీరథ పథకం దరిచేరకపోవడం..ఉన్న నీటి వనరులు పనిచేయకపోవడంతో గిరిజన గ్రామాలు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. ఏటా ఈ సమస్య ఉత్పన్నమవుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించడం లేదనే విమర్శలున్నాయి. ఉమ్మడి జిల్లాలోని ఆయా పల్లెల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.కోట్లాది నిధులు వెచ్చించి మిషన్ భగీరథ ట్యాంకులు, నీటి నిల్వ సంపులు నిర్మించినా ఫలితం లేకుండా పోతోంది. అనేక గ్రామాల్లో అలంకార ప్రాయంగా మారుతున్నాయి. ఏదో ఒక కారణంతో నెలల తరబడి తాగునీటి సరఫరా నిలిచిపోతోంది. నేరడిగొండ మండలం పీచరలో భగీరథ ట్యాంకులతో పాటు ఇంటింటికి నల్లాలు బిగించినా వాటి ద్వారా నీరు సరఫరా కావడం లేదు. ఇదే పంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. గ్రామంలోనైతే ఈ పథకం ప్రారంభించి రెండేండ్లు గడిచినా ఒక్కరోజు కూడా నల్లాల ద్వారా నీళ్లిచ్చిన దాఖలాలు లేవని గ్రామస్తులు చెబుతున్నారు. ఇలా అనేక ఆదివాసీ గిరిజన గ్రామాల్లో తాగునీటి దుస్థితి నెలకొంది. మరోపక్క గ్రామాల్లో ఇది వరకే వేసిన చేతిపంపులు కూడా మరమ్మతులు గురికావడం.. ఉన్న వాటి నుంచి నీళ్లు సక్రమంగా రాకపోవడంతో మనుషులతో పాటు గ్రామాల్లోని పశువులు నీటి కోసం తిప్పలు పడుతున్నాయి. ఏజెన్సీలోని అనేక గిరి గ్రామాల్లో ఎక్కడ చూసినా భగీరథ ట్యాంకులు..నీటిని నిల్వ చేసే సంపులు.. గ్రామాల్లో ఇంటి ముందర నల్లాలు కనిపిస్తున్నా వాటి ద్వారా నీరు సరఫరా కావడం గగనంగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు.

కన్నెత్తి చూడని అధికారులు..!

జిల్లాలోని అన్ని గ్రామాల్లో భగీరథ ట్యాంకులు నిర్మించి నల్లాలు బిగించడంతో అధికారులు భరోసాతో ఉన్నారు. అన్ని గ్రామాల్లో నీటి సరఫరా జరుగుతోందని.. ఎక్కడా నీటి సమస్య లేదని సభలు, సమావేశాల్లో చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం అనేక గ్రామాల్లో నీటి సరఫరా కాకపోవడంతో గిరిజనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ అధికారులు మాత్రం అటువైపు మాత్రం కన్నెత్తి చూడటం లేదు. ఆయా గ్రామాల ప్రజలు మండల స్థాయి అధికారులకు సమస్య విన్నవించినా వారు పట్టించుకోకపోవడంతో గత్యంతరం లేక చేతిపంపులు, స్థానికంగా ఉండే బావుల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. ప్రజాప్రతినిధులు సైతం ఆయా గ్రామాలకు వెళ్లకపోవడంతో సమస్య తెలియడం లేదు. ఎన్నికల సమయంలో తప్పితే.. మిగితా రోజుల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు అటువైపు కన్నెత్తిచూడరనే విమర్శలు ఆయా గ్రామస్తుల నుంచి వినిపిస్తున్నాయి. ముఖ్యంగా భగీరథ పథకం ప్రారంభమైనప్పటి నుంచి గ్రామాల్లో చేతిపంపుల మరమ్మతులను పట్టించుకోవడం లేదు. గతంలో ఆర్‌డబ్ల్యూఎస్, ఐటీడీఏ ద్వారా తాగునీటి అవసరాలకు నిధులు కేటాయించే ఈ శాఖలు కొన్నేండ్ల నుంచి వీటిని పూర్తిగా నిలుపుదల చేశాయి. దీంతో చాలా గ్రామాల్లో చేతిపంపులు పనిచేయకుండా మూలకుపడిపోయాయి.

చేతిపంపు నీటినే తాగుతున్నాం :
బైరి సోమేష్, పీచర, నేరడిగొండ మండలం

గ్రామంలో నిర్మించిన మిషన్ భగీరథ పథకం ప్రారంభమైన నాటి నుంచి నీళ్లు రావడం లేదు. ట్యాంకు, నీటి నిల్వ కోసం సంపు, ఇంటింటికి నల్లాలు బిగించినా ఉపయోగం లేకుండా పోతోంది. దాంతో గ్రామానికి చెందిన ఓ రైతు తన చేనులోని బోరు ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. మిగితా అవసరాల కోసం ఊరి చివరనున్న చేతిపంపు నుంచి తెచ్చుకుంటున్నాం. అధికారులు దృష్టిసారించి నీటి సరఫరా చేయాలి.

ఇప్పటి వరకు నీటి సరఫరా లేదు:
ఆడెం భీంరావు, గ్రామ పటేల్, లక్ష్మీపూర్

మా ఊరిలో మిషన్ భగీరథ ట్యాంకు నిర్మించి రెండేండ్లు గడిచింది. ఇంటింటికి నల్లాలు కూడా బిగించారు. కానీ ఇప్పటి వరకు నీటి సరఫరా మాత్రం జరగడం లేదు. మూడు కాలాల పాటు గ్రామ చివరలో ఉన్న చేతిపంపు నుంచి నీటిని తెచ్చుకుంటూ దాహం తీర్చుకుంటున్నాం. ప్రతి వేసవిలో తాగునీటికి గ్రామస్తులే కాకుండా పశువులు కూడా ఇబ్బందులు పడుతుంటాయి.

పోడుభూములను సర్వే చేసి పట్టాలివ్వాలి

- సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు



నవతెలంగాణ-కొణిజర్ల

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం ఎల్లన్ననగర్ గ్రామ ప్రజలు సాగుచేసుకుంటున్న పోడు భూములను సర్వే చేసి పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఎల్లన్ననగర్ గ్రామం నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ప్రారంభించి మాట్లాడారు. ఎల్లన్ననగర్ గ్రామం నిర్మించి 30 ఏండ్లు అవుతుందని, ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పోడు భూములను సర్వే చేయాలని అధికారులను ఆదేశించినప్పటికీ, గ్రామంలో ఉన్న పోడు భూములను ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు సర్వే చేయడం లేదని ఆరోపించారు. ఈ పాదయాత్రను చూసైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో పోడుభూములను సాగు చేసుకుంటున్న వారికి సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు. పాదయాత్రలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి కే.అర్జున్‌రావు, మండల కార్యదర్శి పాశం అప్పారావు, గోగుల స్వాములు, రాపోలు శ్రీను, గండికోట బాబు, శ్రీను, లక్ష్మణ్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు తమ్మినేని పరామర్శ



నవతెలంగాణ-కొణిజర్ల

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదివారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల పరిధిలోని సిద్దిక్ నగర్, లాలాపురం గ్రామాల్లో పర్యటించారు. సిద్దిక్ నగర్ గ్రామానికి చెందిన రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్రమల మాధవరెడ్డి మాతృమూర్తి సావిత్రమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా లాలాపురంలో సీపీఐ(ఎం) సీనియర్ జిల్లా నాయకులు సంక్రాంతి మధుసూదన్ రావు ఇంటికి వెళ్లి ఆయన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమ్మినేని వీరభద్రం వెంట సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య వీరభద్రం, పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, నాయకులు చింతనిప్పు చలపతి రావు, సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నరసయ్య, దొడ్డపనేని కృష్ణార్జునరావు, సంక్రాంతి నరసయ్య, పగిడిపల్లి కాటయ్య, తదితరులు ఉన్నారు.

మా 'డబుల్' ఇండ్లు మాకే కావాలి



- మరోసారి సర్వే చేస్తామన్న అధికారులను అడ్డుకుంటామంటూ..
- డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ఎదుట ఆందోళనలో లబ్దిదారులు

నవతెలంగాణ-జనగామ

తమ ఇండ్లు తమకే కావాలని ఇందిరమ్మ మూడో విడత లబ్దిదారులు పట్టు పట్టారు. 2013లో ఎంపిక చేసి పట్టాలు పొందిన లబ్దిదారులకు కాకుండా మరోసారి సర్వే చేసి లబ్దిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు సోమవారం నిర్వహించిన గ్రామ సభలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సుమారు 500 మందికి పైగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ఎదుట ఆందోళనకు దిగారు. తమ ఇండ్లు తమకే దక్కాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బాణాపురం ఇందిరమ్మ మూడో విడత డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద ఆందోళనకు దిగారు. చీకట్లోనైనా తమ ఇండ్లలోనే ఉంటామని భీష్మించి కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం పట్టాలిచ్చిన లబ్దిదారులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాల్సిందేనని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేసి వెంటనే లబ్దిదారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇందిరమ్మ మూడో విడత లబ్దిదారులకు ఇచ్చిన పట్టాలకు ఇండ్లు చూపించకపోవడంతో బాధితులు పలు సందర్భాల్లో అధికారులను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. దాంతో విసిగివేసారిన లబ్దిదారులు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఆక్రమించుకొని చలి సైతం లెక్కచేయకుండా అక్కడే ఆందోళనకు దిగారన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి పట్టా ఉన్న ప్రతి ఒక్కరికీ ఇండ్లను అప్పగించాలని డిమాండ్ చేశారు. కాగా, ఆందోళన ఇంకా కొనసాగుతూనే ఉంది. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, చందు నాయక్, పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి, పల్లెర్ల లలిత, రజిత, కొండ వరలక్ష్మి, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిదో పెండ్లికి సిద్ధమైన..


- దొంగ బాబా గుట్టు రట్టు

నవతెలంగాణ- మెహిదీపట్నం

భూతవైద్యం పేరుతో ఏడుగురిని పెండ్లి చేసుకున్న ఓ దొంగ బాబా 8వ పెండ్లికి సిద్ధమయ్యాడు. అయితే అతను అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి పెండ్లికి రాలేదు. దాంతో వధువు బంధువులకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయగా దొంగ బాబా గుట్టురట్టయింది. హైదరాబాద్‌లోని లంగర్‌హౌజ్ సీఐ శ్రీనివాస్, బాధిత యువతి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ టోలిచౌకికి చెందిన 18 ఏండ్ల యువతి మూడేండ్లుగా ఏపీలోని నెల్లూరులో రెహ్మతాబాద్ దర్గాకు చెందిన 54 ఏండ్ల హఫీజ్ పాషా వద్ద అనారోగ్యానికి చికిత్స తీసుకుంటోంది. ఈ క్రమంలోనే యువతిని పెండ్లి చేసుకుంటానని బాబా నమ్మించాడు. యువతి కుటుంబసభ్యులు కూడా ఒప్పుకోవడంతో టోలిచౌకి ఫంక్షన్ హాల్‌లో శనివారం రాత్రి 11 గంటలకు వారి వివాహం జరగాల్సి ఉంది. అయితే పెండ్లికి బాబా రాలేదు. బాబా అనుచరులు వచ్చి బాబాకు గుండెపోటు వచ్చిందని.. పెండ్లి వాయిదా వేసుకోవాలని చెప్పారు. అయితే వధువు బంధువులు అనుమానంతో లంగర్ హౌజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఆ బాబాకు ఇదివరకే ఏడు పెండ్లీండ్లు అయినట్టు తెలిసింది. ప్రస్తుతం అతను ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని, డిశ్చార్జి అవ్వగానే అతన్ని పోలీసులు అరెస్టు చేయనున్నారని సమాచారం. కాగా, దొంగ బాబా తన కూతురును ట్రాప్ చేశాడని ఆమె తండ్రి ఆరోపించారు. తన కూతురికి పెద్ద ఆరోగ్య సమస్య ఉందని పెండ్లి బంధంతో అది నయమవుతుందని, లేకపోతే చనిపోతుందని బాబా బెదిరించడం వల్లే ఈ పెండ్లికి ఒప్పుకున్నామని తెలిపారు. పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేయాలని కోరారు.

గురుకుల పాఠశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

- హాస్టల్ పైఅంతస్తు నుంచి దూకడంతో తీవ్ర గాయాలు
- ఆస్పత్రికి తరలించిన పోలీసులు
- గురుకులాల్లో పట్టింపు కరువు.. భద్రత శూన్యం..



నవతెలంగాణ-గంగాధర :

గురుకుల పాఠశాల విద్యార్థిని హాస్టల్ నాల్గవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు యత్నించింది. ఈ ఘటన కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో ఆదివారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ గ్రామానికి చెందిన హాసిని గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. అయితే ఆదివారం సెలవు కావడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను చూడటానికి హాస్టల్‌కు వస్తూ వెళ్తుంటారు. హాసిని తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం వల్ల ఆదివారం హాస్టల్‌కు రాలేకపోయారు. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన విద్యార్థిని తనను ఎవ్వరూ పట్టించుకోవడం లేదనే దిగులుతో హాస్టల్ పై అంతస్తు నుంచి దూకింది. తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాజు తెలిపారు. కాగా, విద్యార్థులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాల్సిన హాస్టల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పట్టింపులేని ధోరణితో వ్యవహరించడం వల్లే విద్యార్థిని హాస్టల్ పై అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్ విద్యార్థులతో స్థానికంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు కరీంనగర్‌లో నివాసం ఉంటూ ఉదయం వస్తూ సాయంత్రం వెళ్తున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ఫిరాయింపుల కేసును సీబీఐకి అప్పగించాలి

- ధరణి పేరుతో భూ కబ్జాలు
- పార్టీ కార్యాలయాన్ని అప్పజెప్పాలి : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-మణుగూరు

పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ 12 మంది ఎమ్మెల్యేల కేసును సీబీఐ విచారించాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హెచ్చరించారు. హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపుల పేరుతో మొహినాబాద్ ఫామ్ హౌస్‌పై నమోదైన కేసును బీజేపీ సీబీఐకి అప్పగించినట్టే, కాంగ్రెస్ నుంచి వెళ్లిపోయిన 12 మంది ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసును కూడా సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై గెలిచి అమ్ముడుపోయిన ఎమ్మెల్యేలు మళ్లీ అసెంబ్లీ గడప తొక్కకుండా చేస్తామని హెచ్చరించారు. ధరణి పేరుతో తెలంగాణ రైతన్నను అతిపెద్ద ప్రమాదంలో రాష్ట్ర ప్రభుత్వం పడేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వేలాది ఎకరాలు ఆక్ర మించేందుకే ధరణి పథకం పుట్టుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కౌలు రైతులకు కూడా రైతు బంధు ఇస్తామని హామీ ఇచ్చారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ధరణి పథకాన్ని రద్దు చేస్తామన్నారు. కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టు కుంభకోణం కంటే ధరణి దేశంలోనే అతిపెద్ద కుంభకోణంగా మారబోతుందని తెలిపారు. గోదావరి ముంపు మండలాల్లో నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కార్య కర్తలు కష్టపడి కట్టుకున్న మణుగూరు పార్టీ కార్యాలయాన్ని వెంటనే అప్పగిం చాలని గౌరవంగా కోరుతున్నామన్నారు. ఎమ్మెల్యే రేగా కాంతారావు అప్పగిం చకుంటే జరగబోయే పరిణామాలు అన్నింటికీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని చెప్పారు.

పార్టీ మారడంతో పినపాక ఎమ్మెల్యే పొందిన లబ్దిని పూర్తిస్థాయిలో విచా రణ జరిపి ప్రజలకు అప్పగించే పని కాంగ్రెస్ చేసి తీరుతుందని వెల్లడించారు. అశ్వాపురంలో రాత్రి బస చేసిన రేవంత్‌రెడ్డి.. పార్టీ స్థానిక నాయకులతో సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. సోమవారం ఇక్కడి నుంచి యథావిధిగా పాదయాత్ర కొనసాగనుంది. పాదయాత్రలో కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరావు, వెంకటరమణ, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారుల నాయకుడు మోడీ

- అదానీ కుంభకోణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణ జరిపించాలి : ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్
- బీజేపీ స్టేట్ ఆఫీస్ ముట్టడికి ఆప్ యత్నం.. అరెస్టు



నవతెలంగాణ-సిటీబ్యూరో, సుల్తాన్ బజార్

దేశ సంపదను కొల్లగొడుతున్న అదానీ, అంబానీ లాంటి గ్యాంగ్‌స్టర్ పెట్టుబడిదారులకు మోడీ నాయకుడని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్ విమర్శించారు. అదానీ కుంభకోణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ పిలుపిచ్చిన దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా అదివారం హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ఆప్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముట్టడికి యత్నించారు. ఆ పార్టీ జెండాలు, ప్లకార్డులు చేతబూని ఎల్ఐసీ, ఎస్‌బీఐలను రక్షించాలంటూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆప్ కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరగడంతో పలువురు ఆప్ కార్యకర్తలు కిందపడిపోయారు. ఆందోళనలో పాల్గొన్న వారిని అరెస్ట్ చేసి నగరంలోని పలు పోలీస్ స్టేషన్‌లకు వారిని తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. అదానీ వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి ప్రధాని తన పదవిని దుర్వినియోగపరుస్తున్నారని విమర్శించారు. శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇజ్రాయెల్, నేపాల్, బంగ్లాదేశ్ లాంటి దేశాల్లో బొగ్గు, పోర్టులు, ఇంధనం, రవాణా, విద్యుత్ ప్రాజెక్టులను ఆదానీకి అక్రమంగా ఇప్పించారన్నారు. అదానీతో దోస్తీ దేశద్రోహం అని, ఇద్దరూ కలసి దేశ సంపదను దోచుకొని అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీ గ్రూప్ షేర్లలో ఎల్ఐసీ పెట్టుబడి విలువ రూ.77వేల కోట్ల నుంచి రూ.53వేల కోట్లకు పడిపోయిందని, ఫలితంగా ఎల్ఐసీకి రూ.23,500 కోట్ల నష్టం వాటిల్లిందని చెప్పారు. ఎల్ఐసీకి 'పబ్లిక్ మనీ' ద్వారా సమకూరిన నిధులని ప్రధాని మోడీకి తెలియదా.. ఈ ప్రజా సొమ్ముకు ఎవరు భద్రత కల్పిస్తారని ప్రశ్నించారు. ఆ అక్రమ నిధులను బీజేపీ ఉపయోగించి ఎమ్మెల్యేలు, ఎంపీలను కొనుగోలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది మంది భారతీయులు తమ పొదుపులను ఎల్ఐసీ, ఎస్‌బీఐ, పీఎన్‌బీలలో దాచారని, ప్రజలకు తమ పొదుపు డబ్బును ఎవరు చెల్లిస్తారని అని ప్రశ్నించారు. తక్షణమే ప్రధాని మోడీ మౌనం వీడి అదానీ కుంభ కో ణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ లేదా సు ప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు రాములు గౌడ్, శోభన్ భూక్యా, నేతలు డాక్టర్ హరిచరణ్,టి. రాకేష్ సింగ్, ఆఫ్జల్, మజీద్ పాల్గొన్నారు.

హైనా దాడిలో 46 గొర్రెలు మృత్యువాత



నవతెలంగాణ-ఆమనగల్

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం ముక్తమాధారం గ్రామంలో శనివారం రాత్రి కట్ల శ్రీశైలం గొర్ల మందపై హైనా దాడి చేసింది. ఈ ఘటనలో మందలోని 46 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఇందులో 30 గొర్రెలు ఘటన సమయంలోనే మృతి చెందగా, 13 తీవ్ర గాయాలకు గురై చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి మృత్యువాతపడ్డాయి. అదేవిధంగా మిగిలిన 3 గొర్రెలు కనిపించకుండా పోయినట్టు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఫారెస్టు, పశువైద్య శాఖ అధికారులు విజయ్ భాస్కర్ రెడ్డి, భాను నాయక్ ఆదివారం ఉదయం ఘటనా స్థలాన్ని సందర్శించారు. బాధిత రైతుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నివేదిక రూపొందించి జిల్లా ఉన్నత అధికారులకు నివేదిస్తామని చెప్పారు. బాధితుడు శ్రీశైలంను కడ్తాల్ మండల జడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ పరామర్శించి రూ.10వేలు అందజేశారు. కాంగ్రెస్ నేతలు రూ. 6 వేల ఆర్థిక సాయం చేశారు.

పదవీ కాలం ముగియనున్న ఎమ్మెల్సీలకు సన్మానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చే మార్చి, మే నెలలో పదవీ కాలం ముగియనున్న ఎమ్మెల్సీలు వుల్లోల గంగాధర్ గౌడ్, ఎలిమినేటి కృష్ణ రెడ్డి, కుర్మయ్యగారి నవీన్ కుమార్,సయ్యద్ అమిన్ ఉల్ హసన్ జాఫ్రీ, కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, డి.రాజేశ్వర్ రావు, ఫరూక్ హుస్సేన్‌లను ఆదివారం శాసనమండలి ప్రాంగణంలో సన్మానించారు. మండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆర్థిక మంత్రి హరీశ్‌రావు, శాసనసభా వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ వారిని ఘనంగా సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి,మధుసూదనా చారి, శేరి శుభాష్ రెడ్డి, ఎం.యస్ ప్రభాకర్ రావు, ఎల్.రమణ, రఘోత్తం రెడ్డి, కోటి రెడ్డి, దయనంద్, యాదవ రెడ్డి, దండే విఠల్, కూచుకుల్లా దామోదర్ రెడ్డి, తెలంగాణ శాసనసభ కార్యదర్శి డాక్టర్ నరసింహా చార్యులు, బీఆర్ఎస్ఎల్పీ కార్యదర్శి రమేష్ రెడ్డి, పాల్గొన్నారు.

రైతులు ఆత్మవిశ్వాసంతో ఉన్నారు

- బీఆర్ఎస్ శాసనసభ్యులు గండ్ర

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సీఎం కేసీఆర్ చేపట్టిన సంస్కరణల ఫలితంగా రైతులు ఆత్మవిశ్వాసంతో ఉన్నారని బీఆర్ఎస్ సభ్యుడు గండ్ర వెంకట రమణారెడ్డి చెప్పారు. రైతుల కుటుంబాలను ఆదుకునేందుకు రైతు బీమా పథకాన్ని తెచ్చారని గుర్తు చేశారు. రైతు పక్షపాతిగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతున్నదన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రజలు సైతం ఇక్కడి ఉపాధి పొందుతూ...సీఎం కేసీఆర్‌ను అభినందిస్తున్నారని వివరించారు.

పాత బస్తీకి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి

- ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చలో ప్రధాన ప్రతిపక్ష నేత అక్బరుద్దీన్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం పాత బస్తీకి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ప్రధాన ప్రతిపక్ష నేత అక్బరుద్దీన్‌ఓవైసీ కోరారు. ఉర్దూ అకాడమీ, ఉర్దూ కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖల్లోని ఉర్దూ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఆదివారం శాసనసభలో ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రవేశ పెట్టిన ద్రవ్యవినిమయ బిల్లుపై ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలను 22 రోజులు నిర్వహించాలంటూ స్పీకర్‌కు ఎంఐఎం లేఖ రాసిందని గుర్తు చేశారు. స్వల్పకాలిక చర్చలో 25 అంశాలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు. ఎనిమిది రోజుల్లోనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను విజయవంతంగా నిర్వహించారంటూ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, తన్నీరు హరీశ్‌రావును ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. హైదరాబాద్‌లో డ్రగ్స్ విచ్చలవిడిగా అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి,కొకైన్, కల్తీ నూనె తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీటితో యువత పెడదోవ పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్లను అడ్డగోలుగా రాస్తున్నారనీ, వాటి ప్రభావం తీవ్రంగా ఉంటోందని తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియాను నియంత్రించాలని డిమాండ్ చేశారు.

పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి

సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

పత్తి కొనేందుకు కేంద్రం వెనకడుగు వేస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ యా రైతులను ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. నిరుద్యోగ భృతి, ఐకేపీ ఉద్యోగులకు వేతనాలు, వీఆర్ఏలకు పేస్కేల్, సర్పంచులకు నిధులు ఇచ్చిన సమస్యలను పరిష్కరించాలని కోరారు, సేవాలాల్‌మహారాజ్ జయంతికి సెలవు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ముస్లింలకు రిజర్వేషన్లు. ఇంటిజాగా ఉన్నవారికి ఇల్లు కట్టుకునేందుకు రూ. 3 లక్ష లు అందజేయాలని డిమాండ్ చేశారు. మియాపూర్ నుంచి సదాశివపేట్ వరకు మెట్రోను పొడిగించాలని కోరారు. చేపలు అమ్ముకునే వారి కోసం ఔట్‌లెట్లు ఏర్పాటు చేయాలన్నారు. పోడు భూముల పంపిణీకి సంబంధించిన తేదీని ప్రకటించాలని కోరారు.జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి, వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్య, వైద్యానికి నిధులు పెంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నీటి కేటాయింపులు జరగడం లేదనీ, పార్టీలకు అతీతంగా పోరాడాలని సూచించారు. అందుకు తాము కలిసి వస్తామన్నారు. కరోనా నియంత్రణ లో కేంద్రం విఫలమైందన్నారు. ప్రప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ ఆస్తులను కూడబెడితే. మోడీ అధికారంలోకి వచ్చాక అమ్ముతున్నా రని విమర్శిం చారు. నెహ్రూ స్ఫూర్తివంతమైన పాలనను ఇప్పటిపాలకులు కొనసాగించాలని కోరారు.

మున్సిపాల్టీగా ఆసిఫాబాద్

- చట్ట సవరణ ఆమోదం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జానకాపూర్, గొడవెల్లి గ్రామాలను కలుపుతూ ఆసిఫాబాద్ గ్రామ పంచాయతీని మున్సిపాల్టీగా మారుస్తూ మంత్రి కేటీఆర్ ప్రవేశపెట్టిన మున్సిపాల్టీ చట్టం, 2019 సవరణ బిల్లును శాసనమండలి ఆమోదించింది. ఆదివారం మండలిలో నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన బోయలపల్లి, తాళ్ల నరసింహాపురం గ్రామాలను మున్సిపాల్టీ నుంచి మినహాయించి కొత్త గ్రామపంచాయతీలుగా చేసిన సవరణను సభ్యులు ఆమోదించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి మండలంలోని భద్రాచలం, సీతారామ్‌నగర్, శాంతినగర్‌లను గ్రామ పంచాయతీలుగా, బూర్గుంపహాడ్ మండలంలోని సారపాక గ్రామ పంచాయతీని సారపాక, ఐటీసీ గ్రామ పంచాయతీలుగా, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా రాజంపేట రెవెన్యూ గ్రామాన్ని గ్రామపంచాయతీగా సవరించారు. ఈ సవరణ బిల్లును సంబంధిత శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రవేశపెట్టగా సభ ఆమోదించింది. అనంతరం గురుకుల డిగ్రీ కళాశాలల్లో బీయస్సీ (వ్యవసాయం), బీయస్సీ (ఉద్యానశాస్త్రం) కోర్సులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధం కళాశాలగా ఇచ్చేందుకు వీలుగా చేసే సవరణ బిల్లును వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు. అదే విధంగా భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) సిఫారసు మేరకు బీయస్సీ ఆనర్స్ (గృహ విజ్ఞాన శాస్త్రం), పేరును బీయస్సీ ఆనర్స్ సమాజ విజ్ఞాన శాస్త్రంగా మార్చారు.

సామిడి కుమారుడి వివాహానికి హాజరైన సీపీఐ నేతలు



నవతెలంగాణ-హయత్‌నగర్

మన్సురాబాద్‌లోని ఎంఈ రెడ్డి గార్డెన్‌లో హయత్‌నగర్ మండల సీపీఐ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి పెద్ద కుమారుడు అయిన శశివర్ధన్ రెడ్డి వివాహానికి సీపీఐ జాతీయ నాయకులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్రచారి, పలు డివిజన్‌ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన

నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్‌లోని తిరుమల కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులను కాలనీవాసులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న మంచినీటి పైప్‌లైన్‌లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కాలనీ అధ్యక్షుడు వీరస్వామి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, వాటర్ వర్క్స్ మేనేజర్ రాజు, సూపర్‌వైజర్ బాలు, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ, అశోక్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



చెత్తకుప్పలుగా మారుతున్న ఖాళీ స్థలాలు

- ఖాళీ స్థలాలకు యజమానులు ప్రహరీ గోడ నిర్మించాలి
- ఖాళీ స్థలాలపై వేకెంట్ పన్ను వసూలుచేసే పద్ధతి నెలకొల్పాలి
- ఆయా కాలనీల సంక్షేమ సంఘం నాయకుల ఆవేదన

నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని కాలనీలో కాలనీ సంక్షేమ సంఘాలు సమైక్యంగా కాలనీలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతున్న తరుణంలో ఖాళీ స్థలాల యజమానులు తక్షణం తమ తమ స్థలాలలో నిర్మాణాలు చేస్తే మంచిదని, ఆ ఖాళీ స్థలానికి చుట్టూరా కాంపౌండ్ వాల్ నిర్మించుకుని, చెత్తచెదారం వేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లేకుంటే చెత్తాచెదారంతో పాటు పందికొక్కులు, పాములు, కుక్కలు చేరి అనేక వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని కాలనీ సంక్షేమ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే నగరంలో ఇలా వందలాది ఖాళీ జాగాలలో బాధ్యత లేనివారు తమ తమ ఇళ్లలోని చెత్తను వాటిలో వేయటం జరుగుతోంది. ఇరువైపులవారికి పందికొక్కులు, ఎలుకలు, పాములు చేరడంతో ఇతర కీటకాల వలన చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



వేకెంట్ పన్ను వసూలుచేసే పద్ధతి నెలకొల్పాలి

మహానగరాలయిన బెంగుళూరు, చెన్నై లాంటి చోట్ల వేకెంట్ పన్ను వసూలుచేసే పద్ధతి వుంది. ఇది ఒక రకంగా మంచిదేమో కూడ కాకపోతే చట్టం చేసో లేక నోటీసు ఇచ్చో చేయాలి. ఇలా ఖాళీ స్థలాలు సంవత్సరాల కాలంగ వుండటం వలన ఆయా కాలనీలలో అభివృద్ధి పనులకు కావలసిన అంటే రోడ్లు, వాటర్ లైనులు, డ్రైనేజీ పైపులు వేయటానికి అక్కడ వున్న తక్కువ మంది మీద అదనపు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని, మొదటి ప్లాటు తర్వాత నాలుగు ప్లాట్లు ఖాళీ ఆ చివరి వారు వుంటే ఈ పొడుగు లైన్ వేస్తేనే కానీ ఆ చివరి వారికి నీరు రాదు. మురుగునీటి సౌకర్యం రాదుకదా, పోనీ ఆ తర్వాత ఆ స్థలాలలో నిర్మాణం చేసినా అప్పటికే వేసిన రోడ్డు, వున్న పైపులకు కలపడానికైనా రోడ్ కటింగు చేయడం తప్పదని కాలనీ సంక్షేమ సంఘాలు నాయకులు అంటున్నారు.

వనస్థలిపురం డబుల్ రోడ్ పక్కన గల కాలనీ వారి రెస్పాన్స్

డబుల్ రోడ్ పక్కన 3 ఖాళీ స్థలాల వల్ల నరకం చూసాను. వాటి యజమానులతో కాంపౌండ్ వాల్ కట్టించాను. ఇప్పుడు హాయిగా ఉందని ఆ కాలనీ సంక్షేమ సంఘ నాయకులు తెలిపారు. గతంలో సోమేష్ కుమార్, మునిసిపల్ అడ్మిన్ సెక్రటరీగా వున్నపుడు చెన్నై, బెంగుళూరు నగరాలలో లాగ వేకెంట్ ట్యాక్సు ప్రపోస్ చేయమని లేఖ రాస్తే సంబంధిత కింద స్థాయి అధికారులకు ఆయన తెలియచేయటం జరిగిందని శారదా నగర్ కాలనీ సంక్షేమ సంఘ నాయకులు తెలిపారు. ఇలాగే స్థలాలపై పెట్టుబడి పెట్టే వారికి కాలనీ నివాసుల బాధ తెలియటంలేదని, గతంలో 200 రూపాయలు గజం చొప్పున కొని నేడు కనిష్ఠం 60వేలు గజానికి అమ్మటం జరుగుతుందని, ఆ పక్కనే వున్న వారు ఆ ఖాళీ స్థల యజమానుల వలన పడే బాధ అంతా ఇంతా కాదని, మునిసిపల్ శాఖమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి సంవత్సరానికి కనీసం 200 గజం చొప్పున ట్యాక్స్ వసూలు చేసేలా చట్టం చెయ్యాలని, ఆ డబ్బుతో ఆ కాలనీలో స్వచ్ఛ పారిశుధ్య కార్యక్రమం నిర్వహణ చేయవచ్చునని కాలనీ సంక్షేమ సంఘాలు తమ ఆవేదనతో కూడిన ఆలోచన వెల్లడించారు.



దశలవారీగా సమస్యల పరిష్కారం



నవతెలంగాణ-సంతోష్‌నగర్

డివిజన్ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడతామని ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్ రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్‌లోని పూర్ణోదయ కాలనీలో పర్యటించి, కాలనీవాసులతో చర్చించి వారికి కావాల్సిన అభివృద్ధి పనులను తెలుసుకొని సంబంధిత అధికారులకు వెంటనే అభివృద్ధి పనులను ప్రారంభించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కార్పొరేటర్ కోరారు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ మెంబర్స్ శ్రీధర్ రెడ్డి, అమ్రేష్ రెడ్డి, శశిధర్ మరియు బీజేపీ నాయకులు మధుకర్‌రెడ్డి, వీరేంద్రబాబు, అమర్నాథ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శరత్‌చంద్ర, వెంకట్ రెడ్డి, విశాల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దాం

అమరేందర్ రెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎల్మేటి అమరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న కొత్తపేట్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే పేద ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరిగిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు కొత్తపేట గ్రామస్తులు, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, మల్లేష్, చాంద్ పాషా, కృష్ణ, భువనేశ్వర్ గోవర్ధన్, శ్రీనివాస్, ఆనంద్, కిరణ్, శ్రీనివాస్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు అహ్మద్ హిబామ్, వంగేటి మధు సూధన్‌రెడ్డి, ఆంజనేయులు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పట్టని సర్కార్ పై సమరభేరి

- టీపీసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్
- పీర్జాదిగూడలో గడప గడపకు హాత్ సే హాత్ జోడో
- ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదు
- కాంగ్రెస్ పీర్జాదిగూడ అధ్యక్షుడు తుంగతుర్తి రవి



నవతెలంగాణ-బోడుప్పల్

కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జెండా ఊపి ప్రారంభించారు. గడపగడప కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం మొదటిరోజు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటవ డివిజన్లో విజయవంతంగా సాగింది. ఒకటో డివిజన్ కాలనీలలో ప్రతి గడపగడపకు తిరుగుతూ కార్పొరేషన్‌లో ఉన్న పెండింగ్ సమస్యలను కరపత్రం రూపంలో ప్రజలకు అందిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను హాత్ సే హాత్ జోడో కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తామని, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా అన్ని రాష్ట్రాల్లో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజా ప్రతినిధులు పాలన పక్కకు పెట్టి పంపకాల గొడవలతో కాలయాపన చేస్తున్నారని ఒకటో డివిజన్లో సరైన సీసీ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ లేదని అన్నారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ మొదటి డివిజన్లో వరద ప్రభావిత కాలనీలు ఎక్కువగా ఉన్నాయని గతంలో వచ్చిన వరదలకు ప్రజలు తీవ్రంగా నష్టపోయారని త్వరగా ఎస్ఎన్‌డిపి పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి సరిత వెంకటేష్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు షాఫి రుద్దీన్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీలత బాద్రునాయక్, మేడ్చల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కుర్రి మహేష్, 1వ వార్డ్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎం.డి మజర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయుకులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, జంగా చారి, రమేష్, నాదంగౌడ్, పవన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి ఏమైందో ఎమ్మెల్యే చెప్పాలి

మల్ రెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్

గత ఎన్నికల్లో యువకులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి హామీ ఏమైందో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చెప్పాలని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వడంలేదో చెప్పాలని మల్‌రెడ్డి రాంరెడ్డి డిమాండ్ చేశారు. ఒక్కొక్క నిరుద్యోగ యువతీ,యువకులకు నెలకు రూ.3116/-ల చొప్పున 50నెలలకు గాను సుమారుగా 1,55,800/- రూపాయలు ఇవ్వకుండ మోసం చేసిందని అయన తెలిపారు. వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయడంలేదని ప్రశ్నించారు. నమ్మి ఓటేసిన ఎల్బీనగర్ ప్రజలను నట్టేట ముంచి అభివృద్ధి కోసం పార్టీ మారాను అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే ఇప్పటివరకు నియోజకవర్గానికి ఎమ్మెల్యే నిధుల నుంచి ఏ అభివృద్ధి పనులు చేశారో ప్రజలకు వివరించాలని అయన డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో హంగామా చేయడం తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా జాబ్ మేళా నిర్వహించిన సుధీర్‌రెడ్డి ఎంతమంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారో తెలపాలని డిమాండ్ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అధ్యక్షుడిగా ఉన్న సుధీర్‌రెడ్డి ఎంతమంది నియోజకవర్గ ప్రజలకు అందులో ఉపాధి కల్పించాడో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంతో పోరాడి ప్రభుత్వ ఉద్యోగాలు ఎందుకు తీసుకురాలేకపోతు న్నాడో, నిరుద్యోగ భృతి ఎందుకు అందించలేకపోతున్నాడో ప్రజలకు వివరించాలని మల్ రెడ్డి రాంరెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచి అభివృద్ధి కోసం టీఆర్ఎస్‌కి వెళ్లానన్న సుధీర్ రెడ్డి ఎవరి అభివృద్ధి కోసం వెళ్లాడో నియోజకవర్గ ప్రజలకు తెలిసి పోయిందన్నారు.

పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని భాష్యం స్కూల్లో 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థుల వీడ్కోలు వేడుకలు కిన్నెర గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. పలు సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొని, ఆటపాటలతో ఎంతో ఆనందంగా గడిపారు. విద్యార్థినీ విద్యార్థులు తమ ఉపాధ్యాయుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల జోనల్ ఇన్‌చార్జ్ బి.అంకమ్మరావు మాట్లాడుతూ తమ పాఠశాలలో విలువలతో కూడిన విద్యను అందించడమే తమ లక్ష్యం అన్నారు. ఒకే కుటుంబంగా ఉంటూ పదో తరగతి విద్యను పూర్తి చేసుకుని చదువులకు ముందుకు సాగుతున్న విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందించారు. రాబోయే పబ్లిక్ గేమ్స్‌లో అత్యున్నత స్థానాలను పొందాలని విద్యార్థులకు ఆయన సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, విద్యార్థినీ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



భారతీయ సాంప్రదాయాలను కాపాడుకోవాలి

ఏజీఎం హేమంబార్

నవతెలంగాణ- సరూర్‌నగర్



వివిధ రాష్ట్రాల్లో ఆటవికుల జీవన విధానం, వారి స్థితిగతులపై అవగాహన కల్పించే విధంగా చిన్నారులు వేసిన నాటకము, వేషధారణ ఎంతో ఆకట్టుకున్నాయని నారాయణ పాఠశాల ఏజీఎం హేమంబార్, ఆర్ఐ రవిప్రసాద్ అన్నారు. 'భారత జంబూద్వీప మహోత్సవం' కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రకృతి మమేకమై, జీవజాతులను తమతో సమానంగా భావించి ఆటవికుల జీవన పరిస్థితులు కళ్ళకు కట్టే విధంగా చిన్నారులు చేసిన ప్రదర్శన ఎంతో ఆకట్టుకుందన్నారు. తమ పాఠశాలలో సంస్కృతికి, సాంప్రదాయాలకు సంబంధించిన ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిప్రసాద్, ఏఓ రాధ, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ జోన్ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్

నవతెలంగాణ-బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్‌లోని అల్మాస్‌గూడలో ఉన్న గ్రీన్ జోన్ సమస్యను పారిష్కారం చేయాలని కోరుతూ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రంశేఖర్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం రంగారెడ్డి కలెక్టర్ హరీష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కాలంగా గ్రీన్ జోన్ సమస్య పరిష్కారం కోసం విద్యా శాఖ సబితా ఇంద్రారెడ్డి సూచన మేరకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఎంతో కాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, కాలనీవాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలయేసు వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తుర్కయంజాల్



తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడలో బాలయేసు వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు సికింద్రాబాద్ బోయగూడ నుండి ప్రత్యేక వాహనంలో బాలయేసు ఉత్సవ విగ్రహాన్ని కమ్మగూడ బాలయేసు పుణ్యక్షేత్రంకు తీసుకువచ్చారు. ఉదయం 11గంటలకు ఆర్చి బిషప్ పూల అంథోని దివ్యబలి పూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు బైబిల్ సందేశాన్ని అందించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు పొలిశెట్టి ప్రేమకుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి బాలయేసు పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చర్చి ఫాదర్ యా.జె చిన్నపు రెడ్డి ఎమ్మెల్యే మంచిరెడ్డికి ప్రత్యేక ఆశీర్వచనములు అందజేశారు. ఇబ్రహింపట్నం ఆర్టీసీ డిపో వారు ప్రత్యేక బస్సులను నడిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య, రైతు బంధు జిల్లా చైర్మెన్ వంగేటి లక్ష్మరెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కందాడ ముత్యం రెడ్డి, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మరెడ్డి, బ్యాంక డైరెక్టర్ సామ సంజీవరెడ్డి, కొంతం యాదిరెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్ నాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ అరెస్ నాయకులు బలదేవరెడ్డి, గుండ్ల రాజిరెడ్డి, పుల్లగుర్రం విజయానంద రెడ్డి, మోహన్ గుప్తా, రొక్కం ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా నాగార్జున మాంటిస్సోరి ఐఐటి ఒలంపియాడ్ వార్షికోత్సవం



నవతెలంగాణ -వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని నాగార్జున మాంటిస్సోరి ఐఐటి ఒలంపియాడ్ స్కూల్ 32వ వార్షికోత్సవం ఛత్రపతి శివాజీ ఆట స్థలంలో అంగరంగ వైభవంగా ముగిసింది. గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో జీపీఏ 10 పాయింట్లు సాధించిన 29 మంది విద్యార్థులకు 5000 రూపాయలు బహుమతితో పాటు మెమెంటో ప్రదానం చేశారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగార్జున విద్యాసంస్థల చెర్మైన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలకు తమ విద్యాసంస్థల్లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నూతన సీసీఈ పద్ధతిలో విద్యాబోధన చేస్తున్నందుకు ప్రతి ఏడాది తమ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో నెగ్గి ఐఐటి, మెడిసిన్ సీటును సాధించినట్లు ఆయన తెలియజేశారు. విద్యతో పాటు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, భావ వ్యక్తీకరణ పెంపొందించడానికి తమ విద్యాసంస్థల్లో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు విఠల్‌రెడ్డి తెలియజేశారు. తగినంత సమయం కేటాయించాలని ఆయన కోరారు. చిన్నారులకు మొబైల్ ఫోన్లు వంటి పరికరాలకు దూరంగా ఉంచాలని ఆయన సూచించారు. నాగార్జున విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ జి.రజని విఠల్‌రెడ్డి, సీఏఓ శేషారావు, అకాడమిక్ డిన్ ఎస్.రాజశేఖర్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

స్థిరత్వంతో కూడిన యుగం ప్రారంభమైంది హర్దీప్ సింగ్ పురి

నవతెలంగాణ- హైదరాబాద్

అమాయకత్వంతో కూడిన యుగం ముగిసింది, ఇప్పుడు స్థిరత్వంతో కూడిన యుగం ప్రారంభమైందని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు అండ్ గృహ, నగర వ్యవహారాల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అన్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఇండియా ఎనర్జీ వీక్ ముగింపు వేడుకలలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశపు జీ-20 అధ్యక్షత కింద నిర్వహించే భారీ కార్యక్రమాలలో మొదటిదిగా, ఇది భారతదేశానికి వినూత్న అవకాశం అందించిందని, ఇంధన రంగంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రదర్శించే అవకాశమూ లభించిందన్నారు. 2070 నాటికి సీఓపీ 26లో వెల్లడించినట్లుగా నెట్ జీరో లక్ష్యం చేరుకోగలమని పురి అన్నారు. ఇండియా ఎనర్జీ వీక్తో పాటుగా 7వ రౌండ్ టేబుల్లో ప్రధానమంత్రి, సీఈఓలు, చమురు, సహజవాయు రంగాల నిపుణులు పాల్గొన్నారని, 30 సంస్థల సీఈఓలు, నిపుణులు పలు అంశాలపై కూలంకుషంగా ఇక్కడ చర్చలను నిర్వహించారన్నారు. మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారేందుకు ఇండియా సరైన దిశలో ఉందన్నారు. గత కొద్ది రోజులుగా తాము సాధించిన దాని పట్ల పూర్తి సంతృప్తితో ఉన్నామన్న పురి తరువాత ఎడిషన్ ఇండియా ఎనర్జీ వీక్ గోవాలో జరుగనుందన్నారు.

శరవేగంగా విస్తరిస్తున్న సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

నవతెలంగాణ- హైదరాబాద్

సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ గత త్రైమాసికాలలో రూ44.9 కోట్ల నష్టంతో పోలిస్తే రూ. 38.8 కోట్ల పాటిన్ నివేదించింది. బ్యాంకుల చెల్లింపులు ఛ 2,547.7 కోట్లతో పోలిస్తే ఛ3,395.6 కోట్లతో 33.3% వవృద్ధి చెందాయి. వసూళ్ల ప్రయత్నాలపై బ్యాంక్ నిరంతరం దృష్టి పెట్టడం మంచి వురోగతిని కనబరిచింది. డిసెంబర్ 2022 నాటికి సేకరణ సామర్థ్యం 110.4% వద్ద ఉంది. డిసెంబర్ 2022 నాటికి బ్యాంక్ స్థూల అడ్వాన్సు 11.0% వృద్ధిని నమోదు చేశాయి, ఇది రూ5,408.2 వద్ద ఉంది. సూర్యో దయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఎండి - సిఈఓ బాస్కర్‌బాబు మాట్లాడుతూ గత తొమ్మిది నెలలుగా కోసం బ్యాంక్ కొత్త రుణాలను పంపిణీ చేయడంలో జాగ్రత్తగా వ్యవహరించింది, వసూళ్లపై బలమైన ప్రాధాన్యతనిచ్చిం ది. మేము సరైన చర్యలు తీసుకున్నామని. ఆస్తుల నాణ్యతను కొనసాగిస్తూ పోర్ట్‌ఫోలియో అపరాధ ప్రమాదాన్ని తగ్గించడానికి సరైన సమయంగా భావించడంతో మెరుగైన సేకరణసామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది మరియు బ్యాంక్ పోర్ట్‌పోలియోలో ప్రధాన ఉత్పత్తిగా ఉద్భవించే అవకాశం ఉన్నందున, ముఖ్యంగా పట్టణ మరియు సెమీ-అర్బన్ ప్రదేశాలలో సరసమైన గృహ రుణాలు మరియు సురక్షిత వ్యాపార రుణాలపై బ్యాంక్ దృష్టి సారిస్తోందని అన్నారు.

కాలనీ అభివృద్ధికి మోక్షం ఎన్నడో?

శ్రీనివాస కాలనీవాసుల ఆవేదన

నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్లోని అన్ని కాలనీలో కుమ్మరంగా అభివృద్ధి పనులతో ముందుకు వెళ్తుంటే తమ కాలనీ మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో అన్నట్లుగా ఉందని తమ కాలనీ అభివృద్ధికి మోక్షం ఎప్పుడు వస్తుందోనని శ్రీనివాస కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జైపూర్ కాలనీ నుండి నూతనంగా నిర్మితమైన ముక్తి ఘాట్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో తమ కాలనీ ఉందని, దీంతో కాలనీ చివరిగా ఉండడంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ వీధి దీపాలు తదితర అభివృద్ధి పనులకు నోచుకోలేకపోతుందని కాలనీవాసులు వాపోతున్నారు ప్రధానదారికి ఇరువైపులా సుమారు 16 రోడ్లు కలిగిన ఈ కాలనీలో ఒక్క రోడ్డు తప్ప మిగిలిన రోడ్లన్నీ మట్టితో దర్శనమిస్తున్నాయి.

దీంతోపాటు డ్రైనేజీ వ్యవస్థ కూడా లేకపో వడం ఖాళీ జాగలు కలిగిన యజమానులు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రావడంలేదని కాలనీలోని కొంతమంది చర్చించుకోవడం వినిపించింది. ఇప్పటికే నిర్మాణం చేపట్టి నివాసం ఉంటున్నవారు వీధి దీపాలు సక్రమంగా లేకపోవడంతో రాత్రి వేళలో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నాయని అంటున్నారు. తమ కాలనీ చివరన ఉండడంతో ఇతర పరిసర కాలనీలలో కలిగిన చెత్తను కూడా రాత్రిల్లో ఇక్కడ పారబోయడంతో విపరీతమైన దుర్వాసనతోందని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు ,సంబంధిత అధికారులు ,స్పందించి తమ కాలనీ అభివృద్ధి పై కూడా దృష్టిని సారించి సిసి రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజీ వ్యవస్థను, త్రాగునీటి వసతిని కల్పిస్తూ, మెరుగైన విధి దీపాలను ఏర్పాటు చేయాలని శ్రీనివాస కాలనీ ప్రజలు కోరుతున్నారు.



వివాహానికి హాజరైన హెూంమంత్రి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గుమ్మడి మధుసూదన్ రెడ్డి సుధా దంపతుల కుమార్తై డాక్టర్ శ్రేయ రెడ్డి వివాహం సౌమిత్ రెడ్డితో సిద్ధి కన్వెన్షన్ హాల్లో జరిగింది. వీరి వివాహ మహెూత్సవానికి రాష్ట్ర హెూం మంత్రి మహమూద్ అలీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమం తరావు, కార్పొరేటర్లు జితేంద్రనాథ్, ప్రేమ్ కుమార్, సబిత అనిల్ కిషోర్ తదితరులు హాజరై ఆశీర్వదించారు



ఘనంగా సర్పంచ్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

గోధుమకుంటా గ్రామ సర్పంచ్ అకిటీ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మంత్రితో కలిసి మహేందర్ రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం సర్పంచ్‌ను మంత్రి శాలువతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోమని అంజనేయులు ,ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పాల ప్యాకెట్‌లో బొద్దింక..!

- తెరిచి చూసి నివ్వరపోయిన వినియోగదారుడు
- ప్యాకెట్ పాలు వాడుతున్నారా.. జరభద్రం...!

నవతెలంగాణ-నాచారం

మేడి పండు చూడు మేలుమైయుండును.. పొట్ట విప్పి చూడు పురుగులుండు అని మనం చిన్నప్పుడు పాఠాలు చదువుకున్నాం...! నేడు పాల ప్యాకెట్లు విప్పి చూస్తే బొద్దింకలు దర్శనమిస్తున్నాయి. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్‌నగర్ కు చెందిన అసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి కుమారుడు నోమ కల్యాణ వేదిక వద్ద గల సూర్యాపేట విజయ డైరీకి చెందిన పాల బూత్‌లో విజయ పాల ప్యాకెట్ కొన్నాడు. ఇంటికి వెళ్లి తెరిచి చూడగా అందులో నల్లని రంగులో ఉన్న బొద్దింక దర్శనం ఇవ్వడంతో నివ్వరు పోయిన కుటుంబ సభ్యులు వెంటనే విజయ డైరీ బూత్ వద్దకు వచ్చి చూపించారు. విక్రియదారుడు కంగుతిని తన దగ్గరే తీసుకువెళ్లారు కానీ తాను తయారు చేసిన పాల ప్యాకెట్ కాదు అంటూ సర్ది చెప్పే ప్రయత్నం చేశాడు. చూడకుండా ఆ పాలను వేడి చేసి తాగి ఉంటే పరిస్థితి ఏమిటని పాల బూత్ నిర్వాహకునిపై విక్రియదారుడు ప్రశ్నించాడు. తనకు ఈ ఘటనపై విజయ డైరీ పాల తయారీదారుల నుంచి స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఎంతటి పోరాటానికైనా



సిద్ధమవుతానని కొనుగోలుదారుడు తేల్చి చెప్పడంతో పాల బూత్ వద్ద కొంత ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కొంత ఆందోళనకు చెందిన పాలబూత్ యజమాని వెంటనే విజయ డైరీ ఆల్వాల్ బ్రాంచ్ మేనేజర్ కు సమాచారం అందించాడు. పాలలో ఉన్నది బొద్దింకనా.. లేక ఇంకా ఏమైనా అనే విషయంపై పరీక్షలు నిర్వహించి పాల ప్యాకెట్ విక్రియదారునికి స్పష్టత ఇస్తామని హామీ ఇవ్వడంతో విషయం సద్దుమనిగింది.

ప్రస్తుతం మార్కెట్‌లో మనిషి తినే ప్రతీ వస్తువు కల్తీ అవుతోందనేది ఎంత సత్యమో పాల ప్యాకెట్ ఉదాంతమే అందుకు నిదర్శనం. ప్రజలారా..! మనం వినియోగించే ప్రతీ వస్తువు నకిలీ, కల్తీ ఉంటుందని అనేక పరిశోధనా సంస్థలు ఎప్పుడో వెల్లడించాయి. అయినా ఉత్పత్తిదారులు అత్యాశ, ఆర్థిక ప్రయోజనమే తప్ప ప్రజల ఆరోగ్యం ఏమైపోయినా మాకెందుకు అంటూ బరితెగించి మార్కెట్లో ప్రతి వస్తువు నకిలీ, కల్తీలుగా విక్రయిస్తున్నారని తెలుస్తోంది. నియంత్రించవలసిన శాఖ అధికారులు అవినీతి ,నిద్రావస్థలో నిమగ్నమైనారు కాబట్టే విచ్చలవిడిగా నకిలీ, కల్తీలు మార్కెట్లో చక్కర్లు కొడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ప్రజా ఆరోగ్యం పై దృష్టి పెట్టి నకిలీ, కల్తీలను నియంత్రిస్తే వినియోగదారుల ఆరోగ్యం నిలకడగా కొనసాగుతుందని ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- మంత్రికి కాచిబౌలి ప్రజలు సత్కారం



నవతెలంగాణ-బేగంపేట్

ఆపద సమయంలో తమకు అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకొనే గొప్ప మనసున్న నాయకుడు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అని రాంగోపాల్ పేట డివిజన్ కాచిబౌలి ప్రాంతానికి చెందిన ప్రజలు తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం మంత్రిని వారు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. గత నెలలో మినిస్టర్ రోడ్డులో జరిగిన భారీ అగ్నిప్రమాదం ఘటన తర్వాత మంత్రి శ్రీనివాస్ యాదవ్ చొరవతో పలు కుటుంబాలను ముందు జాగ్రత్త చర్యగా సురక్షిత ప్రాంతానికి తరలించి సుమారు 20 రోజుల పాటు వసతి, భోజన సౌకర్యం కల్పించిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలుసార్లు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితులను పర్యవేక్షిస్తూ తమలో ఎంతో మనోధైర్యం నింపారని మంత్రికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా తమ ఇండ్లకు అవసరమైన మరమ్మతులు కూడా ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టడం, ఆర్థిక సహాయం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక అభివృద్ధి పనులు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలో వివిధ రాష్ట్రాలు, భాషలకు చెందిన ప్రజలు నివసిస్తున్నారని, వారి సమస్యలను కూడా తెలుసుకొని పరిష్కరించినట్టు చెప్పారు. ఇంకా ఏ సమస్య ఉన్నా తన దష్టికి తీసుకొస్తే పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో డీవీ కాలనీలోని ప్యారడైజ్ గగన్ అపార్ట్ మెంట్‌కు చెందిన కరణ్ చౌడ, వినోద్ చౌబారియా, రాజేష్, జగదీష్, కల్పన, రాఖీ, కాచిబౌలికి చెందిన శ్రీకాంత్, వెంకట్ తదితరులు ఉన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
- అల్వాల్‌లో వీటా ఆస్పత్రి ప్రారంభం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఆదివారం అల్వాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వీటా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం స్థానిక కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సవిత అనిల్



కిషోర్, రాజ్ జితేందర్ నాథ్ అల్వాల్ సీఐ గంగాధర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అలాగే ఆస్పత్రిలోని మెడికల్ స్టోర్‌ను ప్రారంభిం చారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలను యాజమాని విట్టల్, సుభాష్‌లతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సంద ర్భంగా విట్టల్ మాట్లాడుతూ... వినియోగదారులకు నాణ్య మైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకుంటామన్నారు. స్థానిక ప్రజలు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, యజమాన్యం బంధు మిత్రులు, స్థానిక నాయకులు శ్రీనివాసరావు, బొబ్బిలి సురేందర్ రెడ్డి, ఢిల్లీ పరమేష్, నాగేశ్వరరావు, కవిత తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి సీఐగా రవికుమార్

నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి సీఐ గా బి. రవికుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన జగదీశ్వర్ రావు భువనగిరి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో రవికుమార్ బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విష యంలో రాజీపడేది లేదన్నారు. సమస్యలపై ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ఎస్ ఇ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



డివిజన్‌లో నీటి సమస్య పరిష్కారానికి కృషి

- కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి

నవతెలంగాణ-జవహర్ నగర్

డివిజన్‌లో నీటి సమస్య పరిష్కరానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి అన్నారు. కార్పొరేషన్‌లోని బీజేఆర్ నగర్‌లో బోరు మోటారు కావాలని స్థానిక ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే స్పందిం చిన కార్పొరేటర్.. డివిజన్ అధ్యక్షుడు మెట్టు వెంకన్నకు వివరించారు. ఆదివారం బోరు మోటారు అందించగా కార్పొరేటర్ మాట్లాడుతూ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో డివిజన్‌ను ఆదర్శవంతంగా మార్చుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, రాజేష్, రాజు, దీపక్, వెంకటేష్, నాగరాజు, సాయిబ్, రవి, సాగర్, మల్లమ్మ, లావణ్య, స్వప్న, స్రవంతి, సబితా తదితరులు పాల్గొన్నారు.



హాల్ నిర్మాణానికి బీఎల్‌ఆర్ ట్రస్ట్ సంపూర్ణ సహకారం

- ట్రస్ట్ చైర్మెన్ బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి శివ సాయి నగర్ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో బీఎల్‌ఆర్ ట్రస్ట్ సంపూర్ణ సహకారం అందిస్తుందని ట్రస్ట్ చైర్మెన్ బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శివ సాయి నగర్‌లోని శివ సాయి దేవాలయ ప్రాంగణంలో నిర్మితమవుతున్న కమ్యూనిటీ హాల్ భవనానికి కాలనీవాసులు, శివ సాయి దేవాలయం,సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి ఆదివారం బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శివ సాయి నగర్ కుటుంబాలు ఐక్యమత్యంతో



ముందుకు సాగుతూ పెద్ద ఎత్తున కదలి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఆర్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్, శివ సాయి నగర్ కాలనీ పెద్దలు, మహిళలు, దేవాలయం, సంక్షేమ సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పేద యువతి వివాహానికి బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అండ..

కాప్రా డివిజన్ సాయిరాం నగర్ కాలనీకి చెందిన రాజేశ్వరి కుమార్తె వివాహానికి బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. వివాహానికి ఆ కుటుంబానికి ఆదివారం చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మచ్చ పాండు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సుజాత, మచ్చ శ్రీకాంత్ గౌడ్, గణేష్ యాదవ్, కాశీ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల భద్రత, సంరక్షణకు 2కే వాక్

నవతెలంగాణ-కాప్రా

ఆడపిల్లల భద్రత, సంరక్షణ, ఎదుగుదలకు అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ ఎన్జీవో వారు ఆదివారం 70 మంది మహిళలతో కూడి ఈసీఐఎల్ క్రాస్ రోడ్స్ నుంచి ఓల్డ్ కాప్రా మున్సిపాల్టీ వరకు 2 కిలోమీటర్‌లు వాక్ నిర్వహించారు. కుషాయిగూడ పోలీసులు సహాయ సహకారాలతో విజయవంతంగా ర్యాలీని పూర్తి చేశారు. మహిళలు, ఆడపిల్లలపై జరిగే లైంగికదాడులు, దాడులను అరికట్టించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని అభయ అసోసియేషన్ టీం కోరారు. బేటి బచావో బేటి పడావో, సేవ్ గర్ల్ చైల్డ్ అన్న నినాదాలతో ర్యాలీ ముగించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ గురించి తమ టీం ఇంకా ఎంతో



కషిచేసి ఎల్లప్పుడూ మహిళలకు అండగా నిలుచుంటుందని అభయ అసోసియేషన్ అధ్యక్షురాలు ధీరం ఉష తెలిపారు. అభయ ఎక్సిక్యూటివ్ బోర్డ్ మెంబర్‌లు గౌరీ, శేషు అనిత ఉమా మీనా ఉష, షకీలా, పద్మావతి మమత నివేదిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా థామస్ అల్వా ఎడిసన్ జయంతి



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్ర ప్రయివేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్ యూనియన్ ఉప్పల్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన థామస్ అల్వా ఎడిసన్ జయంతి వేడుకల్లో బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ థామస్ అల్వా ఎడిసన్ మానవ జాతిని ప్రభావితం చేసినవిద్యుత్ బలుబు, ఫోనోగ్రాఫ్ లాంటి అనేక ఉపకరణాలను రూపొందించిన ఒక గొప్ప అమెరికన్ శాస్త్రవేత్త అన్నారు. ఆయన చనిపోయే నాటి వరకు సరికొత్త ఆవిష్కరణల కోసం అనుక్షణం ఆరాట పడ్డాడని తెలిపారు. ఇలాంటి మహనుభావులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని, వారి స్ఫూర్తితో సమాజానికి ఉపయోగకరమైన ప్రయోగాలు చేసి సమాజానికి సేవ చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు రఘు, విఠల్, కొండల్ రెడ్డి, సురేష్, సురేష్ కుమార్, చంద్ర శేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్, నటుడు కన్నుమూత

నవతెలంగాణ-కాప్రా

లయన్స్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్, సినీ నటుడు, నిర్మాత లయన్ ప్రభాకర్ రావు కన్నుమూశారు. విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి సీతాఫల్మండిలోని ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని దర్శించి కుటుంబీకులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో లయన్ మిత్రులు రామచందర్, ప్రభాకర్ రెడ్డి, నాగన్న సురేష్, వంజరీ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రాగిడి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

మధుర చారిటబుల్ ట్రస్ట్, కిమ్స్ హాస్పిటల్, సాధురం కంటి ఆస్పత్రి వారి సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్, గైనకాలజీ, ఆప్తమాలజీ,విభాగాలకు చెందిన వైద్యులు, భారీ ఎత్తున చర్లపల్లి డివిజన్ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు విస్తతంగా నిర్వహిస్తామని, ఈ ట్రస్ట్ ద్వారా మహిళలకు ఉపాధి కల్పన ధ్యేయంగా కుట్టుమిషన్లు, అల్లికలు, ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, పేద విద్యార్థులకు పై చదువులు చదివే వారికి ఆర్థిక సాయం చేస్తూ, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు విదేశీ చదువులు చదువుకునే వారికి తోడ్పాటు అందజేస్తూ, నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించుట వంటి కార్యక్రమాలు విస్తతంగా నిర్వహిస్తామని తెలియజేశారు. గత 20 సంవత్సరాలుగా మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గంలో అనేక రకాల ఉచిత మెడికల్ క్యాంపులు రాగిడి లక్ష్మా రెడ్డి నిర్వహిస్తున్నారు. ఎంతో మందికి ఉచిత కంటి ఆపరేషన్లు, కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాసుల పోచయ్య గౌడ్, రోశయ్య గౌడ్, రాఘవరెడ్డి, గోపాల్ యాదవ్, వెంకట్ గౌడ్, ముస్తాక్, శ్రీధర్ రెడ్డి శ్రీనివాస్, కాదిర్, బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్, వీర నాయక్, కాంగ్రెస్ నాచారం డివిజన్ ఇన్‌చార్జ్ మేడల మల్లికార్జున్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన బీఎల్‌ఆర్



నవతెలంగాణ- నాచారం/కాప్రా

ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు బండారి రాజిరెడ్డిని బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బండారి లక్ష్మారెడ్డి హబ్సిగూడలోని వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం నిస్వార్థంగా సేవలు అందించిన ప్రజా నాయకుడు బండారి రాజిరెడ్డి అన్నారు. ఆయన ఎమ్మెల్యే గా సాగిన కాలంలో చేపట్టిన అభివృద్ధి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజలు గుర్తు చేసుకుంటు న్నారని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో బండారి రాజిరెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మహేష్ గౌడ్, కటార్ల భాస్కర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి పాఠశాలల ఫిస్ట్ బాల్ పోటీలు


నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ న్యూ బోయినపల్లి ప్లే గ్రౌండ్‌లో తెలంగాణ ఫిస్ట్ బాల్ అసోసియేషన్ సహకారంతో రెండు రెండు రోజులుగా జరిగిన శ్రీ పతి వెంకట్ రావు మెమోరియల్ ఒకటో రాష్ట్ర స్థాయి పాఠశాలల ఫిస్ట్ బాల్ ప్రథమ పోటీలు ఆదివారం ముగిశాయి పోటీలలో సీనియర్ విభాగంలో రంగారెడ్డి టీం, హైదరాబాద్ టీం లు ఫైనల్ కు చేరుకోగా ఈ ఫైనల్ పోటీలను అంతర్జాతీయ వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఫిస్ట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మెన్ జంపన ప్రతాప్, శ్రీ పతి రఘు చరణ్ లు టాస్ వేసి ప్రారంభించారు. ఈ పోటీల్లో రంగారెడ్డి జట్టుపై హైదరాబాద్ జట్టు ఘనవిజయం సాధించింది. కాగా జూనియర్ బాలుర విభాగంలో ఫైనల్ పోటీల్లో సెయింట్ పీటర్స్ హైదరాబాద్ జట్టు పై వశిష్ఠ స్కూల్ వరంగల్ జట్టు విజయం సాధించింది. బాలికల విభాగంలో కస్తూర్బా గర్ల్స్ కాలేజీ హైదరాబద్ జట్టు బిఎస్.ఆర్ స్కూల్ మేడ్చల్ జట్టు పై విజయం సాధించగా ఆదేవిధంగా బాలికల సీనియర్స్ విభాగంలో విల్లా మరి కాలేజీ సోమాజిగూడ జట్టు సేనాయా హైదరాబాద్ జట్టు పై గెలుపొందింది. ముగింపు



వేడుకల్లో ముఖ్య అతిథులు మర్రి లక్ష్మణ్ రెడ్డి, జంపన ప్రతాప్, శ్రీపతి రఘు చరణ్‌లు విజేతలు, రన్నరప్‌లు, తతీయ స్థానములో నిలిచిన జట్లకు మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఫిస్ట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ కొమ్ము వెంకట్, వంశీ కృష్ణ, హెూప్ విజయ్, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియే షన్ ప్రధాన కార్యదర్శి రాగిరు ప్రభుకుమార్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఎం. జైరాజ్, సత్యనారాయణ, జగదీష్, మల్లేష్ యాదవ్, షకీబ్, పేరుక మహేందర్, మౌల పాల్గొన్నారు.

స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి సతీమణి



నవతెలంగాణ-బేగంపేట్

రాంగోపాల్ పేట్ డివిజన్‌లోని పాన్ బజార్‌లో ఉన్న జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్‌లో కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ ఆధ్వర్యంలో అటల్ బీహారీ వాజపేయి ఫౌండేషన్ ప్రోత్సాహంతో 15వ స్కిల్ డెవలప్మెంట్ మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య రెడ్డి ఆదివారం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కావ్య రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఉన్న మహిళలు ఈ మూడు నెలల శిక్షణ ద్వారా ఉపాధి పొంది ఆర్థికంగా బలపడతారనే ఉద్దేశంతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా 150 కేంద్రాలను ప్రారంభించాలని ఉద్దేశంతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. మహిళలు ఉపాధుల ద్వారా లబ్ది పొంది వారి కుటుంబాల ఆదర్శంగా నిలవాలన్నారు. మహిళలు ఇంటికి పరిమితం కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడడానికి భాగస్వాములు కావాలని ఆయన ఉద్దేశమని ఆమె అన్నారు. శిక్షణ పొందిన అనంతరం సర్టిఫికెట్లను అందజేస్తామని ఆ సర్టిఫికెట్ల ద్వారా బ్యాంకు ద్వారా రుణాలు పొందవచ్చని తెలిపారు. అంతేకాకుండా వారి శక్తికి సామర్థ్యానికి తగ్గట్టుగా ఎక్కడైనా సరే ఉద్యోగాల అవకాశాన్ని కల్పించే విధంగా అండగా ఉంటామని ఆమె అన్నారు.

వైద్యుల సలహాలను తప్పనిసరిగా పాటించాలి

- ఈఎన్టీ డాక్టర్ రావు



నవతెలంగాణ-ఓయూ

వైద్యుల సలహాలను పాటించడం ద్వారా రోగం త్వరగా నయం అవుతుందని ఈఎన్టీ డాక్టర్ రావు అన్నారు. నగరానికి చెందిన ఈఎన్టీ డాక్టర్ రావు దుబాయ్ లో జరిగిన వైద్య సదస్సులో పాల్గొన్నారు. రావూస్ ఈఎన్టీ గ్రూపు ఆఫ్ హాస్పిటల్స్ ఆయనను ప్రత్యేకంగా ఆహ్వానిచ్చింది. చెవిలో చీము, చెవిలో లోపాలు, వాటికి ఎటువంటి మైక్రో సర్జరీ, శస్త్ర చికిత్సలు చేయాలో వాటిని క్షుణ్ణంగా డాక్టర్ రావు వివరించారు. ప్రస్తుత తరుణంలో ప్రతీ ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉందన్నారు.

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-అడిక్‌మెట్

అనాథలకు నిరాశ్రయులకు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 222వ అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ నిలువ నీడ లేక అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అనాథలు, నిరాశ్రయుల కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. ఐ.ఏ.ఎస్ అధికారుల పర్యవేక్షణలో వైద్య, పోలీస్ శాఖలను సమన్వయం చేస్తూ వారికి ఆశ్రయం కల్పించి వైద్యం, ఆహారం అందించేలా చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు శ్రీ వర్షిత రెడ్డి, కుషికోమాల్, కీర్తి, బి. వర్షిత, ఇర్ఫాన్, అఖిల్, జతిన్, శుభమ్ పాల్గొన్నారు.

అమ్మో.. ఇంటా బయట దోమలే..

- సికింద్రాబాద్‌లో బెంబేలెత్తుతున్న ప్రజలు
- రెట్టింపు ఫాగింగ్, చేయాలంటూ వినతి



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు గత రెండు నెలలుగా దోమలతో బెంబేలెత్తుతున్నారు. నియోజకవర్గ పరిధిలోని తార్నాక, సీతాఫల్ మండి, బౌద్ధనగర్, మెట్టుగూడా, అడ్డగుట్ట ఈ ఐదు డివిజన్లలో కొన్ని రోజులుగా దోమల సంచారం రెట్టింపు సంఖ్యలో సాగుతోంది. నానాటికి దోమల వద్ధి పెరిగిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా తార్నాక, అడ్డగుట్ట, డివిజన్‌లలో వీటి తీవ్రత మరింత ఉందని స్థానికులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం వీటి నివారణకు రెట్టింపు చర్యలు చేపట్టాలి కానీ తూతుమంత్రంగా చర్యలు చేపట్టుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఇంటా ఆరు బయట బెడద

ఇక దోమలు కేవలం నివాసాల్లోనే కాదు సాయంత్రం ఆరు గంటలు దాటితే ఆరుబయట వీధుల్లో సమూహాలుగా సంచరిస్తున్నాయి. బయట ఎవరైనా ఉండి మాట్లాడుతుంటే దోమలు వారిని కుడుతున్నాయి. దాంతో కొన్ని ప్రాంతాల్లో ప్రజలు సాయంత్రం అయితే ఆరుబయటకు రావడానికి జంకుతున్నారు.

ఇండ్లల్లో మోత మోగిస్తున్న దోమలు

ఇక సాయంత్రం ఇండ్లల్లో తలుపులు, కిటికీలు తెరిచుంటే దోమలు దూరి ఆ ఇంటి వారిని ఇబ్బంది పెడుతున్నాయి. దాంతో తలుపులు తెరవలంటే స్థానికులు జంకుతున్నారు. ఇక పరిసరాల్లో, ఆరుబయట, సింక్స్, వద్ద కూడా ఇవి భారీగానే ఉంటున్నాయి.

నాలా పరిహక ప్రజలకు చుక్కలు

తార్నాక డివిజన్ పరిధిలో ఓపెన్ నాల, ఇతర ప్రాంతాల్లో చిన్న చితక ఓపెన్ నాల పరిసరాల్లో నివాసించే స్థానికులు దోమల రెట్టింపు బాధలు ఎదుర్కొంటున్నారు. ఇక ఇక్కడ స్థానికులు దోమలతో తరుచూ మలేరియా, డెంగ్యూలతో అనారోగ్యానికి గురవుతున్నారు. వర్షాకాలం ముగిసి ఇన్నాళ్లు అవుతున్నా, వేసవి తీవ్రత తీవ్రమైన దోమలు బెడద తగ్గకపోవడం శోచనీయం. నిత్యం దోమల లార్వా వృద్ధి చెందుతూ దోమలు మరింతగా రెచ్చిపోతున్నాయి.

ఫాగింగ్ రెట్టింపు చేయాల్సిందే

సికింద్రాబాద్ జోన్ ఎంటమాలజీ విభాగం అధికారుల ప్రకారం ప్రతీ కాలనిలో నెలకు రెండుసార్లు ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్ నెలకు 4 మార్లు చేయాల్సి ఉంది. కానీ ఇక్కడ ఎంటమాలజీ సిబ్బంది, ఉద్యోగులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు ఇతర విధుల్లో పాల్గొనడంతో ఫాగింగ్, లార్వా ఆపరేషన్ సరిగ్గా జరగడం లేదని తెలిసింది. ఇక తార్నాకలోని ఎర్రకుంటా చెరువులో గుర్రపు డెక్కపై దోమలు రెట్టింపుతో పరిసరాల్లో స్థానికులకు చుక్కలు చూపిస్తున్నాయి.

దోమల నియంత్రణకు చర్యలు

నిబంధనల ప్రకారం ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్ చేస్తున్నాము. ఇక ఓపెన్ నాలలపై మస్కిటో లార్వా సైడల్ ఆయిల్ నిత్యం మా సిబ్బంది స్ప్రే చేస్తున్నారు. ఇవి కాకుండా నివాసాల్లో లార్వా వద్ధి చెందకుండా మా ఏఎల్‌ఓలు కషి చేస్తున్నారు. నాల పరిహక ప్రాంతాల్లో ప్రజలు నాలలో దుప్పట్లు, దిండ్లు, చెత్త, పరు పులు వేయవద్దు. అలాగే అపార్టుమెంట్‌ల వాసులు నీళ్ల నిల్వ కుం డా, పూల మొక్కల కుండీల్లో నీళ్ల నిల్వకుండా చొరవ చూపాలి. మా సిబ్బందిని అపార్టుమెంట్‌లలోకి అనుమతించాలి. అప్పుడే దోమల నియంత్రణ సాధ్యమవుతుంది.

– సికింద్రాబాద్ జోన్ సీనియర్ ఎంటమాలజిస్టు పి.దుర్గ ప్రసాద్

క్రీడా స్ఫూర్తి ఉంటే ఆరోగ్యంగా ఉంటారు



నవతెలంగాణ-ఓయూ

తార్నాక, లాలాపేట్ ప్రొ. జయశంకర్ స్టేడియంలో వెటరన్స్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ద్వారా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. డిప్యూటీ మేయర్ టేబుల్ టెన్నిస్ ఆడి ఆట మీద తమ ఉత్సాహం చూపారు. ఈ టోర్నమెంట్‌లో 40 ఏండ్ల వయసు లోపు ఉన్న క్యాటగిరీలో 13 ఏండ్ల వయసు గల విలోహిత్ మొదటి స్థానంలో విజేతగా నిలవగా, ద్వితీయ స్థానంలో కునాల్ భార్గవ్ నిలిచాడు. 50 ప్లస్ క్యాటగిరిలో రామారావు మొదటి స్థానంలో, ద్వితీయ స్థానంలో విజయ్ కుమార్ నిలిచారు.60 ప్లస్ క్యాటగిరిలో ప్రథమ స్థానంలో మహమ్మద్ తాహిర్, ద్వితీయ స్థానం లో అబ్బాస్ మొయిన్దీన్, 75 ప్లస్ క్యాటగిరిలో శ్రీనివాస్ ప్రథమ స్థానంలో నిలువగా, ద్వితీయ స్థానంలో దేవేందర్ నాథ్ నిలిచారు. డిప్యూటీ మేయర్ అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు కృష్ణ, విజయ్ కుమార్, విట్టల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సునీల్ ముదిరాజ్, నాగేశ్వరావు గౌడ్, ముదిరాజ్ మల్లికార్జున్, గూగుల్ కళ్యాణి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

అనారోగ్యం బారిన పడి వైద్యం చేయించుకోలేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని గ్రేటర్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో రాష్ట్ర ప్రజలకు తానున్నానని భరోసా కల్పిస్తూ వారికి వైద్య పరంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఆదివారం తార్నాకలోని తమ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి వారు సీఎం



ఆర్ఎఫ్ రూ. 60,000 చెక్కును బాధితుడు సయ్యద్ ఒమేర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనారిటీ సీనియర్ నాయకులు ఖాజా పాషా, యకోబ్ షరీఫ్, జాంగిర్, పాల్గొన్నారు.

కమ్యూనిస్టు సామాజిక శక్తుల ఐక్యతే

మతోన్మాద శక్తులకు సరైన ప్రత్యామ్నాయం



- ఎంసీపీఐ(యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్

నవతెలంగాణ-ముషీరాబాద్

దేశంలో నెలకొన్న మతోన్మాద ఫాసిస్టు పాలనకు చరమగీతం పాడాలని.. అది కమ్యూనిస్టు సామాజిక శక్తుల ఐక్యత ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని ఎం సీపీఐ (యూ) పోలిట్ బ్యూరో నిర్ణయం చేసింది. ఎంసీపీఐయు పోలిట్ బ్యూరో సమావేశం ఫిబ్రవరి 11, 12 తేదీలలో హైదరాబాద్ ఓంకార్ భవన్ బీయన్ హల్ లో సీనియర్ నాయకులు పోలిట్ బ్యూరో సభ్యుడు కిరణ్ జిత్ సింగ్ షేఖన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో ఎంసీపీఐ (యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికా యల అశోక్ ఓంకార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రధానంగా మతం ఎజెండాతో మెజారిటీ ప్రజలను విభజిస్తున్నదని అన్నారు మోడీ, షాల పాలనలో ప్రజల మౌలిక సమస్యలను విస్మరించి కేవలం కార్పోరేట్ సంపన్న వర్గాల ప్రయోజనాల కోసం తీసుకున్న సంస్కర ణల వల్ల బ్యాంకు లు ,జీవితా బీమా సంస్థలు అనేక పబ్లిక్ రంగ సంస్థలు దివాళా తీస్తున్నాయన్నారు. మనుస్మతిని తీసుకురావాలని ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తున్నదని, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం లను తన ఫాసిస్టు ఆలోచనతో ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తున్నదని, ఎన్నికల రంగాన్ని అత్యంత ఖరీదైన సరుకుగా మారుస్తున్నారన్నారు. కమ్యూనిస్టు, అంబేద్కర్, పూలే, పెరియార్, బుద్దిష్ట శక్తులు అన్ని ఐక్య వేదిక పైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎంసీపీఐ(యూ) ముందుకు సాగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వం అయిన సామాజిక స్పహతో వ్యవహరించాలన్నారు.ఈ సమావేశంలో పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు అనుభవ్ దాస్ శాస్త్రీ, సుభాష్ చంద్ర, మోహన్ ప్రసాద్, గాదగోని రవి, మహేందర్ నేహా, శ్రీ కుమార్, వల్లేపు ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.



అఖిలేష్ యాదవ్‌ను కలిసిన ఎంపీ ఆర్ కృష్ణయ్య

- బీసీ బిల్లుకు మద్దతిస్తానని యూపీ మాజీ సీఎం హామీ

నవతెలంగాణ-అడిక్‌మెట్

పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి అసెంబ్లీ - పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి తమ పార్టీ పార్లమెంటులో పూర్తి మద్దతు ఇస్తుందని సమాజ్ వాది పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ హామీ ఇచ్చారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య తెలిపారు. ఆదివారం అఖిలేష్ యాదవ్‌ను వారి కార్యాలయంలో కలిసి పార్లమెంటులో పార్టీ తరుపున బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు పెట్టాలని కృష్ణయ్య చేపట్టిన ఉద్యమానికి పార్టీ పరంగా పార్లమెంట్ ఉభయసభలలో పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఇతర పార్టీల నాయకులతో కూడా మాట్లాడి బీసీ బిల్లుకు మద్దతు కూడాగడతామని తెలిపారు. ఆర్ కష్ణయ్య మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వాలు బీసీలకు ఎలాంటి రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించలేదన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఇవ్వవలసిన వాటా ముఖ్యంగా విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక, న్యాయ రంగాలలో బీసీలకు వాటా ఇవ్వడానికి ముందుకు రావడం లేదని చెప్పారు. బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కలలో బి.సి. కులాల వారీగా లెక్కలు సేకరించాలని డిమాండ్ చేశారు.

కార్మికవర్గ వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

- ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వర్గ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్యమత్యమై ఉద్యమించాలని ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు జి. సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. కార్మికులు అనేక ఏండ్లుగా పోరాడి సాధిం చుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా విభజించడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కళాభవన్‌లో ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు జి. సంజీవ రెడ్డి 93వ జన్మదిన వేడుకలు ఆది వారం ఘనంగా నిర్వహించారు. ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ డి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నా ల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్యే, కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు ఎం. కోదండరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా సంజీవ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతతత్వ విధానాలతో కార్మికులు, ప్రజలు ఐక్యం కాకుండా విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలకు పాల్పడుతున్నట్టు తెలిపారు. ఈ విషయాల పట్ల కార్మికులు అప్రమత్తం కావా లని సూచించారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ తెలంగాణ ఉపాధ్యక్షులు జనక్ ప్రసాద్, నల్లవెల్లి అంజిరెడ్డి, మున్సిపల్ యూనియన్ నాయకులు ఆదిల్ షరీఫ్, నాగన్న గౌడ్, ఉపేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన తెలంగాణ

- బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది కానీ ఏపీలో మాత్రం అభివృద్ధి కుంటి పడిందని బీఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ నేటివిటీ ఎంప్లాయిస్ వర్కింగ్ ఇన్ సీమాంధ్ర (టీఎస్ఈడబ్ల్యూఎస్ఏ) నాన్ లోకల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్ఎల్టీఏ) సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆంధ్ర, తెలంగాణ ఉద్యోగుల అంతరాష్ట్ర బదిలీలపై ఉమ్మడి సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ మీ సమస్యలను సీఎం కేసీఆర్ దష్టికి తీసుకెళ్లడం జరిగిందని చెప్పారు. వెంటనే వారు స్పందిం చి సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారని వివరించారు. సీఎం కేసీఆర్ మహెూన్నత వ్యక్తి అని.. ఆయన ద్వారా తెలంగాణ రాష్ట్రం ఇంతగా అభివద్ధి చెందిందన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణలో అద్భుతాలు జరిగాయని, వలసలు ఆగిపోయాయని బీడు భూములు నేడు పచ్చదనంతో కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు ఒకే సమయంలో విడిపోయినా ఏపీతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. ఏపీ పరిస్థితి మాత్రం చాలా ఘోరంగా ఉందని ,కనీసం ఉద్యోగులకు వేతనాలు సరైన సమయంలో రావడం లేదన్నారు. ఉద్యోగుల పరిస్థితి ఈ విధంగా ఉంటే సామాన్య ప్రజలు ఎన్ని కష్టాలు ఎదుర్కొంటున్నారో చెప్పక్కర్లేదన్నారు. తెలంగాణలో మూడున్నరేండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసుకొని కోటి ఎకరాలకు నీరు అందిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ పోలవరం ప్రాజెక్టు నేటికీ పూర్తి కాలేదని ఎద్దేవా చేశారు. మంచి పాలనను అందించే పార్టీలనే ఎన్నుకోవాలన్నారు. టీఎస్ఎస్‌డబ్ల్యూఈఎస్ఏ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు బాబు రావుల కిషోర్ బాబు, రమేష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి బి అంజయ్య, నాన్ లోకల్ టీచర్స్ అసోసియేషన్ మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, డాక్టర్ శ్రీనివాస్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రజక వృత్తిదారులకు బడ్జెట్‌లో రూ. 1000 కోట్లు కేటాయించాలి

- జూబ్లీహిల్స్ రజక వృత్తిదారుల సంఘం డిమాండ్.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెట్టిన బడ్జెట్‌ను సవరించి రజక వృత్తిదారులకు రూ. 1000 కోట్లు కేటాయించాలని తెలంగాణ రజకుల సంఘం జూబ్లీహిల్స్ కమిటీ డిమాండ్ చేసింది. సంఘం జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మధుర నగర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో జోన్ అధ్యక్షులు రాపర్తి అశోక్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 59 కోట్లే కేటాయించిందని, ఇవి ఉచిత విద్యుత్‌కు సరిపోవన్నారు. రజకుల అభివృద్ధి కోసం రూ. 1000 కోట్లు కేటాయించి ప్రతీ రజక కుటుంబానికి రూ.5 లక్షల రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రజక విద్యార్థులకు విద్య కోసం నిధులు కేటాయించాలని, రజకుల రక్షణ చట్టం తేవాలని కోరారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. రజక సంఘం నాయకులు మురళి, రాజశేఖర్, వెంకటేష్, రాజు, నాగరాజు ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఇగ్జోరా కార్పొరేట్ సర్వీసెస్' సేవలు భేష్



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న 'హైదరాబాద్ ఈ-ప్రిక్స్, ఫార్ములా-ఈ' రేసింగ్ పోటీలకు హైదరాబాద్ మహా నగరం అతిథ్యం అదిరిపోయింది. ముఖ్యంగా ఈ సందర్భంగా ఇగ్జోరా కార్పొరేట్ సర్వీస్ సేవలు అందిరిని ఆకట్టుకున్నాయి. ప్రపంచ స్థాయి పోటీల కు హాజరైన అతిథులు, రేసర్‌లకు ఇగ్జోరా కార్పొరేట్ సర్వీ సెస్ సంస్థ ఆధ్వర్యంలో నియమించిన కార్మికులు ప్రపంచ స్థాయి సేవలు అందించారు. ప్రపంచ స్థాయి పోటీలకు సేవలందించడం గర్వకారణంగా ఉందని ఇగ్జోరా యాజమాన్యం పేర్కొంది.

ప్రభుత్వ ఉద్యోగులు ఐడీ కార్డు ధరించాలి



- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ప్రభుత్వ ఉద్యోగులు ఐడి కార్డు ధరించాలని, కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయాలని, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ.. డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ అండ్ భారత కేబినెట్ సెక్రటరీ, జాతీయ మానవ హక్కుల కమిషన్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తికి లేఖ ద్వారా విన్నవించారు. దేశంలో అనేక హైకో ర్టులు ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం ఇచ్చిన ప్రభుత్వ గుర్తింపు కార్డును ప్రజలకు కనబడేలా ధరించాలని ఇచ్చిన ఆదేశాలను ఈ లేఖతో జతపరచారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ జనరల్ బాడీ మీటింగ్ ఆదివారం ఎర్రమంజిల్ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సలహదారులు శ్రీనువాస్ మాధవ్, సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి పాల్గొన్నారు.

రాజేంద్ర పల్నాటి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్న చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ ఐడి కార్డులను విధిగా ధరించడం లేదని, ఒక సామాన్యుడు ఒక ప్రభుత్వ కార్యాలయానికి వెళితే అందులో ఎవరు ఏ అధికారినో తెలియడం లేదన్నారు. ప్రభుత్వోద్యోగులందరూ విధి నిర్వహణలో ఐడీ కార్డులు ధరించేలా మార్గదర్శకాలను పాటించేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకో వాలని అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ మార్గదర్శకాలు అధికారుల పనితీరులో పారదర్శకత, జవాబుదారీ తనాన్ని పెంచుతుందన్నారు. శ్రీనివాస్ మాధవ్ మాట్లాడుతూ సమాజంలో మార్పుకోసం మరికొన్ని అంశాలపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ముందుకు పోవా లన్నారు. యువతకు, మహిళలకు గౌరవం పెరిగేలా సంస్థ కషిచేయాలన్నారు. చిన్న ఉద్యమమైనా పెద్ద మార్పుకు దోహదం చేస్తుందన్నారు.



ఇదిలా ఉండగా ఒక మనిషికి అత్యవసర అనారోగ్య పరిస్థితికి గురైనప్పుడు ఎలా స్పందించాలో అనే పలు అంశాలపై డాక్టర్ ప్రతిభాలక్ష్మీ ప్రాణదాత కార్యక్రమం ద్వారా ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిం చారు. ముఖ్యంగా ఒక వ్యక్తి గుండెపోటుకు గురైతే అతనిని సీపీఆర్ చేసి ఎలా కాపాడాలనే అంశంపై సంస్థ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఇది మరిం త ఎక్కువ మందికి వ్యాపించి ఒక్కరికి హెల్ప్ జరిగినా చాలు అనే ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు డా. ప్రతిభా లక్ష్మి అన్నారు. మీడియా కార్యదర్శి జయరాం, సంస్థ సభ్యులు గంగాధర్, దేవేందర్, రాజు, జంగయ్య, మణిదీప్, శ్రీనివాస్‌రావు, హరి, మారియా అంతోని, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

మనుస్మృతి ఆధార గ్రంథావిష్కరణను నిలిపివేయాలి



- లేనియెడల కార్యక్రమాన్ని అడ్డుకుంటాం
- ఓబీసీ,ఎస్సీ,ఎస్టీ,విద్యార్థి ప్రజాసంఘాలు డిమాండ్

నవతెలంగాణ-ఓయూ

మనిషిని మనిషిగా చూడడానికి నిరాకరించిన మనుస్మృతి ఆధార గ్రంథాన్ని ప్రాచీన భారత రాజ్యాంగం-శిక్షాస్మృతి పేరుతో ఈ నెల 15న నారాయణగూడలోని కేశవ మెమోరియల్ కాలేజ్‌లో జరిగే అవిష్కరణను ఉపసంహరించుకోవాలని బహుజన్ ముక్తి పార్టీ, డి.బి.ఎఫ్., బి.వి.యం, ఎల్.ఎచ్.పి.ఎస్, వై. హెచ్.పి.యస్, నప్ప్ , బహుజన క్రాంతి మోర్చా సంఘాల డిమాండ్ చేశాయి. పుస్తకవిష్కరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం వివిధ సంఘాలు తార్నాకలో నిర్వహించిన సమావేశంలో బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అంసోల్ లక్ష్మణ్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ బట్టు, ఎన్‌పీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సావెల్ గంగాధర్, ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షులు దాస్ రాం నాయక్, బహుజన్ కముక్తి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వలిగి ప్రభాకర్, ఐఎల్‌పీఏ న్యాయవాది లక్ష్మీదేవి, బీఎంపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. నరేందర్ పవార్‌లు మాట్లాడారు. ఆర్య వీర్ దళ్, సమరతసమతా వేదిక ఆధ్వర్యంలో సమతా మూర్తుల ప్రేరణ సభ ముసుగులో జరుగుతున్న మనుస్మృతి అధర్మశాస్త్రాన్ని ప్రాచీన రాజ్యాంగం-శిక్షాస్మృతిగా గ్రంథావిష్కరణ చేయడం అప్రజాస్వామ్యనియమన్నారు. ప్రాచీన రాజ్యాంగం అని చెబుతూ మనుస్మృతి అవిష్కరిస్తున్నారంటే భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ యావత్ మూలనివాసి ప్రజానీకాన్ని మళ్లీ బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం చేసి అవమానపరు స్తున్నారన్నారు. నిత్యం అంబెడ్కర్‌ను అవమనిస్తూ కటకటాల పాలైన హమారా ప్రసాద్‌కు తొలి ప్రతిని ఇవ్వ డాన్ని చూస్తుంటే యావత్ తెలంగాణలో శాంతిభద్రతల సమస్యను సృష్టించి ప్రజల మధ్య విభేదాలను పెంచి పోషించే కుట్ర జరుగుతోందన్నారు. ఆ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో అసమానతలను సృష్టించి శూద్రులైన ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను బానిసలుగా చేసే కుట్రను చేస్తున్నారన్నారు. హైదరాబాద్ పోలీసులు ఈ పుస్తకవిష్కరణను నిలిపివేసి శాంతి భద్ర తలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లేని యెడల పుస్తకా విష్కరణను అడ్డుకుంటామని అలాగే జరగబోయే పరిణా మాలకు ప్రభుత్వం, పోలీసులు బాధ్యత వహించాల్సిందిగా హెచ్చరించారు. ఈ సమావేశంలో బి.వి.ఎం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్, ఎల్.ఎచ్.పి.ఎస్ నాయకులు భద్రు నాయక్, డి.బి.ఎఫ్ రాష్ట్ర నాయకులు పులి కల్పన, న్యాయవాది సుమలత, విద్యార్థి సంఘాల నాయకులు భూంపల్లి రవి, నరేష్, యశ్వంత్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాజా సింగ్‌కు ప్రతిసవాల్..

- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన బీఆర్ఎస్ ఫ్లెక్సీలు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఎమ్మెల్యే టి. రాజాసింగ్ చేసిన సవాల్‌కు ప్రతి సవాల్‌గా వెలసిన ఫ్లెక్సీలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గోషామహల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు కల అని ఎమ్మెల్యే రాజాసింగ్ సోషల్ మీడియాలో చేసిన చాలెంజ్‌ను నగర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ గడ్డం శ్రీనివాసయాదవ్ స్వీకరించి ప్రతి సవాల్‌గా స్వీకరించారు. ఈ మేరకు 'రాజాసింగ్ గారు మీరు వెయ్యి కోట్ల డబ్బులు పంచినా, వెయ్యి పొర్లుదండాలు పెట్టినా గోషామహల్ ప్రజలు నిన్ను చిత్తుచిత్తుగా ఓడిస్తారు' అని ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. గోషామహల్ ఎమ్మెల్యేగా తొమ్మిదేండ్లలో రాజాసింగ్ ఏ మేరకు అభివద్ధి చేశారో చెప్పాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండని ఎమ్మెల్యేను ప్రజలు ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు శీలం సరస్వతి.ఆర్ ఏ వినోద్ కుమార్, కావేటి సందీప్, దర్శన్, బద్రి నాయక్. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముసారాంబాగ్ జూనియర్ అసిస్టెంట్ లక్షిత దేశిత, వెంకట్ ఆకాశ్ వివాహం ఆదివారం చంపాపేట్‌లోని మంద రాంరెడ్డి కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహానికి టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.ఆర్. రాజ్ కుమార్, అశోకరాణి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ కోశాధికారి ప్రేమ్, ఎన్వీ పవన్, బాలాజీ గోస్వామి, శ్రీధర్, రమేష్, ప్రవీణ్, సుందర్ పాల్గొన్నారు.



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఘనంగా చైర్మెన్ గ్యాదరి బాలమల్లు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సంతోష్‌నగర్

తెలంగాణ రాష్ట్ర ఐపిసి చైర్మెన్ గ్యాదరి బాల మల్లు తన గృహంలో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని యాకుత్‌పురా నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉప్పుగూడ డివిజన్ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు, అభిమానుల, బంధుమిత్రులతో ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి మెమొంటో అందజేస్తూ పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానిస్తూ ఆయనకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ ఫలాలు అభివృద్ధి సీఎం కేసీఆర్, కేటీఆర్ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు సభ్యులు యువకులు పెద్దలు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు పాల్గొన్నారు.

పార్కు స్థలం కబ్జా కాకుండా కాపాడండి

సిద్ధి వినాయక కాలనీవాసులు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



సూరారం 129 డివిజన్ పరిధిలోని వరసిద్ధి వినాయక నగర్‌లో జరుగుతున్నటువంటి పార్క్ స్థలాన్ని కబ్జా చేస్తున్న విషయాన్ని కాలనీవాసులు అందరూ కలిసి స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ దృష్టికి తీసుకురావడంతో కాలనీ కాలనీ వాసులతో కలిసి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి విషయాన్ని వివరించగా... ఎమ్మెల్సీ రాజు వెంటనే స్పందించి అధికారులతో, సీఎంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

భూకంప బాధితులకు బాసటగా కంట్రీక్లబ్ వినూత్న శైలి

నవతెలంగాణ-సిటీ బ్యూరో

సుసంపన్నమైన సంస్కృతి మీది... విపత్తులెన్నో తట్టుకుని విజేతలుగా నిలబడిన చరిత్రకు చిరునామా మీది... గెట్ వెల్ సూన్ మిత్రదేశమా అంటూ సంఘీభావం తెలుపుతూ కంట్రీక్లబ్ నిర్వహించిన వినూత్న శైలి ర్యాంప్‌వాక్ అందర్నీ ఆకట్టుకుంది. భూకంపం ధాటికి చిక్కి విలవిల్లాడుతున్న టర్కీ, సిరియాలకు సానుభూతి, సంఘీభావంగా బేగంపేటలోని కంట్రీక్లబ్‌లో ఆదివారం వైవిధ్యభరితమైన ర్యాంప్ వాక్, ప్లేలను నిర్వహించారు. దాదాపుగా 30 నిమిషాల పాటు సాగిన ఈ ప్రదర్శనలో టర్కీ, సిరియా దేశాలకు చెందిన ఘనమైన సంస్కృతీ సంప్రదాయాలకు పట్టం కట్టారు. ఆ దేశాల చారిత్రక వైభవాన్ని గుర్తు చేశారు. ఘన వారసత్వ స్ఫూర్తితో గాయాల నుంచీ కోలుకోవాలని కాంక్షించారు. కనువిందుగా విజ్ఞాన విశేషాల సమాహారంగా సాగిన ఈ ర్యాంప్ వాక్ కమ్ ప్లే అహుతులకు ఆసక్తికరమైన అనుభూతిని



అందించింది. అతిథుల హర్షధ్వానాలు అందుకుంది. ఈ సందర్భంగా కంట్రీక్లబ్ సి.ఎం.డి వై.రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ ...దేశాల మధ్య, జాతుల మధ్య ఉండాల్సిన సహోదర భావం, మైత్రీ బంధం, శ్రేయోభిలాష గుణం మరింత బలోపేతం కావాల్సిన ఆవశ్యకతను గుర్తు చేసేందుకు, కనీ వినీ ఎరుగని విపత్తుని ఎదుర్కుంటూ కష్టాలను ఢీకొని పోరాడుతున్న టర్కీ, సిరియా దేశాలకు "మీరు ఒంటరివాళ్లు కారు మేమున్నా మని" మన వంతుగా నమ్మకం కలిగించే బాధ్యత అందరి మీదా ఉందని తెలియజేసేందుకే ఈ ర్యాంప్ వాక్‌ని వినూత్నంగా నిర్వహించామన్నారు. .

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



నవతెలంగాణ - కూకట్‌పల్లి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఆదివారం కూకట్‌పల్లి మరియు మూసాపేట్ డివిజన్ల నుంచి బీజేపీ మరియు కాంగ్రెస్ పార్టీలకు చెందిన 60మంది యువకులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువ నాయకులు కమలాకర్, బాదల్‌సింగ్, బొట్టు సురేష్ బాబు, ప్రేమ్ కుమార్, రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు ఎంతో క్రమశిక్షణ గల నాయకులు ఉన్న బీఆర్ఎస్ పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందని, ఎన్నో పరిశ్రమలు ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ అహర్నిశలు తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేస్తున్నారని, అందుకనే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో పార్టీలో చేరామని వారు తెలిపారు.

క్రీడలతో మంచి గుర్తింపు



నవతెలంగాణ-ఘట్‌కేసర్

క్రీడలతో జాతీయ అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పార్లమెంట్ ఇన్చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ గురుకుల్ కలశాల మైదానంలో గత రెండు రోజులు గా జరుగుతున్న లిఘట్కేసర్ మున్సిపాలిటీ ప్రీమియం లీగ్‌లి (జి.ఎం.పి.ఎల్) టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ , క్రీడా పోటీలను ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ ఇంచార్జి లిమర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ క్రీడాకారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించి రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత చదువుతో పాటు తాము ఎంచుకున్న ఆటలో నైపుణ్యం పెంచుకొని సత్తాచాటాలని యువ క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని, ఘట్కేసర్ మున్సిపాలిటీలో పెద్ద సంఖ్యలో క్రీడా కారులు ఉన్నారని వారిలోని నైపుణ్యాలను బైటికి తీసుకురావలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ వైస్ చైర్మన్ పలుగులు మాధవరెడ్డి 4వ వార్డు కౌన్సిలర్ బండారు ఆంజనేయులు గౌడ్ 11వ వార్డు కౌన్సిలర్ కడుపొల్లా మల్లేష్ , విఆర్ఎస్ నాయకులు పల్లె విజయ్ గౌడ్, ముల్లి యశ్వంత్ యాదవ్, సుశాంత్ రెడ్డి ఫాయుమ్, క్రీడాకారులు ప్రకాష్, కిరణ్, శ్రీకాంత్, అనిల్, మదన్ , ప్రశాంత్, అనిల్, శ్రీనివాస్, ప్రవీణ్, వెంకట్ శివ, తదితరులు పాల్గొన్నారు.

బోనాల జాతరలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరంలోని కట్టమైసమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, మాజీ ఎంపీపీ, టీపీసీసీ ప్రతినిధ కోలన్ హన్మంత్ రెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ ముఖ్య అతిథులుగా వేరువేరు సమయంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం సంతోషంగా ఉందని, ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ప్రెసిడెంట్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.



మల్లేష్ యాదవ్ వివాహ వేడుకల్లో పాల్గొన్న మేయర్

నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సోదరుడు వివాహ వేడుకలకు ఆదివారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా ప్రగతినగర్ కేజీఆర్ కన్వెన్షన్ హాల్ నందు, శెనిగల మల్లేష్ యాదవ్ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, ఆవుల పావని, జగన్ యాదవ్, రాజేశ్వరీ వెంగయ్య చౌదరి, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరి, రమేష్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ బీసీ సెల్ ప్రెసిడెంట్ గోపాలకృష్ణ ముదిరాజ్, బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, మహిళా నాయకురాలు సబితా జలంధర్ రెడ్డి, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎలాంటి గ్రామ కంఠం భూముల కబ్జాలకు పాల్పడలేదు



భూమి కబ్జా చేసానని వస్తున్న ఆరోపణలు అవాస్తవం

ఆ భూమికి నాకు ఎలాంటి సంబంధం లేదు : కౌన్సిలర్ తుడుం గణేష్

నవ తెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి కిష్టాపూర్ 4వ వార్డులో గ్రామ కంఠం భూమిని కబ్జా చేశానని వస్తున్న ఆరోపణలు అవాస్తవమని కౌన్సిలర్ తుడుం గణేష్ అన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ శనివారం ఓ వ్యక్తి తనకు సంబంధించిన గ్రామ కంఠం భూమి కబ్జా చేశానని పలు మీడియా కథనాలలో అయ్యిందని అందులో ఎలాంటి నిజం లేదని తెలిపారు.కిష్టాపూర్ గ్రామంలోని గ్రామకంఠం భూమి తన బంధువులదని ఆ భూమికి తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. తన చిన్నాన,పెద్దనాన్నలకు చెందిన భూమి కావడంతో దాని ఆధారంగా తీసుకొని ఒక దళిత నాయకుడు రాజకీయంగా ముందుకు రావద్దని కక్ష పూరీలతో తనపై లేనిపోని రాద్ధాంతాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దళితుడిని కాబట్టే తనపై లేనిపోని ఆరోపణలు సృష్టిస్తున్నారని చెప్పారు.తన జీవితం ఎప్పుడు ప్రజా సేవకే అంకితమన్నారు.నిరంతరం ప్రజా సేవ చేసుకొనె తనపై ఇలాంటి ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు.కౌన్సిలర్ గా గెలిచిన నాటి నుండి నేటి వరకు వార్డు అభివృద్ధికి కష్టపడుతున్న కానీ ఎలాంటి అవినీతికి పాల్పడలేదని పేర్కొన్నారు.

పిరమిడ్ మెడిటేషన్ హిందీ ఛానల్ ప్రారంభం



నవతెలంగాణ-సరూర్‌నగర్

ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత అని ఫైట్ మాస్టర్లు రామ్, లక్ష్మణ్‌లు అన్నారు. ఆదివారం ఆర్కే పురంలోని వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో ఏర్పాటు చేసిన పిరమిడ్ మెడిటేషన్ శాటిలైట్ హిందీ ఛానల్‌ను వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందల ఎండ్ల నుండే భారతదేశంలో మెడిటేషన్ జీవనంలో ఒక భాగంగా ఉన్నదని అన్నారు. ఆధ్యాత్మికతతో ఒత్తిడి తగ్గుతుందని, తద్వారా జీవన విధానంలో ఎన్నో మంచి మార్పులు వస్తాయన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి పిరమిడ్ మెడిటేషన్ చానల్ ఆవిర్భవించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో ఈ ఛానల్ ప్రగతి పథంలో దూసుకువెళ్తుందన్నారు. ప్రతి మానవుడు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఈ ఛానల్‌ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దట్ల హనుమంత రాజు, మారం శివప్రసాద్, రాందాస్, దీప్తి, బాలకృష్ణ ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ - కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని కేటీఆర్ కాలనీ మరియు సిక్కుల బస్తీ పరిసర ప్రాంతాలలో ఉన్న ఖాళీ ప్రదేశాలలో డ్రైనేజ్ వాటర్ వచ్చి చేరుతుందని, అలాగే విపరీతంగా పిచ్చి మొక్కలు పెరిగి దోమల వ్యాప్తి ఎక్కువగా ఉందని, అలాగే పందులతో కూడా ఇబ్బందిగా ఉందని స్థానిక ప్రజలు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకుని రాగా కార్పొరేటర్ స్వయంగా వెళ్లి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా నిరుపయోగంగా ఉన్న చెట్లు మరియు పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి ఆ ప్రదేశమంతా శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, షౌకత్ అలీ మున్నా, మోజెస్, వాసుదేవరావు, రాము తదితరులు పాల్గొన్నారు.



ఆయుష్మాన్ భారత్, వైద్య సేవలు వినియోగించుకోవాలి

అందెల శ్రీరాములు యాదవ్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అయిష్మాన్ భారత్ తెల్ల రేషన్ కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.తెల్ల కార్డు దారులు రూ.5లక్షల వరకు కార్పొరేట్ వైద్యసేవలు ఉచితంగా పొందాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల జారీ ఇంటింటికి ఆరోగ్యబీమాను ప్రధాని మోడీ కల్పించారని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆరోగ్య భారత్ లక్ష్యంతో ప్రతీ ఒక్క పేదవాడికి నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందాలన్న లక్ష్యంతో ఆయుష్మాన్ భారత్' ను అందుబాటులోకి తెచ్చారని కొనియాడారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ పేదవాడు అర్హులేనన్నారు. ఒక్కో కుటుంబానికి రూ.5లక్షల వరకు ఆరోగ్యబీమా వర్తిస్తుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద వైద్య సేవలను ఉచితంగా అందించే "ఆయుష్మాన్ భారత్' ను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించి అర్హులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ



నాయకులు స్వామిగౌడ్, మహేందర్ గౌడ్, శ్రీనివాస్, మల్లేశ్ యాదవ్, రజినీకాంత్, దొంత్రమోనీ రాజు, జి.రవి కిషోర్, పి.విజయ్ కుమార్, కంటెస్టెడ్ కౌన్సెలర్ చినిమిల రవి, కౌన్సెలర్లు రాజమోనీ రాజు, ఎరుకల శివకుమార్ గౌడ్, రాగమోని మౌనికా మహేందర్ ముదిరాజ్, తూర్పు అనితా జయరాజ్, బోద యాదగిరిరెడ్డి, జపాల భావన సుధాకర్, బరిగెల హేమలత రాజు గౌడ్, కొప్పుల పద్మాకృష్ణాగౌడ్, బాకీ విలాస్, జీఎస్ కృష్ణాగౌడ్, శ్రీనివాస్ యాదవ్, తలారి శ్రీనివాస్, వెంకటాచారి, ఆంజనేయులు, బాల్ రాజు, రవినాయక్, నరేందర్, బంటు రమేష్, మాధవరెడ్డి, శ్రీశైలం, రాకేశ్ గౌడ్, ప్రశాంత్ సహా పలువురు బీజేపీ, బీజెవైఎం, మోర్చాల నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

అరుణ సూపర్ స్పెషలిస్ట్ డెంటల్ ఆస్పత్రి ప్రారంభం

నవతెలంగాణ-సంతోష్‌నగర్

మారుతున్న కాలానుగుణంగా మంచి వైద్యం ఆరోగ్యం వైద్య సిబ్బంది సేవలు అరుణ సూపర్ స్పెషలిస్ట్ డెంటల్ ఆసుపత్రి ఆసుపత్రి ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రైవేటు ఆసుపత్రి వాళ్ళ చొరవ చూపినప్పుడే ఆస్పత్రులకు గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్ ముసరాంబాగ్ అంబర్ పేట మార్గంలో ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన అరుణ సూపర్ స్పెషలిస్ట్ డెంటల్ హాస్పిటల్ ను భాజపా భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి,ఉప్పుగూడ, రామ్ నగర్ కార్పొరేటర్లు, మలక్ పేట సిఐ శ్రీనివాస్, ఐఎస్ సదన్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి, ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ కార్తీక్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇక్కడైతే మంచి వైద్యులు ఉంటారో అక్కడ ప్రశాంత వాతావరణంలో ప్రజలు వైద్య సేవలకు అభినందిస్తున్నారు. ప్రభుత్వానికి తోడు ప్రైవేట్ ఆస్పత్రుల వారు కూడా పేద ప్రజల అభ్యున్నతి కోసం వారికి అందుబాటులో ఉండే విధంగా వైద్యం కోసం కృషి చేయాలన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో బస్తీ దవాఖాన లో ఏర్పాటు వల్ల కాలనీ వాసులకు ఎంతో మేలు జరిగిందన్నారు. మలక్ పేట నియోజకవర్గంలో డాక్టర్ కార్తీక్ రెడ్డి అరుణ డెంటల్ సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టిఆర్ఎస్ నాయకులు స్థానిక పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు వైద్య సిబ్బంది పెద్దలు అభిమానులు కార్యకర్తలు సభ్యులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ శాసన మండలిలో ప్రభుత్వ విప్ గా అవకాశం కలిపించినందుకు ఆదివారం ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ని మర్యాదపూర్వకంగ కలిసి ధన్యవాదాలు తెలియ చేసిన ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు -నవతెలంగాణ, దుండిగల్

62% ఆదాయం పెంచుకున్న వండర్లా

నవతెలంగాణ- హైదరాబాద్

అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్క్ చైన్ వండర్లా హాలిడేస్ లిమిటెడ్, డిసెంబర్ 31, 2022తో ముగిసిన ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. గత త్రైమాసికంతో పోలిస్తే ఫుట్‌ఫాల్స్28% వృద్ధిని సాధించింది. బెంగుళూరు పార్క్ 3.21 లక్షల ఫుట్ ఫాల్స్‌ను నమోదు చేసింది (2020 క్యూ3లో 42%), కొచ్చి పార్క్ 3.16 లక్షల ఫుట్‌ఫాల్స్ (క్యూ3 ఎఫ్వై20 కంటే 19%) మరియు హైదరాబాద్ పార్క్ 2.82 లక్షల ఫుట్‌ఫాల్స్ (క్యూ3 ఎఫ్వై20 కంటే 23%) నమోదు చేసింది. జ రిసార్ట్ పనితీరులో ఇప్పటివరకు అత్యధిక ఆక్యుపెన్సీ 72% మరియు ఆదాయం 71% పెరిగింది. డిసెంబర్ 31, 2022తో ముగిసిన మూడవ త్రైమాసికంలో ఫుట్‌ఫాల్‌లు 9.2 లక్షలుగా ఉన్నాయి, 320లో ఇది 7.2 లక్షలుగా ఉంది.



శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని, డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్‌ని శాసన మండలి నూతన విప్‌లు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మర్యాదపుర్వకంగా కలిశారు.

-నవతెలంగాణ, దుండిగల్

మల్లికార్జున స్వామి కల్యాణోత్సవానికి ఆహ్వానం అందజేత

నవతెలంగాణ- మేడ్చల్

మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న మల్లికార్జున స్వామి కల్యాణోత్సవానికి రావాలని మంత్రి చామకూర మల్లారెడ్డికి నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, రాజ మల్లారెడ్డి, భాగ్యరెడ్డి, సంఘాలు యాదవ్, యాదవ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విప్లవాత్మక మ్యాచ్ మేకింగ్ ఫీచర్ షాదీ లైవ్‌ను ప్రారంభించిన షాదీ డాట్కామ్

నవతెలంగాణ- హైదరాబాద్

ప్రపంచంలో నెంబర్ 1 మ్యాచ్ మేకింగ్ ప్లాట్ఫామ్ షాదీ డాట్కామ్, సంప్రదాయ మ్యాచ్మకింగ్కు ఓ వినూత్నమైన మలుపునందిస్తూ తమ తాజా ఫీచర్ షాదీ లైవ్ను విడుదల చేసింది. షాదీ లైవ్ అనేది పీరియాడిక్ కార్యక్రమం. ఇది ప్రతి 10 రోజులకూ ఓ మారు జరుగుతుంది. ఈ కార్యక్రమంతో అర్హులైన సింగిల్స్కు వీడియోకాల్స్ ద్వారా 10 సంభావ్య మ్యాచ్లతో ఐదేసి నిమిషాల చొప్పున ఓ గంట సంభాషించే అవకాశం కలుగుతుంది. ఈసందర్భంగా షాదీ లైవ్ గురించి పీపుల్ ఇంటరాక్టివ్ ప్రైవేట్ లిమి టెడ్ ఏవీపీ మార్కెటింగ్ అదీష్ జవేరీ మాట్లాడుతూ... షాదీ లైవ్ అనేది విప్లవాత్మకమైన మ్యాచ్మకింగ్ ఫీచర్ అన్నారు. ఇది విప్లవాత్మక సాంకేతికత, వ్యాపారంపై మనకున్న లోతైన అవగాహనకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. మ్యాచెస్ నడుమ బహుళ, అర్థవంతమైన సంభాషణలను సాధ్యం చేస్తుందన్నారు. షాదీ లైవ్ అనేది ఓ ఫీచర్ మాత్రమే కాదు, భవిష్యత్ మ్యాచ్మేకింగ్ అని అన్నారు.







త్రిపురలో స్వేచ్ఛగా ఎన్నికలు జరపాలి!







మరికొన్ని రోజుల్లో త్రిపుర శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయి. అక్కడ బీజేపీ ఆధ్వర్యంలో గత ఐదేండ్లుగా ఆటవిక రాజ్యం సాగుతోంది. ఎడిసి (అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్) ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏవిధంగా రిగ్గింగ్ చేశారో, ఓటర్లను ఏవిధంగా అడ్డుకున్నారో దేశం విస్తుపోయి చూసింది. బీజేపీని ఈసారి ఖచ్చితంగా ఓడించాలనే కృతనిశ్చయంతో ఉన్న ప్రజల ఆశల్ని ఈ శాసనసభ ఎన్నికలలోనూ భగ్నం చేసే అవకాశాలున్నాయి. బీజేపీ చేసిన వాగ్దాన భంగాలు అన్ని రంగాల్లో దానివైఫల్యాలు, మహిళలపైనా, సీపీఐ(ఎం) కార్యకర్తలపైనా, మద్దతుదారులపైనా చేస్తున్న దారుణాలు ఈ దేశంలో ప్రజలంతా అర్థంచేసుకోవాల్సిన అవసరం ఉంది.

త్రిపురలో అత్యధిక కుటుంబాలు దినసరి, నెలవారీ కూలీపైనే ఆధారపడి ఉన్నాయి. ఆ కూలీ డబ్బులే వారి జీవితాల కనీస అవసరాలు తీరుస్తాయి. నిర్మాణరంగం, కంకర క్వారీలు, రైస్‌మిల్లులు, హెూటల్స్, రెస్టారెంట్లు, బీడీ, రవాణా రంగం, సెక్యూరిటీగార్డులు, హమాలీరంగం, బంగారు పని, ఇంటి పని వంటివి వీరి జీవనాధారం. ప్రస్తుత బీజేపీ పాలనలో బేసిక్‌గాని, డీఏ గాని పెరిగిన దాఖలాలు లేవు. ప్లాంటేషన్ కార్మికులకు సంబంధించి గత వామపక్ష ప్రభుత్వం అన్ని చర్యలూ చేపట్టినా గతేడాదే నోటిఫికేషన్ విడుదలయ్యింది.

బీజేపీ సాక్షాత్తు రాష్ట్ర అసెంబ్లీలో సంక్షేమ పింఛన్ లబ్ధిదారులందరికీ రూ.1,000 నుంచి రూ.2,000కు పెంచుతామని హామీ ఇచ్చింది. కానీ అది నీటి మీద రాతయింది. అమలుకు నోచుకోలేదు. పైగా, ఈ హామీకి విరుద్ధంగా పేద వర్గాలకు చెందిన 80 వేల మందికి పైగా లబ్ధిదారులకు వృద్ధాప్య, వితంతు తదితర సంక్షేమ పింఛన్లను బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా నిలిపివేసింది.

ఇంటింటికీ పక్కా ఇళ్లు ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. కానీ అది కూడా అబద్ధమని తేలిపోయింది.

బీజేపీ ప్రతి నియోజకవర్గంలో ఒక కాలేజీని నెలకొల్పుతానని వాగ్దానం చేసింది. కానీ ఒక్క ప్రభుత్వ డిగ్రీ కాలేజీని గాని, పాలిటెక్నిక్ ఇనిస్టిట్యూట్ గాని, మెడికల్ కాలేజీ, బి.ఎడ్., అగ్రికల్చర్ కాలేజి గాని పెట్టలేదు. 2017-18లో లెఫ్ట్ ఫ్రంట్ హయాంలో ఉన్న 22 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలే ప్రస్తుతమూ ఉన్నాయి..

మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేస్తామని, అవి కూడా ఒక ఎయిమ్స్ లాంటి హైటెక్ హాస్పిటల్, ఒక రిమ్స్ లాంటి మెడికల్ కాలేజీ, టిటిఎఎడిసి ప్రాంతంలో ఒక మెడికల్ కాలేజీ నెలకొల్పుతామని బీజేపీ వాగ్దానం చేసింది. గత ఐదేండ్లలో ఈ హామీల్లో ఏ ఒక్కదానిని నెరవేర్చలేదు.

వామపక్ష ప్రభుత్వ హయాంలో, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని చాలా విజయవంతంగా అమలుచేశారు. ప్రతి పంచాయతీలో జాబ్ కార్డ్ హెూల్డర్‌లకు సగటున 92రోజుల పని కల్పించారు. ఈ విషయంలో త్రిపుర రాష్ట్రం వరుసగా 7ఏండ్లు దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. బీజేపీ ప్రభుత్వ హయాంలో ప్రతి పంచాయతీకి కేవలం అంటే కేవలం 8రోజుల పని మాత్రమే కల్పించారు. అదికూడా తక్కువ మందికే అందుబాటులోకి వచ్చింది. వారికి ఇవాల్సిన వేతనాలు సైతం చెల్లించలేదు.

2009లో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం లబ్ధిదారులకు 50రోజుల పని కల్పిస్తూ పట్టణ ఉపాధి హామీ పథకాన్ని కూడా మొదలుపెట్టింది. ఆ తరువాత 2017లో నాటికి దీన్ని 75కు పెంచి, సగటున 65 రోజుల పని కల్పించారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో, తక్కువమంది లబ్ధిదారులకు అతి కష్టమీద 30రోజుల పనిని కూడా కల్పించలేకపోయారు.

త్రిపుర చాలా పేద రాష్ట్రం అయినప్పటికీ, లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వ హయాంలో 100శాతం అక్షరాస్యతను సాధించింది. స్త్రీల అక్షరాస్యత కూడా 90శాతం పైగా ఉంది. ఉపాధ్యాయులను నియమించకుండా, విద్యార్థి, ఉపాధ్యాయుల నిష్పత్తి పెరిగిందని, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు తగ్గిందని బీజేపీ ప్రభుత్వం వాదిస్తున్నది. ప్రభుత్వం విద్యా ప్రయివేటీకరణను ప్రోత్సహిస్తోంది. ఇటీవల ప్రవేశపెట్టిన "మిషన్ 100 విద్యాజ్యోతి పథకం"లో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా సంవత్సరానికొకసారి ఫీజు ప్రవేశపెట్టింది. దీంతో తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడడంతో విద్యార్థుల నమోదు కూడా తగ్గుతోంది.

గత ఆరు నెలలుగా మహిళలపై దాడులు విపరీతంగా పెరిగాయి. బీజేపీ ముఖ్యమంత్రి కూడా నవంబర్ 22, 2022న దీనిపై వ్యాఖ్యానించవలసిన పరిస్థితి ఏర్పడింది. 36.7లక్షల జనాభా కలిగి, దేశంలోని అనేక జిల్లాల కంటే తక్కువ జనాభా ఉన్న చిన్న రాష్ట్రం త్రిపురలో, 2020 జనవరి నుండి 26 సామూహిక అత్యాచారాలతో సహా 407 అత్యాచార ఘటనలు జరిగాయి. ఈ ఘటనల్లో బాధితులు ఏడుగురు హత్యకు గురయ్యారు. దారుణమైన విషయం ఏమిటంటే, ఈ నేరాల కొన్నింటిలో బీజేపీ కార్యకర్తల ప్రమేయం ఉంది. మైనర్ గిరిజన బాలికపై సామూహిక అత్యాచారం కేసులో బీజేపీ పంచాయతీ సభ్యుడు నిందితుడిగా ఉన్నాడు. ఉనకోటి జిల్లాలో యువతిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనలో కార్మికశాఖ మంత్రి కుమారుడి ప్రమేయం ఉంది.

గిరిజన ప్రజల దిగ్గజ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి దశరథ్ దేబ్ ప్రతిమను ధ్వంసం చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సీఆర్పీఎఫ్ గార్డులను తొలగించారు. సీపీఐ(ఎం) మద్దతుదారులకు చెందిన 67ఇళ్లు, దుకాణాలను లూటీ చేసి తగులబెట్టడంతో పాటు పదుల సంఖ్యలో దాడులు చేశారు.

అసెంబ్లీ ఎన్నికలదాకా ఈ భయానక వాతావరణాన్ని కొనసాగించే ఉద్దేశ్యంతో, సిపాహిజాల జిల్లాలోని చరిలం వద్ద సీపీఐ(ఎం) ప్రదర్శనపై బీజేపీ గూండాలు దాడి చేశారు. ఈ దాడిలో కామ్రేడ్ సాహిద్ మియాన్ అనే వృద్ధ రైతు చనిపోయాడు.

ఈ క్లిష్ట పరిస్థితుల్లోనే త్రిపురలో సీపీఐ(ఎం) ఇతర వామపక్ష, లౌకిక పార్టీలను కలుపుకుని హెూరాహెూరీగా ఎన్నికల పోరులో నిమగ్నమై ఉంది. వారిని ఆదుకోవడానికి, వారికి సంఘీభావంగా ఉండటానికి ప్రజాతంత్ర వామపక్ష శక్తులన్నీ కృషి చేయాలి.

భయోత్పాత వాతావరణం



ఐదేండ్ల బీజేపీ పాలనలో ప్రతిపక్షాలపై నిరంతరం దాడులు జరుగుతూనే ఉన్నాయి, అందులోనూ సీపీఐ(ఎం)పై అత్యధికంగా హింసాత్మక దాడులు జరిగాయి.

మార్చి 2018 - జూన్ 2021 మధ్య, 667 వామపక్ష పార్టీల ఆఫీసులు, 204 వామపక్షాలకు చెందిన ప్రజా సంఘాల కార్యాలయాలు, 3363 మంది సీపీఐ(ఎం) సభ్యులు, మద్దతుదారుల ఇళ్ళు, వారికి చెందిన 659 దుకాణాలు తగులబబెట్టటమో ధ్వంసం చేయటామో జరిగింది. బీజేపీ దాడులలో 1500లకు పైగా చేపల చెరువులు, రబ్బరు చెట్లు నాశనమయ్యాయి.

సెప్టెంబరు 7 - 8, 2021 తేదీలలో, సీపీఐ(ఎం)కి చెందిన 42, ఆర్ఎస్‌పి, సీపీఐ(ఎంఎల్)కి చెందిన ఒక్కొక్కటి మొత్తం 44 పార్టీ ఆఫీసులను తగులబెట్టారు. అగర్తలాలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంపై కూడా దాడి చేశారు.

బీజేపీ వాగ్దాన భంగాలకు మచ్చుక్కి కొన్ని ఉదాహరణలివే!



- ఒక 'మిస్సడ్ కాల్' ఇస్తే చాలు యువతకు ప్రభుత్వ ఉద్యోగాలిస్తామని బీజేపీ గత ఎన్నికల సందర్భంగా పెద్ద ప్రచారం చేసింది. వాస్తవంలో 2018లో 1,13,852 నుండి 2022 నాటికి 1,04,683కు ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గాయి.



- కార్మికులకు రోజుకి కనీస వేతనం రూ.340 ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ వాగ్దానం కూడా నీటి మూటగా మిగిలింది.



- చివరికి ప్రభుత్వంలో శాశ్వత ఉద్యోగులు కాని వారి సంఖ్య సైతం 44,368 నుండి 33,399కి తగ్గింది.



- రైతులకు వారికయ్యే ఖర్చుపై ఒకటిన్నర రెట్లు అదనంగా ఎంఎస్‌పిగా నిర్ణయిస్తామని బీజేపీ చేసిన వాగ్దానం అసలు అమలే కాలేదు. కనీస మద్దతు ధర కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ ఐదేండ్లలో చేసింది శూన్యం.



- విద్యారంగంలో టీచర్ల సంఖ్య 2018లో 50,382 నుండి 16,500 తగ్గి 33,882 అయ్యింది. దీంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టింది.




- ప్రస్తుత బీజేపీ పాలనలో ప్రతి ఇంటికి తలసరి పని దినాలు 2018-19 నుండి 2021-22 వరకు ఘోరంగా దిగనాసిల్లిపోయాయి.

వేలానికి వేళాయే!

- డబ్ల్యూపీఎల్ క్రికెటర్ల వేలం నేడు
- 90 స్థానాల రేసులో 409 మంది క్రికెటర్లు

2023 మహిళల ప్రీమియర్ లీగ్



ఐదు జట్లు, రూ.60 కోట్ల డబ్బు, 90 స్థానాలు.. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ఆరంభ సీజన్ క్రికెటర్ల వేలానికి రంగం సిద్ధం. ముంబయిలోని జియో వరల్డ్ సెంటర్‌లో మెగా మహిళా క్రికెటర్ల వేలం.. ప్రపంచ క్రికెట్‌లో ఎంతోమంది మహిళా క్రికెటర్లను కోటీశ్వరులు చేయనుంది. భారత స్టార్ క్రికెటర్లకు సహజంగానే వేలంలో భారీ డిమాండ్ ఉండనుండగా.. సుమారు 90 మంది మహిళా క్రికెటర్ల జీవితాలు ఆర్థికంగా గొప్ప మలుపు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. డబ్ల్యూపీఎల్ క్రికెటర్ల వేలం నేడు.

నవతెలంగాణ-ముంబయి

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఆటగాళ్ల జరిగిన 15 ఏండ్ల తర్వాత మహిళల క్రికెట్‌లో ఓ మలుపు!. దేశవాళీ, విదేశీ మహిళా క్రికెటర్లు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) క్రికెటర్ల మెగా వేలం నేడు జరుగనుంది. ముంబయిలోని జియో వరల్డ్ సెంటర్‌లో 409 మంది దేశ, విదేశీ మహిళా క్రికెటర్లు వేలంలోకి రానున్నారు. ప్రపంచ మహిళా క్రికెట్‌లో డబ్ల్యూపీఎల్ క్రికెటర్ల వేలం ఓ మైలురాయిగా నిలిచిపోనుంది. నేడు మధ్యాహ్నం 1.30 నుంచి క్రికెటర్ల వేలం ప్రక్రియ ఆరంభం కానుంది.

బరిలో 409, ఉన్నవి 90

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ఆరంభ సీజన్ మెగా క్రికెటర్ల వేలంలో 409 మంది అమ్మాయిలు అదృష్టం పరీక్షించుకోనున్నారు. వేలంలో నిలిచేందుకు 1525 మంది క్రికెటర్లు దరఖాస్తు చేసుకున్నారు. బీసీసీఐ 409 మంది మాత్రమే వేలానికి ఎంపిక చేసింది. ఇందులో 246 మంది భారత క్రికెటర్లు ఉండగా, 163 మంది విదేశీ క్రికెటర్లు ఉన్నారు. అందులో 8 మంది మహిళా క్రికెటర్లు అసోసియేట్ దేశాల వారు కావటం విశేషం. అంతర్జాతీయ అరంగేట్రం చేసిన క్రికెటర్లు 202 మంది ఉండగా, దేశవాళీ క్రికెటర్లు 199 మంది ఉన్నారు. వేలంలో మొత్తం 90 స్థానాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అందులో విదేశీ క్రికెటర్లకు 30 ఉండగా.. భారత క్రికెటర్లకు 60 స్థానాలు కేటాయించారు. విదేశీ క్రికెటర్లను వద్దనుకుంటే ప్రాంఛైజీలు భారత క్రికెటర్లనే ఎక్కువ మందిని ఎంచుకోవచ్చు. అందుకు ఎటువంటి పరిమితి ఉండదు. వేలంలో క్రికెటర్లను ఐదు విభాగాలు చేశారు. రూ.50 లక్షల కనీస ధరకు 24 మంది, రూ.40 లక్షల కనీస ధరకు 30 మంది క్రికెటర్లు ఉన్నారు. రూ. 30 లక్షలు, రూ.20 లక్షలు, రూ.10 లక్షల కనీస ధరకు సైతం క్రికెటర్లను జాబితాలో చేర్చారు.



'మహిళల ప్రీమియర్ లీగ్ ప్రపంచ క్రికెట్‌ను పూర్తిగా మార్చివేయనుంది. మహిళల క్రికెట్‌లో డబ్బు రావటంతో ప్రపంచవ్యాప్తంగా ఆటకు భిన్నమైన రూపం రానుంది. వేలంలో ఎంతోమంది క్రికెటర్ల జీవితాలు మారనున్నాయి'
- హీథర్ నైట్, ఇంగ్లాండ్ కెప్టెన్

ఐదు జట్లు, 60 కోట్లు

డబ్ల్యూపీఎల్ మెగా క్రికెటర్ల వేలంలో ఐదు ప్రాంఛైజీలు క్రికెటర్లను కొనుగోలు చేయనున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్, ముంబయి ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్, యూపీ వారియర్స్‌లు 15-18 మంది క్రికెటర్లను వేలంలో తీసుకోనున్నాయి. ఆరంభ సీజన్ వేలంలో ప్రతి జట్టుకు రూ.12 కోట్ల పర్సును కేటాయించారు. ఈ సొమ్ముతోనే 15 నుంచి 18 మంది క్రికెటర్లను కొనుగోలు చేయాలి. ఐదు జట్లు ఓవరాల్‌గా రూ.60 కోట్లను నేడు ఖర్చు చేయనున్నాయి.

మంధానకు రూ.3 కోట్లు?

ఐపీఎల్ తొలి వేలంలో ఎం.ఎస్ ధోని రికార్డు ధర సొంతం చేసుకున్నాడు. అతడికి దక్కించుకునేందుకు ప్రతి ప్రాంఛైజీ కోట్లు కుమ్మరించేందుకు సిద్ధమైంది. ఇప్పుడు మహిళల క్రికెట్‌లోనూ అటువంటి ఓ రికార్డును దక్కించుకునే ముందు నిలిచింది స్మృతీ మంధాన. భారత క్రికెట్‌లో మంధాన ఓ సంచలనం. కండ్లుచెదిరే ఆటతీరుతో కోట్లాది అభిమానులను సొంతం చేసుకుంది. మంధానను తీసుకుంటే క్రికెట్ పరంగా, మార్కెట్ (బ్రాండ్లను ఆకర్షించేందుకు) పరంగా ప్రాంఛైజీలకు గొప్ప లబ్ధి ఉండనుంది. ప్రాంఛైజీలు తమకు కేటాయించిన రూ.12 కోట్ల నుంచి రూ.3 కోట్లను మంధానపై కుమ్మరించేందుకు సిద్ధంగా ఉన్నాయి. మంధానతో పాటు భారత క్రికెట్ జట్టు స్టార్స్ ఆకర్షణీయ మొత్తంలో ధరను దక్కించుకునే అవకాశం కనిపిస్తోంది.

స్పిన్నర్లకు డిమాండ్

డబ్ల్యూపీల్ ఆరంభ సీజన్ ముంబయిలోనే జరుగనుంది. బ్రబౌర్న్, డివై పాటిల్ స్టేడియంలోనే 23 మ్యాచులు జరుగుతాయి. సంప్రదాయంగా ఈ రెండు మైదానాలు స్పిన్‌కు అనుకూలం. దీంతో భారత, విదేశీ స్పిన్నర్లకు వేలంలో మంచి డిమాండ్ ఉండనుంది. వైట్‌బాల్ క్రికెట్‌లో ఇంగ్లాండ్ స్పిన్నర్ సోఫీ ఎకెల్‌స్టోన్ ఉత్తమం. ఆమె కోసం ప్రాంఛైజీలు గట్టిగానే వెచ్చించనున్నారు. భారత క్రికెట్ సర్కిల్‌లోని స్పిన్నర్లపైనా కాసుల వర్షం కురవనుంది.

ఐపీఎల్ నేర్పిన పాఠాలతో..!

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ఆరంభ వేలానికి ఐపీఎల్ అనుభవం కలిసిరానుంది. కొన్ని ప్రాంఛైజీలు ఇప్పటికి సహాయక సిబ్బందిని ప్రకటించాల్సి ఉంది. గణాంకాలు, భారత పరిస్థితుల్లో రాణించగల సామర్థ్యంపై ఇప్పటికే క్రికెటర్లపై ప్రాంఛైజీలు చిన్నపాటి పరిశోధన చేశాయి. ఐపీఎల్ వేలంలో నేర్చుకున్న పాఠాలను ఈ వేలంలో ప్రాంఛైజీలకు కలిసి రానున్నాయి. మెన్స్ క్రికెట్‌తో పోల్చితే మహిళా క్రికెట్‌లో ఆల్‌రౌండర్లు ఎక్కువ. టాప్ ఆర్డర్ బ్యాటర్లు సైతం నాణ్యమైన బౌలింగ్ చేయగలరు. దీంతో ఆల్‌రౌండర్ల కోసం ప్రత్యేక డిమాండ్ ఉండటం కాస్త తక్కువే కానుంది!. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ క్రికెటర్లకు వేలంలో డిమాండ్ కనిపిస్తుంది. అసోసియేట్ దేశాల నుంచి ఓ క్రికెటర్‌ను తుది జట్టులోకి తీసుకునే వెసులుబాటును ప్రాంఛైజీలు సద్వినియోగం చేసుకునే వీలుంది. థాయ్‌లాండ్ నుంచి ప్రతిభావంతులైన క్రికెటర్లు వేలం బరిలో నిలిచారు.

మనోళ్లు ఐదుగురు

మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెటర్ల వేలంలో బరిలో మనోళ్లు ఐదుగురు నిలిచారు. హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) తరఫున ఐదుగురు అమ్మాయిలు నేడు వేలానికి రానున్నారు. ఐసీసీ అండర్-19 టీ20 ప్రపంచకప్ విజయంలో కీలక భూమిక పోషించిన భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిష సహా యశశ్రీలు రూ.10 లక్షల కనీస ధర జాబితాలో ఉన్నారు. మమత, వెలగపూడి ప్రణవి, కోడూరి ఇషితలు సైతం రూ.10 లక్షల కనీస ధర జాబితాలో నిలిచారు. గొంగడి త్రిష కోసం వేలంలో ప్రాంఛైజీలు ఆసక్తి చూపించనున్నాయి.

ఆటలు

చితక్కొట్టారు

- పాక్‌పై భారత్ ఘన విజయం
- ఛేదనలో జెమీమా, రిచా ధనాధన్



కేప్‌టౌన్ (దక్షిణాఫ్రికా) : ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్ బోణీ. దాయాది జట్టుపై ధనాధన్ మోత మోగించిన టీమ్ ఇండియా అమ్మాయిలు అదిరే విజయం సాధించారు. 150 పరుగుల లక్ష్యాన్ని 19 ఓవర్లలోనే ఊదేసిన భారత్ 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌పై ఘన విజయం నమోదు చేసింది. జెమీమా రొడ్రిగస్ (53 నాటౌట్, 38 బంతుల్లో 8 ఫోర్లు), రిచా ఘోష్ (31 నాటౌట్, 20 బంతుల్లో 5 ఫోర్లు) మెరుపు ఇన్నింగ్స్‌లతో చెలరేగారు. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ మహిళలు 20 ఓవర్లలో 149/4 పరుగులు చేశారు. జెమీమా రొడ్రిగస్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకుంది. గ్రూప్-2 తర్వాతి మ్యాచ్‌లో ఫిబ్రవరి 15న వెస్టిండీస్‌తో భారత్ తలపడనుంది.

ఊదేశారు : 150 పరుగుల ఛేదనలో భారత్ అదరగొట్టింది. యస్టికా భాటియా (17), షెఫాలీ వర్మ (33, 25 బంతుల్లో 4 ఫోర్లు) శుభారంభం అందించారు. ఓపెనర్లు సహా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (16) నిష్క్రమణతో భారత శిబిరంలో ఒత్తిడి మొదలైంది. కానీ జెమీమా, రిచా ఘోష్ అద్వితీయంగా ఆడారు. నాల్గో వికెట్‌కు అజేయంగా 5.3 ఓవర్లలోనే 58 పరుగులు పిండుకున్నారు. డెత్ ఓవర్లలో బౌండరీల మోత మోగించారు. విన్నింగ్ షాట్‌తో అర్థ సెంచరీ పూర్తి చేసిన జెమీమా ప్రపంచకప్‌లో భారత్‌కు ఎదురులేని బోణీ అందించింది. రిచా ఘోష్ హ్యాట్రిక్ బౌండరీలతో మ్యాచ్‌ను భారత్ వశం చేసింది. పాకిస్థాన్ ఫీల్డింగ్ తప్పిదాలను భారత్ సద్వినియోగం చేసుకుంది.

మరూఫ్ మెరిసినా : తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. పది ఓవర్లలో ఆ జట్టు 58/3తో నిలిచింది. పాక్ 120 పరుగులు చేసినా గొప్పే అనిపించింది. కానీ కెప్టెన్ బిస్మా మరూఫ్ (68 నాటౌట్, 55 బంతుల్లో 7 ఫోర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. ఏడు ఫోర్లతో చెలరేగిన మరూఫ్ వేగంగా పరుగులు పిండుకుంది. అయేషా నసీం (43 నాటౌట్, 25 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) సైతం రాణించింది. ఈ ఇద్దరు మెరువటంతో చివరి పది ఓవర్లలో పాకిస్థాన్ 91 పరుగులు సాధించింది. భారత బౌలర్ల రాధ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టింది.


స్కోరు వివరాలు :

పాకిస్థాన్ మహిళలు : 149/4 (మరూఫ్ 68, అయేషా 43, రాధ 2/21)

భారత్ మహిళలు : 151/3 (జెమీమా 51, రిచా 31, సంధు 2/15)

ధర్మశాల అవుట్?

మూడో టెస్టు వేదిక మార్పు !



ముంబయి : బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో మూడో టెస్టు వేదిగా ధర్మశాల ఆతిథ్య హక్కులు నిలుపుకునే అవకాశాలు కోల్పోయిందని తెలుస్తోంది. 2016-17 పర్యటనలో ఇక్కడ చివరి టెస్టు విజయంతో సిరీస్ దక్కించుకున్న భారత్.. ఈసారి మూడో టెస్టు ధర్మశాలలో ఆడాల్సి ఉంది. కానీ ఇటీవల ధర్మశాల స్టేడియంలో పలు పనులు చేశారు. ఈ క్రమంలో పిచ్‌పై కొన్ని చోట్ల ప్యాచ్ వర్క్ అలాగే ఉండిపోయిందని బీసీసీఐ బృందం నివేదిక ఇచ్చిందని సమాచారం. ఇక్కడ చివరగా నిరుడు భారత్, శ్రీలంక టీ20 మ్యాచ్ జరిగింది. మూడో టెస్టు వేదికగా ధర్మశాల స్థానంలో రాజ్‌కోట్, ఇండోర్‌లను పరిశీలిస్తున్నారు. దీనిపై త్వరలోనే బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

ఆసీస్ కోరినా..! : భారత పర్యటనలో ఆస్ట్రేలియా క్రికెటర్ల విన్నపాలు తిరస్కరణకు గురవుతున్నట్టు వార్తలు వస్తూనే ఉన్నాయి. అందులో భాగంగా నాగ్‌పూర్ పిచ్‌పై ఆస్ట్రేలియా బ్యాటర్లు సాధన చేయాలని అనుకున్నప్పటికీ.. క్యూరేటర్ ప్రధాన పిచ్ సహా ప్రాక్టీస్ పిచ్‌లకు వాటరింగ్ చేసినట్టు కథనాలు వెలువడ్డాయి. మూడు రోజుల్లోనే ముగిసిన జామ్తా టెస్టులో.. అదే పిచ్‌పై ఐదురు ఆసీస్ బ్యాటర్లు సాధన చేస్తారని క్యూరేటర్‌కు సమాచారం ఇచ్చారు. అయినా, ఆదివారం సాధనకు వీల్లేకుండా వాటరింగ్ చేశారని ఆసీస్ శిబిరం అంటోంది. నేడు భారత్, ఆస్ట్రేలియా ఇరు జట్ల ఆటగాళ్లు నాగ్‌పూర్‌లో ప్రాక్టీస్ సెషన్‌కు రానున్నారు.

ఎస్ఏ20 విజేత సన్‌రైజర్స్

ఫైనల్లో క్యాపిటల్స్‌పై గెలుపు



జొహానెస్‌బర్గ్ : దక్షిణాఫ్రికాతో హైదరాబాద్ అనుబంధం కొనసాగుతుంది!. 2009లో దక్షిణాఫ్రికాలో జరిగిన ఐపీఎల్‌లో చాంపియన్‌గా డెక్కన్ చార్జర్స్ హైదరాబాద్ నిలువగా.. తాజాగా దక్షిణాఫ్రికాలో మొదలైన నూతన టీ20 లీగ్ ఎస్ఏ20 తొలి చాంపియన్‌గా సన్‌రైజర్స్ అవతరించింది. వర్షం కారణంగా రిజర్వ్ డేలో జరిగిన ఫైనల్లో ప్రిటోరియ క్యాపిటల్స్‌పై సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన క్యాపిటల్స్ 19.3 ఓవర్లలో 135 పరుగులకు కుప్పకూలింది. స్వల్ప లక్ష్యాన్ని 16.2 ఓవర్లలోనే ఊదేసిన హైదరాబాద్.. లీగ్ టైటిల్ అందుకుంది. ఓపెనర్ రొసింగ్టన్ (57), కెప్టెన్ మార్కరం (26) ఛేదనలో రాణించారు. సన్‌రైజర్స్ సారథి ఎడెన్ మార్కరం 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ'గా నిలువగా, ఆరెంజ్ ఆర్మీ బౌలర్ వాండర్ మెర్వె 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.